ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha


PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 185 పేజీలు : 10+4 వెల : 6.50

**హర్యానాలో మళ్లీ ఘర్షణలు.. తృటిలో తప్పించుకున్న జడ్జి**

**జ్ఞానవాపి మసీదులో సర్వేకు హైకోర్టు అనుమతి**

5లో




## భూమే బంగారమాయెనే..

### ఒక్క ఎకరం వంద కోట్లు పైనే!

హైదరాబాద్ శివార్లలో భూముల ధరలు ఊహించడానికి కూడా అందనంతగా పెరిగి పోతున్నాయి. కోకాపేట ప్రాంతంలో వేసిన వేలంలో ఒక్క ఎకరం వందకోట్లు దాటి పలికిందంటే ఆ భూములు ఎలా బంగారమయ్యాయో అనిపిస్తుంది. హెచ్ఎండిఎ నిర్వహించిన భూముల అమ్మకాల్లో సరికొత్త చరిత్ర సృష్టించింది. నిధుల సమీకరణ కోసం హెచ్ఎండిఎ గురువారం భూముల అమ్మక ప్రక్రియను చేపట్టింది. కోకాపేట్‌లో నియో పోలీస్‌లే అవుట్‌లో మొత్తం 45.33 ఎకరాలను అమ్మకానికి పెట్టింది.



## ఢిల్లీ ఆర్డినెన్స్‌కు లోక్‌సభ ఓకే

### బిల్లుపై చర్చలో ఆప్, విపక్ష సభ్యుల రభస

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం దేశరాజధాని ప్రాదేశిక ప్రాంతంలో అధికారుల నియామకాలు, బదలీలకు సంబంధించి ప్రవేశపెట్టిన సవరణబిల్లుకు లోక్‌సభ ముజువాణి ఓటుతో అమోదం తెలిపింది.మొత్తం విపక్షం వాకౌట్ చేయడంతో అధికార పక్ష సభ్యుల మెజార్టీతో ఈ బిల్లును ఆమోదించారు. ఢిల్లీలో పాలనా సేవల నియంత్రణ బిల్లును ఆమోదిస్తున్నట్లు స్పీకర్‌ప్రకటించారు. తీవ్రస్థాయిలో వాగ్యుద్ధం, చర్చలుజరిగిన అనంతరం ప్రతిపక్షం సభ నుంచి వాకౌట్‌చేసింది.బిల్లును ఏకపక్షంగాలోక్‌సభ ఆమోదిస్తోందని చెపుతూ బిల్లు ఆమోదం పొందిన తర్వాత విపక్షం బాయ్‌కాట్‌చేసింది. అంతకుముందునుంచి కూడా ప్రతిపక్ష కూటమి ఇండియాలో

≫2

# ఇక 3 రోజులే అసెంబ్లీ

### నేడు వరదలపై సభలో చర్చ..

### రేపు 10 బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం

### 20 రోజులు నిర్వహించాలని స్పీకర్‌కు లేఖ రాస్తా: భట్టి

### ఎన్ని రోజులన్నది కాదు, ఎంత మంచి చర్చ జరిగిందన్నది ముఖ్యం: మంత్రి హరీశ్‌రావు



గురువారం అసెంబ్లీ సభావ్యవహారాల సలహా సంఘం సమావేశంలో స్పీకర్ పోచారం, మంత్రి హరీష్‌రావు, కాంగ్రెస్ నేత భట్టి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు3:** తెలంగాణ శాసనసభ సమావేశాలు ఆదివారం వరకుజరిగే అవకాశం ఉంది. అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన సభా వ్యవహారాల సలహా సంఘం సమావేశమైంది. డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి,నిరంజన్‌రెడ్డి, గంగుల కమలాకర్, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్,మజ్లీస్,కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతలు అక్బరుద్దీన్ ఓవైసీ,మల్లు భట్టి విక్రమార్క సమావేశాలో పాల్గొన్నారు. మూడు,నాలుగు రోజులపాటు సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. రాష్ట్రంలో చాలా సమస్యలు ఉన్నాయని, అన్నింటినీ చర్చించేందుకు వీలుగా అసెంబ్లీ సమావేశాలు 20 రోజుల పాటు నిర్వహించాలని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క కోరారు. దేశంలోనే అతి తక్కువ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. దీనికి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. ఎన్ని రోజులు నిర్వహించారన్నది ముఖ్యం కాదు, ఎన్ని గంటల పాటు సమావేశమైంది. ఎంత మంచి చర్చ జరిగిందన్నది ముఖ్యమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిర్ణయాలతో ప్రతిపక్ష నేతల మానసిక స్థితి దెబ్బతిన్నదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చ సజావుగా సాగేలా చూడాలని అక్బరుద్దీన్

≫2

**దివంగత ఎమ్మెల్యే సాయన్నకు అసెంబ్లీ నివాళులు**

3లో



## వరదపై ప్రతిపక్షాలది బురద రాజకీయం

### సగటు వర్షపాతంలో 65 శాతం గంటల వ్యవధిలో కుమ్మరింత

### 139 లోతట్టు గ్రామాల ప్రజలను 157 పునరావాసకేంద్రాలకు తరలించాం

### 7870 కుటుంబాలకు చెందిన 27062 మందికి ఆశ్రయం కల్పించాం

### శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రశాంత్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 3 ప్రభాతవార్త:** వరదలపై ప్రతిపక్షాలు బురద రాజకీయం చేస్తున్నాయని,ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నిరంతరం ప్రజాప్రతినిధులను ప్రభుత్వయంత్రాంగంను అప్రమత్తం చేస్తూ సూచనలు ఇవ్వడం వల్ల ఆస్తి ప్రాణనష్టంఅత్యంత కనిష్ఠస్థాయిలో సంభవించాయని శాసనసభ వ్యవహారలు, రోడ్లుభవనాలశాఖ మంత్రి ప్రశాంతరెడ్డి అన్నారు. గురువవారం శాసనమండలిలో వర్షాలు, వదరలపై స్వల్పకాలిక చర్చ జరిగింది. శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రశాంతరెడ్డి మాట్లాడుతూ కొద్దిగంటల్లోనే సగటు సంవత్సర వర్షాపాతంలో 65శాతం కురిసిందని దీనితో ఆకస్మిక వరద ఉప్పొంగిందని బాల్కొండ వేల్పూరులో నాలుగు గంటలో 46సెం.మి వర్షం, ములుగు జిల్లాలోని లక్ష్మీదేవిపేటలో మూడుగంటల్లోనే 64.7 సెం.మి వర్షం కురిసిందని ఏ మాత్రం సమయం ఇవ్వకుండా అతి పెద్ద కుంభవృష్టి కురిసిందని ఆయన తెలిపారు. జూలై 21 నుంచి జూలై 28 వరకు రెండు విడతల్లో కురిసిన వర్షంతో ఉత్తర తెలంగాణ జిల్లాలో వరదలు వచ్చాయని ఆయన తెలిపారు. వరంగల్ ఆకస్మిక వరద గుప్పిట్లోబంది అయిందని ప్రశాంత్ వివరించారు. ములుగు భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్,ఖమ్మం జిల్లాలతో పాటు అనేక వరదపీడిత లోతట్టు ప్రాంతాలకు చెందిన 139 గ్రామాల ప్రజలను

≫2



గురువారం అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే ఈటలను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న మంత్రి కెటిఆర్

## విరిసిన అభిమానం!

### ఎమ్మెల్యే ఈటలను ఆప్యాయంగా పలుకరించిన మంత్రి కెటిఆర్

### జగ్గారెడ్డిని గెలిపిస్తా... మన దగ్గరకు పట్టుకొస్తా.. కెటిఆర్‌తో మామిళ్ల రాజేందర్ సరదా వ్యాఖ్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు3:** అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు గురువారం శాసనసభలో కొన్ని ఆసక్తికర సన్నివేశాలు చోటు చేసుకున్నాయి.

≫2

## అసెంబ్లీకి వనమా, జలగం దూరం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు3:** అసెంబ్లీ సమావేశాలకు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు దూరంగా ఉన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించాలని వనమా నిర్ణయం తీసుకోగా... జలగం వెంకట్రావును ఇంకా ఎమ్మెల్యేగా పరిగణించని కారణంగా ఆయన కూడా అసెంబ్లీకి రాలేదు. ఖమ్మం జిల్లాలో వనమా వెంకటేశ్వరరావు సీనియర్ రాజకీయ నాయకుడు, కాంగ్రెస్‌లో రాజకీయ జీవితం ప్రారంభించిన ఈయన ప్రస్తుతం బిఆర్ఎస్‌లో ఉన్నారు. ఇప్పటి వరకు కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఆయన పదవీచ్యుతుడు కానున్నారు. ఆయన స్థానం జలగం వెంకట్రావు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా జలగం హైకోర్టు తీర్పు ప్రతులను స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అందజేసి తనను ఎమ్మెల్యేగా గుర్తించాలని కోరారు. అయితే ఆయన అసెంబ్లీ సభ్యత్వం విషయంలో అసెంబ్లీ స్పీకర్ ఏ నిర్ణయం తీసుకోలేదు. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి స్పష్టత వచ్చాకే నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు.




2లో

గురువారం న్యూఢిల్లీలో మాజీ మంత్రి జూపల్లికి పార్టీ కండువాకప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఖర్గే

## ఎట్టకేలకు జూపల్లి కాంగ్రెస్‌లో చేరిక

### ఖర్గే సమక్షలో పార్టీలో చేరిన ఉమ్మడి మహబూబ్‌నగర్ నేతలు




# అపార నష్టం.. అంతులేని కష్టం

### 3,151 ఎకరాల్లో మునిగిన పంట

### వరద ముంపునకు గురైన భద్రచాలం డివిజన్‌లో పరిశీలించిన కేంద్ర బృందం



గురువారం భద్రాచలం డివిజన్‌లో క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

**భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి :** ఇటీవల సంభవించిన భారీ వర్షాలకు గోదావరి వరదలకు జరిగిన అపార నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేసి నివేదికలు తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక బృందం గురువారం భద్రాచలం డివిజన్‌లోని బూర్గంపహాడ్, అశ్వాపురం మండలాలతో పాటు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఛాయ చిత్ర ప్రదర్శనను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఆధ్వర్యంలో నివేదికలు తయారు చేశారు. ఎడ తెరిపి లేని భారీ వర్షాలు, గోదావరి వరదలతో జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లిందని, ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గోదావరి వరదల వల్ల దెబ్బతిన్న నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు జాతీయ విపత్తులు, హోం మంత్రిత్వ శాఖ సలహాదారు కునాల్

≫7



గురువారం న్యూఢిల్లీలో కుటుంబ సభ్యులతో ప్రధాని మోడీని కలిసిన ఎంపి బండి సంజయ్

# తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకురండి

## కుటుంబ సభ్యులతో ప్రధాని మోడీని కలిసిన బండి సంజయ్

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్‌కుమార్ ప్రధానమంత్రి నరేంద్రమోడిని కలిసారు. గురువారం కుటుంబం సభ్యులతో మోడిని కలిసారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తరువాత తొలిసారి బండి సంజయ్ ప్రధానిని కలిసారు. తెలంగాణలో బిజెపిని బలోపేతానికి ఎంతగానో కష్టపడ్డారని బండి సంజయ్ను మోడి అభినందించారు. రాబోయే ఎన్నికలలో పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సి ఉన్నందున మరింత కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగడంతో పాటు వారి యోగక్షేమాలు మోడి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో బిజెపి తమ వంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ప్రధానితో ఉన్న ప్రతిక్షణం మా కుటుంబానికి ఇచ్చిన జీవితకాల బహుమతిగా కొనియాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మోడిని కలిసిన ఫోటోలను ట్వీట్టర్ షేర్ చేసుకున్నారు. గడిపిన ప్రతిక్షణం మా కుటుంబానికి మరవలేని తీపి జ్ఞాపకాలని ట్వీట్ చేశారు.

# ఎట్టకేలకు జూపల్లి కాంగ్రెస్‌లో చేరిక

## ఖర్గే సమక్షంలో పార్టీలో చేరిన ఉమ్మడి మహబూబ్‌నగర్ నేతలు

**హైదరాబాద్,ఆగస్టు 3 ప్రభాతవార్త :** మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సహా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు నేతలు కాంగ్రెస్‌పార్టీ కండువాను కప్పుకున్నారు. ఢిల్లీలో గురువారం ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే సమక్షంలో వీరంతా హస్తం పార్టీలో చేరినారు. జూపల్లి కృష్ణారావుతోపాటు బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కుమారుడు రాజేశ్‌రెడ్డి ఎంపిపి మేఘారెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి మరికొందరు నేతలు కాంగ్రెస్‌లో చేరినారు. కొల్లాపూర్ బహిరంగసభ ఏర్పాటు చేసి ప్రియాంకగాంధీ సమక్షంలో వీరంతా చేరాలని భావించారు.కానీ భారీ వర్షాల కారణంగా జులై 20 పాలమమూరు ప్రజాభేరి రద్దు చేశారు. జులై 30 మళ్ళీ సభకు సన్నాహాలు చేశారు మళ్ళీ వర్షాలతో సభ రద్దుచేయడంతో ప్రియాంక పర్యటన కూడా నిరవధికంగా వాయిదా వేయాల్సి వచ్చింది. ప్రియాంక సభ ఇప్పట్లో వుండదు అనే సంకేతాలు రావడంతో ఢిల్లీకి వెళ్ళారు. బుధవారం చేరాల్సి వుండగా రాష్ట్రపతి తో భేటి వుండటంతో ఖార్గేకు సమయం చిక్కలేదు. దీనితో గురువారం ఉదయం మల్లికార్జునఖార్గే, కెసివేణుగోపాల్, రాష్ట్రవ్యవహారాల బాధ్యుడు మాణిక్‌రావ్‌ఠాక్రే పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లురవి సమక్షంలో జూపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. బిఆర్‌ఎస్ వదిలి కాంగ్రెస్‌లో చేరడం సంతోషంగా వుందని జూపల్లి కృష్ణారావు అన్నారు. కెసిఆర్ పాలన వల్ల ఏరంగంలో ఆశించిన అభివృద్ధిజరుగలేదని ఆయన అన్నారు. ఎక్సైజ్ టెండర్లను మూడు నెలల ముందే పెట్టడం బాధకరం అని ఆయన వ్యాఖ్యానించారు.

# విరిసిన అభిమానం!

>> ఉదయం 11-30 గంటలకు సమావేశాలు ప్రారంభం కానుండగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకి చేరుకుంటున్నారు.

ఈ క్రమంలో శాసనసభలోకి వచ్చిన ఐటీ,మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్... బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్,హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సీటు వద్దకు వెళ్లి పలకరించారు. అనంతరం ఇద్దరు అప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు దాదాపు 10 నిమిషాల పాటు ముచ్చటించారు.

ఆ తర్వాత అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి కెటిఆర్,కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి,టిఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మామిల్ల రాజేందర్ మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి టి షర్ట్ వేసుకుని వచ్చారు. ఆ సమయంలో టిషర్ట్‌లో ఉన్న జగ్గారెడ్డిని చూసిన మంత్రి కెటిఆర్... పిల్లలతో కలిసి తిరిగితే ఎట్లన్న?మ అని కెటిఆర్ వ్యాఖ్యానించారు. దీనికి ప్రతిగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి.... టీ షర్ట్ వేసుకుంటే పిల్లలవుతారా? అని ఎదురు ప్రశ్నించారు. అప్పటికే జగ్గారెడ్డితో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ మామిళ్ల రాజేందర్ కలిసి ఉండగా... మీ ఇద్దరికి దోస్తాన్ ఎక్కడ కుదిరిందని కెటిఆర్ అడిగారు. దీంతో మాది ఒకే కంచం... ఒకే మంచం' కెటిఆర్ అడిగిన ప్రశ్నకు మామిల్ల రాజేందర్ జవాబిచ్చారు. అయితే, జగ్గారెడ్డిని గెలిపిస్తావా? అని రాజేందర్‌ను మంత్రి కెటిఆర్ ప్రశ్నించగా... సంగారెడ్డిలో జగ్గారెడ్డిని గెలిపిస్తా... మన దగ్గరకు మపట్టుకొస్తా' అని మామిళ్ల రాజేందర్ సరదాగా వ్యాఖ్యానించారు.

**ఎర్రబెల్లిని కలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**

అదే విధంగా అసెంబ్లీ లాబీలో మంత్రి ఎర్రబెల్లిని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పోటెత్తిన వరదలతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే వరద ప్రభావిత ప్రాంతాలలో చర్యలు చేపట్టాలని కోరారు.

# ఢిల్లీ ఆర్డినెన్స్‌కు లోక్‌సభ ఓకే

>> భాగస్వామిగా ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ సభ్యులు సభలో తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తారు. విపక్ష కూటమి సైతం ఢిల్లీసేవలు బిల్లు కేంద్రం పరిధిలో ఉంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను నియంత్రించడమే అవుతుందని, నిష్క్రియ ప్రభుత్వాలుగా మార్చడానికి, అధికార పక్షం రాజకీయ లబ్ధికే చేపట్టిందని విమర్శలు చేసారు. మణిపూర్ హింస పైనా చర్చజరగాలని డిమాండ్‌తోపాటు సేవల నియంత్రణ బిల్లును వెనక్కితీసుకోవాలంటూ విపక్షాలు నిరసనలు ప్రకటించాయి. బిల్లు ప్రవేశపెట్టడంలోని ఆంతర్యాన్ని వివరిస్తూ హోంమంత్రి సుదీర్ఘ ప్రసంగంచేసారు. ప్రతిపక్షాలు అడ్డుకోవడం అర్థరహితమని, ఈ బిల్లుతో పర్యవేక్షక అధికారాలు మొత్తంకేంద్రం పరిధిలోనే ఉండాలని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కొనసాగుతోందని ఆనాటి రాజకీయ ఉద్దండులు సైతం ఇదే చెప్పారని, ఢిల్లీకి రాష్ట్రహోదాను కూడా వ్యతిరేకించారని అమిత్‌షా తన ప్రసంగంలో విపక్షాలను దుయ్యబట్టారు.ఎట్టకేలకు ప్రతిపక్షం వాకౌట్‌తో ఢిల్లీ సేవల నియంత్రణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది.

**నెహ్రూ, అంబేద్కర్‌లే ఢిల్లీకి రాష్ట్రహోదా వ్యతిరేకించారు: అమిత్ షా**

ప్రతిపక్ష పార్టీలు తమ కూటమి గురించి మాత్రమే కాకుండా ఢిల్లీ గురించి ఆలోచించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సూచించారు. కేంద్రం పార్లమెంటులోప్రవేశపెట్టిన ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుపై జరుగుతున్న చర్చలోభాగంగా ఆయన విపక్షాలకూటమి ఇండియాపై చురకలువేసారు. జవహర్‌లాల్ నెహ్రూ, అంబేడ్కర్ వంటి నాయకులే ఢిల్లీకి రాష్ట్రహోదాను వ్యతిరేకించారని గుర్తుచేసారు. మీకూటమిలో ఉన్నారన్న ఒక్క కారణంచేత ఢిల్లీలో జరుగుతున్న అవినీతికి మద్దతు పలకవద్దని అన్ని పార్టీలను కోరుతున్నానని, ఎందుకంటే ఈకూటమి ఉన్నప్పటికీప్రధానిమోడీ రాఉన్న ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో విజయం సాధిస్తారని ప్రకటించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలో ఉందని, ఆపార్టీ కొత్తగా ఏర్పడిన ప్రతిపక్షాలకూటమి ఇండియాలోభాగం అయింది. ఈక్రమంలోనే అమిత్‌షా ఈసూచనలుచేసారు. అలాగే ఆప్‌పై తీవ్ర స్థాయి విమర్శలుకూడాచేసారు. 2015లో ఢిల్లీలో ఆపార్టీ అధికారంలోకి వచ్చింది. వారి ప్రధన ఉద్దేశ్యం ఘర్షణ పడటమే. ఇక్కడ బదిలీల అంశం సమస్యకాదని, వారి బంగ్లాల నిర్మాణం వంటి వాటిలో జరుగుతున్న అవినీతిని దాచేందుకు విజిలెన్స్ విభాగాన్ని నియంత్రిస్తుండటమే అసలు సమస్య అని అన్నారు. 2015 ముందువరకూ వివిధ ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని పాలనా వ్యవహారాలు సజావుగా కొనసాగాయని ఆప్‌పై విమర్శల దాడిచేసారు. నెహ్రూ, సర్దార్ పటేల్, సి.రాజగోపాలాచారి, రాజేంద్రప్రసాత్, బిఆర్ అంబేడ్కర్ వంటి నాయకులు ఢిల్లీకి పూర్తిస్థాయి హోదా ఇవ్వాలన్న ఆలోచనను వ్యతిరేకించారని ఆయన సభలో ప్రస్తావించారు.

# ఇక 3 రోజులే అసెంబ్లీ

>> ఓవైసి తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో ఇండియా కూటమి పేరిట చర్చ జరగనివ్వలేదని పేర్కొన్నారు. సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలను బిఆర్‌ఎస్, మజ్లిస్,కాంగ్రెస్ స్పీకర్‌కు అందించాయి. భారీ వర్షాలు, వరదలు,ప్రభుత్వ చర్యలు... సంక్షేమ పథకాలపై సభలో చర్చించాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశాల్లో దాదాపు 10 బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. గవర్నర్ వెనక్కు పంపిన నాలుగు బిల్లులతో పాటు ఆర్టీసి ఉద్యోగులు,టిమ్స్ ఆసుపత్రులు,జిఎస్టీ చట్ట సవరణ, కార్మిక శాఖకు సంబంధించిన బాయిలర్స్ చట్ట సవరణ బిల్లులు సభలో ప్రవేశపెట్టారు. 4న(శుక్రవారం) వరదలపై చర్చ, 5న(శనివారం) బిల్లులపై చర్చించాలని నిర్ణయించారు. 6న (ఆదివారం) సమావేశాలు ముగించనున్నారు. దేశంలోనే అతి తక్కువ రోజులు అసెంబ్లీని నడిపించిన చరిత్ర ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బిఏసి సమావేశంలో అసెంబ్లీ సమావేశాలకు 20 రోజుల పాటు నిర్వహించాలని కాంగ్రెస్ అడగగా,ప్రభుత్వం మూడు రోజుకు పరిమితం చేసినట్లుగా వార్తలు వచ్చాయి. ఈ అంశంపై మల్లు భట్టి మాట్లాడుతూ... అసెంబ్లీ పని దినాలపై పూర్తి స్పష్టత ఇవ్వలేదన్నారు. అయితే ప్రభుత్వం కేవలం మూడు రోజులు మాత్రమే సభ నడపాలని చూస్తోందని విమర్శించారు. సమావేశాలను 20 రోజుల పాటు నిర్వహించాలని కోరుతూ స్పీకర్‌కు లేఖ రాస్తామన్నారు. పోడు భూములు,ధరణి,సింగరేణి,బీసీ ప్లాన్‌పై శాసనసభలో చర్చ జరగాల్సి ఉందన్నారు. మైనారిటీ,ఎస్సీ సబ్ ప్లాన్‌పై చర్చకు డిమాండ్ చేయనున్నట్లు చెప్పారు.



గురువారం పాట్నాలో ఉద్యోగాల క్రమబద్ధీకరణ, జీతాల పెంపు కోసం ఆందోళన చేస్తున్న ఆశా హెల్త్ వర్కర్లు

# వరదపై ప్రతిపక్షాలది బురద రాజకీయం

>> సురక్షిత ప్రాంతాలకు తరలించామని ప్రశాంత్ తెలిపారు. వీరి కోసం 157 సహాయ కేంద్రాలను ప్రారంభించి ఆశ్రయం కలిపించామని ఆయన వివరించారు. 7870 కుటుంబాలకు చెందిన 27062 మందిని తరలించామని గణాంకాలతో శాసమండలిలో ప్రశాంతరెడ్డి స్వల్పకాల చర్చపై సమాధానం ఇచ్చారు. తీవ్ర వరద ప్రాంతాల్లో చిక్కుబడిన పౌరులను కాపాడాటానికి 20 నుండి 22 మంది సుశిక్షుతులైన సిబ్బందిని ,4పడవలు రక్షణపరికరాలు, ఎనిమిది ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను మెడికల్ ఎక్విప్‌మెంట్ పరికరాలతో వున్నవాటిని వినియోగించామని తెలిపారు. విశాఖపట్నం నుంచి మరో రెండు బృందాలను కూడా తరలించాలని కోరామని ఆయన చెఎప్పారు.

భారత వైమానిక దళంకు చెందిన హెలికాప్టర్లు భూపాలపల్లి ములుగు కొత్తగూడెం జిలల్లాలో ఆహారం మందులు విడిచిపెట్టడానికి వాడినామని ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర విపత్తు సహాయక నోడల్ ఫోర్స్ అగ్నిమాపకశాఖ 1500 మందిని వరదల నుంచి కాపాడినదని ప్రశాంతరెడ్డి తెలిపారు. అగ్నిమాపకశాఖకు 18 పడవలు, 16సహాయ వాహనాలతోకూడిన 18 బృందాలు పంపడం జరగిందని ప్రతి బృందంలో పదిమంది సిబ్బంది వున్నారని ఆయన మండలికి ప్రభుత్వం తరుపున వివరించారు. ములుగు, భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్ జిల్లాలో తొమ్మిది పర్యాటకశాఖకు చెందిన పడవలను వినియోగించామని ఆయన చెప్పారు. హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో 4 పడవలు సిద్ధం చేశామని అన్నారు. బస్సు,రైల్వేస్టేషన్లులలో చిక్కుకున్న ప్రయాణికులకు కూడా తాగునీరు,ఆహారం దుప్పట్లు, మందులు సరఫరాచేశామని చెప్పారు.

వరద పీడత జిల్లాలకు ఏడుగురు ప్రత్యేక అధికారులను కూడా నియమించామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ములుగు జిల్లా కొండాయి గ్రామంలో హెలకాప్టర్ ద్వారా మందులు ఆహారం చేరవేశామని చెఎప్పారు. మోరంచలో హెలికాప్టర్ ఉపయోగించి ఆరుగురి కాపాడామని ఆయన తెలిపారు. వరంగల్ జిల్లాలో నీటిలో మునిగివున్న హాస్టల్‌లో బసచేస్తున్న 260 మంది యుక్తవయస్సు బాలికా విద్యార్థులను కాపాడటం జరిగిందని ఆయన చెప్పారు. సాగునీరు మరియు ఆయకట్టు ప్రాంతాభివృద్ది శాఖకు చెందిన 756 చిన్ననీటి తరహాసాగునీటి చెరువులకు, ప్రాజెక్టులకు కాలువలకు గండ్లుపడ్డాయని ఆయన గణాంకాలతో వివరించారు. వీటి పునరుద్దరణకు 178.1కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. తాత్కాలిక పునరుద్దరణ కోసం 100 కోట్లరూపాయలు అవుతాయని అంచనావేశామని ఆయన తెలిపారు. రోడ్లుభవనాలశాఖ విషయానికి వస్తే 768 రోడ్లు దెబ్బతిన్నాయని అందులో 527 రాష్ట్ర రోడ్లు, 37 జాతీయరహదారులు, రాజీవ్ రహదారి, ఎస్‌ఎంఎ ఉన్నాయని తెలిపారు. 198 భవనాలు ఉన్నాయి. వీటిలో 488 రాష్ట్రరోడ్లు, 29 జాతీయ రహదారులు,రాజీవ్ రహదారి ఎస్‌ఎంఎ రోడ్లను పునరుద్ధరించామని ఆయన చెప్పారు.

రోడ్ల తాత్కాలిక పునరుద్దరణ కోసం రూ.253.77 కోట్లు శాశ్వత పునరుద్దరణ కోసం 1771.47 కోట్లు నష్టం జరిగినట్లు అంచనా వేయడమైంది. పిఆర్ అండ్ ఆర్ డి శాఖ చెందిన 1517 రోడ్లు దెబ్బతిన్నాయని తాత్కాలిక పునరుద్దరణకు 187.71 కోట్ల రూపాయలు శాశ్వత పునరుద్దరణకు 1339.03 కోట్లు అంచనా వేశామని ఆయన తెలిపారు. ఆగస్టు 8 నాటికి తాత్కాలిక పునరుద్దరణ పూర్తి అవుతుందని ఆయన చెప్పారు. మిషన్ భగీరథ పథకంలో 64 గ్రామాలకు నీటి పైపులు దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు,. 25418 కుటుంబాలలో కూడిన 1199 జనవాసాలు ప్రభావితం అయినవి. 773 గ్రామాలలో విద్యుత్ సరఫాకు అంతరాయం కలుగగా 769 గ్రామాకలకు కరెంటు పునరుద్దరణచేశామని ప్రస్తుతం ఇంకా నాలుగుగ్రామాల్లో నీరు తగ్గకపోవడంతో పునరుద్దరణ జరుగలేదని మంత్రి చెప్పారు. 62.98 కోట్ల నష్టం విద్యుత్‌శాఖకు జరిగింది. 38 ఎద్దులు, 439 ఆవులు, 14కోడెలు, 399గొర్రెలు, 81129 కోళ్ళు చనిపోయాయి. రూ.2.18 కోట్ల మత్స్యసంపద చెరువులు ప్రాజెక్టులు నుంచి వరదలో కొట్టుకు పోయాయి. మొత్తంగా 16.71 కోట్లు నష్టం కలిగింది.పాడి పరిశ్రమకు 38.51 కోట్లు నష్టం జరిగింది. భారీ వర్షాలతో 419 ఇళ్ళు పూర్తిగా 7505 ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వరంగల్ నగరంతోపాటు నిర్మల్, పరకాల, కోరుట్ల, భూపాలపల్లి, జమ్మికుంట, ఖమ్మం నగరం, మహబూబాబాద్, భైంసా, నిజామాబాద్ పెద్దపల్లి నర్సంపేట్ పట్టణాలు భారీ నష్టంను చవిచూశాయని ఆయన చెప్పారు.

## వారం - వర్జ్యం

4-8-2023 శుక్రవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
తదియ సా.05-12; శతభిషం ఉ.11-58
వర్జ్యం సా.05-56 ల 07-25
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**వృషభం:** ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. చెడు స్నేహం మంచిదికాదని తెలుసుకుంటారు.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** ఉద్యోగం లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** సమస్యలను అధిగమిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**ధనుస్సు:** సాహస యాత్రలు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. కార్య సిద్ధి.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కుంభం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఆన్‌లైన్‌గేమ్‌లు, హార్స్‌రేసింగ్‌లపై

# 28% జిఎస్‌టి

## పరోక్షపన్నుల మండలి సమావేశంలో ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** జిఎస్టీ మండలి సమావేశంలో ఆన్‌లైనగేమింగ్ వ్యవస్థలపై 28శాతం పన్ను విధించాలని నిర్ణయించారు. ఈ గేమింగ్ వ్యవస్థను ఆరునెలలపాటు పరిశీలనచేసి ఆతర్వాత పన్నుల సవరణలు చేయాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జిఎస్టీ మండలి సమావేశంలో నిర్ణయించారు. గేమింగ్ సంస్థలపై జిఎస్టీ పన్నును వచ్చే అక్టోబరు ఒకటవ తేదీనుంచి అమలుచేయాలని నిర్ణయించారు. కౌన్సిల్ గురువారం నాటి సమావేశంలో 28శాతం పన్ను వసూలుచేయాలని గేమింగ్, క్యాసినోలపై ఈ పన్ను అమలుచేయాలని నిర్ణయించారు. కనీసం ఆరునెలలపాటు ఈ వ్యవస్థలపై పన్ను ఎంతశాతం విధించాలన్న విషయ మై భారీ కసరత్తులే జరిగాయి. వర్చువల్‌గా జరిగిన సమావేశంలో క్యాసినోలు, గేమింగ్‌లతోపాటు గుర్రపుందేలపైనా 28శాతం వసూలుకు నిర్ణయించారు. కంపెనీల మార్కెట్ విలువలు, టర్నోవర్‌కు అనుగుణంగా పన్నుమదింపుజరగాలని, 28శాతం పన్ను వసూలుచేయాలని గత జులై 11వ తేదీ జరిగిన సమావేశాలోనే నిర్ణయించారు.

## పవన్ మూడో విడత వారాహి యాత్ర 10నుంచి

**విశాఖలో యాత్ర మొదలు: నాదెండ్ల**

విజయవాడ.ఆగస్టు 3,ప్రభాతవార్త ప్రతినిధి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మూడో విడత వారాహి విజయయాత్ర ఈ నెల 10 నుంచి విశాఖపట్టణంలో మొదలవుతుందని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.వారాహి యాత్ర ఏర్పాట్లుపై ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా నాయకులతో ఆయన గురువారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత రెండు విడుతల్లో నిర్వహించిన వారాహి విజయయాత్రను మించిన స్థాయిలో విశాఖ నగరంలో చేసే యాత్ర ఉండాలన్నారు.నాయకులు,వీర మహిళలు, జనసైనికులు అంతా సమిష్టిగా పనిచేసి వారాహి యాత్ర ఉద్దేశాన్ని ప్రజల ముందుకు తీసుకు వెళ్ళాని సూచించారు. యాత్రలో భాగంగా విశాఖలో జనవాణి కార్యక్రమం ఉంటుందన్నారు.విశాఖలో భూకబ్జాలు,పర్యావరణం ధ్వంసమైన ప్రాంతాలను క్షత్ర స్థాయి పరిశీలన ద్వారా వివిధ వర్గాల ప్రజలతో పవన్ కళ్యాణ్ సమావేశమై సమస్యలను తెలుసుకుంటారని వివరించారు.ఈ నెల19వ వరకు వారాహి యాత్ర కొనసాగుతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## SINGAM KUIL VIOLET THURSDAY

DrawDate on:03/08/23

**DAY - SINGAM SERIES Dr No:198**
1st Prize Rs.100000/- 314925
2nd Prize Rs.7000/- 06569
3rd Prize Rs.3500/-
19576 34527 39001 52701 61271
67480 76050 77346 78215 79198
4th Prize Rs.200/-
0564 1435 4234 4713 6089 7750 8017
8212 9350 9529
5th Prize Rs.100/-
0082 0141 1420 1820 2493 3507 3693
5839 7081 9555
6th Prize Rs.50/-
0031 1769 3059 4977 6256 7590 9219
0329 1903 3195 5141 6487 7744 9232
0699 1906 3197 5147 6629 7884 9294
0703 1974 3402 5199 6717 7980 9398
0831 2015 3671 5274 6731 8137 9503
0981 2028 3679 5289 6744 8435 9606
0999 2115 3850 5373 6830 8482 9629
1088 2137 4188 5496 6962 8493 9798
1092 2269 4300 5521 7092 8506 9976
1154 2416 4324 5588 7106 8812 9995
1181 2517 4350 5931 7252 8937
1195 2797 4402 6044 7301 8953
1301 2834 4694 6055 7478 9015
1577 2840 4935 6100 7486 9159
1593 2937 4952 6142 7575 9165

**DAY - KUIL SERIES Dr No:198**
1st Prize Rs.100000/- 771253
2nd Prize Rs.7000/- 06972
3rd Prize Rs.3500/-
07312 16196 34698 37532 44768
54921 72558 75668 82841 92407
4th Prize Rs.200/-
0570 1243 1642 2621 2655 4053 5827
9292 9774 9994
5th Prize Rs.100/-
0901 1408 1716 2266 2605 4153 4631
7355 7706 8232
6th Prize Rs.50/-
0154 0843 1998 3674 5512 7033 8943
0204 0862 2243 3713 5519 7158 9062
0299 0881 2353 3736 5575 7164 9302
0314 0905 2512 3793 6087 7225 9448
0363 1095 2555 4008 6309 7401 9510
0437 1107 2580 4088 6323 7732 9585
0451 1119 2694 4095 6377 7735 9727
0586 1161 2843 4115 6381 7876 9743
0623 1373 2894 4425 6387 7952 9770
0701 1388 2955 4567 6397 8163 9972
0708 1426 3098 4722 6413 8193
0757 1506 3338 4940 6416 8200
0805 1549 3429 5216 6429 8282
0827 1757 3489 5385 6457 8463
0832 1975 3627 5419 6900 8656

## ROSA DEAR PLATINUM THURSDAY

DrawDate on:03/08/23

**DAY - ROSA SERIES Dr No:198**
1st Prize Rs.100000/- 676894
2nd Prize Rs.7000/- 33730
3rd Prize Rs.3500/-
04897 09707 24882 48592 50588
63595 64155 83787 89052 96213
4th Prize Rs.200/-
1803 3160 3634 3667 5620 5644 6305
6410 6652 7639
5th Prize Rs.100/-
2090 2183 3503 3878 5386 6019 6493
7632 8095 9427
6th Prize Rs.50/-
0150 2021 3695 5165 6277 8179 9512
0364 2055 3732 5281 6435 8246 9558
0477 2417 3979 5286 6770 8252 9596
0666 2473 4007 5300 6780 8339 9653
0930 2640 4091 5447 6808 8486 9722
1007 2678 4185 5591 6813 8554 9751
1079 2733 4231 5763 6885 8587 9785
1226 2929 4246 5766 6989 8793 9825
1285 3011 4498 5914 7107 8830 9847
1342 3079 4585 5918 7427 8839 9919
1498 3194 4658 5938 7672 8876
1660 3271 4734 6001 7746 8983
1851 3338 4737 6012 7756 9089
1960 3437 4780 6121 8007 9253
1964 3443 5091 6219 8009 9298

**DAY - DEAR SERIES Dr No:198**
1st Prize Rs.100000/- 937481
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
06793 09873 25710 33075 62893
67159 67518 79663 95361 98441
4th Prize Rs.200/-
0384 1071 1116 1811 3251 4941 5537
8597 9261 9694
5th Prize Rs.100/-
0074 0340 0836 1162 2302 4859 6588
9071 9604 9693
6th Prize Rs.50/-
0234 2049 3134 4466 5843 6935 8517
0400 2072 3221 4500 6047 7030 8950
0797 2083 3360 4562 6048 7119 9038
0804 2195 3374 4797 6165 7384 9174
1056 2577 3498 4842 6179 7621 9267
1144 2600 3533 4884 6218 7776 9464
1191 2610 3565 4890 6329 7887 9634
1224 2633 3770 4910 6387 7923 9864
1369 2665 3821 4932 6688 7925 9943
1460 2668 3984 5081 6705 8038 9992
1466 2717 4213 5092 6726 8087
1672 2796 4230 5178 6728 8108
1675 2827 4248 5249 6732 8128
1805 2913 4445 5720 6827 8160
1955 3028 4457 5787 6891 8323

## THANGAM VAIRAM GAME THURSDAY

DrawDate on:03/08/23

**DAY - THANGAM SERIES Dr No:198**
1st Prize Rs.100000/- 479139
2nd Prize Rs.7000/- 06220
3rd Prize Rs.3500/-
01831 18718 26111 33367 41229
42596 51868 65046 75777 77533
4th Prize Rs.200/-
1070 3030 3220 3612 3834 4925 5549
6112 6193 8383
5th Prize Rs.100/-
2268 2447 3908 4353 6882 7537 7558
8192 8671 9691
6th Prize Rs.50/-
0019 1817 3519 5399 6688 7613 9295
0507 2026 3886 5580 6756 7993 9338
0528 2212 3930 5667 6895 7996 9377
0569 2331 3992 5698 7019 8238 9451
0772 2381 3993 5780 7039 8318 9674
0917 2551 4024 5940 7080 8546 9752
0979 2649 4362 6125 7180 8572 9802
1228 2857 4399 6214 7199 8641 9934
1297 2936 4765 6267 7217 8655 9957
1667 3098 4817 6389 7220 8728 9974
1687 3116 4848 6470 7265 8813
1738 3228 4955 6575 7303 8898
1770 3252 5032 6603 7335 8941
1801 3283 5118 6619 7356 8982
1808 3407 5178 6671 7516 9260

**DAY - VAIRAM SERIES Dr No:57**
1st Prize Rs.50000/- 685328
2nd Prize Rs.7000/- 93308
3rd Prize Rs.3500/-
15027 15126 21376 28475 58725
71807 73878 83273 83930 91583
4th Prize Rs.200/-
0411 1247 1284 2432 2956 5925 7239
8233 9418 9633
5th Prize Rs.100/-
2038 2057 3037 4378 5258 6349 7494
8179 8278 9928
6th Prize Rs.50/-
0029 1885 3188 4297 5641 7178 9003
0078 1972 3291 4597 5700 7259 9008
0088 2022 3394 4611 5855 7286 9061
0097 2075 3571 4665 5857 7298 9297
0287 2299 3598 4793 6008 7377 9302
0378 2335 3599 4810 6035 7474 9448
0392 2408 3670 4879 6048 7514 9475
0461 2493 3790 5051 6209 7710 9656
0581 2673 3847 5136 6373 7744 9688
0603 2677 3931 5183 6620 7778 9693
0614 2751 3997 5204 6705 7999
0637 2871 4246 5229 6711 8374
0736 2879 4250 5305 6852 8511
1064 2925 4268 5374 6991 8694
1857 3083 4274 5408 7168 8996

## NALLANERAM MANI GAME THURSDAY

DrawDate on:03/08/23

**DAY - NALLANERAM SERIES Dr No:198**
1st Prize Rs.50000/- 327516
2nd Prize Rs.7000/- 46569
3rd Prize Rs.3500/-
04075 07840 19970 21158 42950
63250 76868 82589 91427 99968
4th Prize Rs.200/-
0395 1003 1338 1882 1915 3997 5539
7620 8014 8277
5th Prize Rs.100/-
1103 2215 2423 2636 3847 3859 4544
5884 6899 9186
6th Prize Rs.50/-
0186 1651 2695 3885 5151 6528 8399
0213 1714 2733 4265 5160 6583 9202
0299 1805 2791 4292 5208 6683 9393
0369 2056 2974 4420 5229 7010 9444
0394 2071 3011 4462 5376 7039 9506
0591 2190 3077 4512 5504 7102 9654
0683 2212 3179 4650 5530 7169 9671
0688 2235 3190 4694 5532 7246 9692
0740 2276 3334 4703 5671 7578 9794
0845 2365 3449 4798 5807 7740 9848
0985 2385 3566 4814 5838 7838
1231 2419 3607 4892 6067 8045
1284 2477 3694 4917 6363 8177
1430 2609 3762 4954 6404 8293
1592 2677 3769 5141 6417 8314

**DAY - MANI SERIES Dr No:57**
1st Prize Rs.50000/- 574637
2nd Prize Rs.7000/- 66823
3rd Prize Rs.3500/-
05570 38477 58943 61680 66645
76568 87472 88011 88965 92595
4th Prize Rs.200/-
0221 1822 2276 3684 4484 5122 6196
7283 8113 9705
5th Prize Rs.100/-
1104 5113 5128 5869 7401 7965 8084
9330 9449 9574
6th Prize Rs.50/-
0050 1467 3036 4395 6058 7779 9275
0162 1603 3139 4717 6240 7859 9283
0304 1844 3202 5233 6257 8013 9341
0322 1963 3275 5270 6275 8085 9373
0546 2211 3345 5320 6523 8361 9389
0578 2214 3361 5351 6663 8459 9484
0597 2292 3645 5433 6837 8681 9680
0626 2355 3695 5687 7061 8769 9789
0709 2446 3706 5712 7260 8792 9861
0763 2556 3776 5892 7286 8849 9960
0966 2727 3976 5926 7345 8922
1080 2767 4011 5958 7601 8967
1164 2828 4110 5968 7630 9009
1312 2957 4130 5998 7640 9107
1319 3004 4190 6053 7680 9171

## KUMARAN VISHNU FIRE THURSDAY

DrawDate on:03/08/23

**DAY - KUMARAN SERIES Dr No:198**
1st Prize Rs.50000/- 724774
2nd Prize Rs.7000/- 66198
3rd Prize Rs.3500/-
01061 30322 32009 44201 45733
64844 65334 79334 80741 83146
4th Prize Rs.200/-
0752 3279 4826 5163 5537 5792 6108
6951 9619 9706
5th Prize Rs.100/-
0329 1487 2021 2067 3757 4981 7583
8111 9806 9840
6th Prize Rs.50/-
0134 1368 2525 4080 5569 7189 8793
0169 1387 2592 4094 5703 7301 8929
0198 1398 2851 4097 5932 7403 8930
0201 1430 2857 4161 6349 7521 8955
0213 1441 2908 4235 6358 7543 9473
0359 1467 2928 4279 6437 7550 9501
0418 1661 3126 4525 6469 7754 9503
0484 1670 3199 4712 6602 7817 9522
0568 1700 3297 4765 6731 8076 9625
0623 1900 3316 4806 6739 8081 9726
0652 2129 3346 4906 6812 8474
0672 2175 3447 4952 6862 8566
0832 2406 3587 4968 6947 8665
0900 2408 3736 5376 7076 8695
1181 2455 3942 5496 7118 8778

**DAY - VISHNU SERIES Dr No:198**
1st Prize Rs.50000/- 982140
2nd Prize Rs.7000/- 54940
3rd Prize Rs.3500/-
00846 19145 24229 41075 42415
44045 71232 79371 82121 97220
4th Prize Rs.200/-
0799 0934 1365 2045 4063 6926 7383
9002 9317 9395
5th Prize Rs.100/-
1202 1385 1607 1847 1922 3692 4736
6580 8065 9908
6th Prize Rs.50/-
0343 1317 2792 4113 5859 7728 9210
0436 1356 2890 4124 5867 7851 9276
0472 1436 2917 4243 5902 7999 9378
0509 1448 2925 4401 6084 8106 9469
0579 1471 3081 4581 6185 8119 9739
0612 1482 3102 4726 6404 8482 9770
0709 1542 3206 4803 6744 8552 9833
0746 1797 3226 4904 6749 8664 9869
0824 2310 3317 5037 6871 8711 9876
0862 2424 3421 5187 7017 8716 9948
0911 2498 3694 5366 7087 8836
0918 2511 3732 5375 7146 8885
0947 2579 3742 5494 7318 8947
1189 2685 3769 5538 7468 9028
1311 2772 4006 5618 7721 9108

## SWARNALAXMI LION SILVER THURSDAY

DrawDate on:03/08/23

**SWARNALAXMI SERIES Dr No:198**
1st Prize Rs.50000/- 831933
2nd Prize Rs.7000/- 64213
3rd Prize Rs.3500/-
18832 29136 31316 42436 53461
64624 75243 86121 86870 97717
4th Prize Rs.200/-
2316 3149 4797 4876 5742 6063 6104
6943 7723 8781
5th Prize Rs.100/-
1073 1169 1897 2218 2864 5376 6812
8021 8530 9783
6th Prize Rs.50/-
0082 1100 2520 4024 5873 7437 9235
0188 1101 2761 4041 5963 7492 9267
0318 1141 2943 4074 6060 7513 9277
0374 1431 3070 4103 6264 7550 9430
0403 1554 3188 4154 6334 7593 9748
0531 1625 3370 4473 6521 7763 9845
0609 1746 3403 4701 6646 7941 9852
0611 1776 3413 4708 6677 7962 9857
0668 1781 3481 5085 6718 8177 9884
0672 1838 3598 5394 6997 8221 9957
0716 1867 3729 5412 7043 8317
0727 2140 3747 5575 7111 8635
0728 2298 3759 5612 7241 8663
0884 2496 3811 5642 7373 9108
1044 2511 3940 5662 7415 9172

**DAY - LION SERIES Dr No:57**
1st Prize Rs.50000/- 417912
2nd Prize Rs.7000/- 52964
3rd Prize Rs.3500/-
17431 28463 39765 41756 52637
62622 74543 85526 85673 96924
4th Prize Rs.200/-
0551 1417 1568 4634 4894 5640 5795
6735 8703 9425
5th Prize Rs.100/-
0478 1225 1248 2254 3281 3523 4379
7972 8934 9132
6th Prize Rs.50/-
0033 2332 3374 5842 6605 7587 8958
0150 2485 3437 5850 6607 7768 9207
0193 2752 3575 5931 6609 7821 9270
0674 2767 3687 5948 6754 7967 9301
0758 2768 3806 6142 6755 7994 9323
0762 2875 3972 6223 6765 8112 9489
0943 2932 4138 6237 6855 8350 9603
1013 3021 4871 6277 6991 8357 9648
1151 3033 4896 6297 7121 8632 9943
1459 3038 4960 6315 7126 8681 9955
1909 3216 5094 6324 7299 8725
2081 3260 5374 6349 7444 8795
2120 3309 5639 6439 7463 8841
2131 3341 5704 6445 7487 8865
2308 3365 5723 6464 7575 8872

## అసెంబ్లీ మీడియా పాయింట్ ..

### రుణమాఫీ వడ్డీలకే సరిపోతుంది

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త : ఎన్నికలు సమీపిస్తున్న వేళనైనా సిఎం కెసిఆర్‌కు రైతు రుణమాఫీ గుర్తుకు రావడం సంతోషకరమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రూ.36వేలలోపు బకాయిలు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందన్నారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ “ ం విడతలవారీగా రైతు రుణమాఫీ చేస్తామని గత ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రకటించింది. ఆవిధంగా అయినా ఇప్పటికే రుణమాఫీ పూర్తికావాలి. అలస్యం కావడం వల్ల రైతులకు వడ్డీ పెరిగింది. ఇప్పుడు ప్రకటించిన రుణమాఫీ ఆవడ్డీకే సరిపోతుంది. అన్ని సబ్సిడీలు ఎత్తేసి రైతుబంధు ఇస్తున్నారు. ఆగస్టు నెల వచ్చినా 6ఎకరాల పైబడినవారికి రైతుబంధు రాలేదు. వాయిదా పద్దతిలో కాకుండా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలి. కొద్దిరోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంది. ఆతర్వాత రుణామాఫీ చేస్తామని దాటవేసే అవకాశం లేకపోలేదు. రైతుల విశ్వాసాన్ని కెసిఆర్ కోల్పోయారు. దళితబంధు అందరికీ ఇవ్వకుండా వారిని మోసం చేశారు. ఆర్టీసిని ప్రభుత్వంలో ఎలా కలుపుతారని కెసిఆర్ అన్నది వాస్తవం కాదా..? ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్ పథకం కావాలి. కెసిఆర్ ప్రకటనలు చేయడం కాదు..ఆచరణ కావాలని ”అని జీవన్‌రెడ్డి అన్నారు.

### సమైక్య పాలకులకున్న సోయి తెలంగాణ పాలకులకు లేదు

బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్



సమైక్యపాలకులకు ఉన్న సోయి తెలంగాణ పాలకులకు లేదని బిజెపి ఎన్నికల నిర్వాహణ కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ విమర్శించారు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో కలిసి మాట్లాడారు. బిఏసీ సమావేశానికి బిజెపిని పిలవకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఈటెల మాట్లాడుతూ“ ం గతంలో ఒక్కసభ్యుడు ఉన్నా బిఏసీకి పిలిచేవారు. బిజెపి నుంచి ఇప్పుడు ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నా పిలవడం లేదు. అసెంబ్లీలో చాలా రూములు ఖాళీగా ఉన్నా ..మాకు ఒక్కటి కూడా కేటాయించలేదు. ఈవిషయంపై స్పీకర్‌కు ఫోన్ చేసి అడిగినా జవాబు లేదు. మేము అసెంబ్లీ ఎదురుగా ఉన్న నిజాం క్లబ్‌లో ఉండాల్సి వచ్చింది. సభ మూడురోజులే జరుగుతుందని అంటున్నారు. 6నెలలకు ఒకసారి సభ జరగాలి కాబట్ట నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో చాలా సమస్యలు ఉన్నాయి. వాటిపై సభలో చర్చించాల్సిన అవసరం ఉంది. వర్షాలకు పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలో కలుపుతామని అంటున్నారు. రోజురోజుకూ ఆర్టీసి బస్సులను ప్రైవేట్‌పరం చేస్తున్నారు. ఇప్పటికే చాలామంది ఉద్యోగులను తొలగించారు. ఆర్టీసీ కార్మికులను మభ్యపెట్టేందుకే విలీన ప్రకటన చేశారు. 18వేలమంది విఆర్ఏ, విఆర్వోలను వేరే డిపార్ట్‌మెంట్‌లకు పంపాలని చూస్తున్నారు. రైతులకు రుణమాఫీచేస్తామంటున్నారు. నాలుగేళ్లలో చేయనిది..ఈరెండు నెలల్లో చేస్తారా? ”అని ఈటల వ్యాఖ్యానించారు.

### ములుగు ఏ పాపం చేసుకుంది.. ఒక్కరూ రావడం లేదు

కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క



అసెంబ్లీ సమావేశాల్లో వరదలపై చర్చను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మీడియాతో మాట్లాడుతూ ‘శుక్రవారం అసెంబ్లీలో వరదలపై చర్చ జరపాలని ముఖ్యమంత్రిని కోరతున్నాం. మోరంచపల్లి ,వరంగల్ వరకు వస్తున్న మంత్రులు ములుగు నియోజకవర్గానికి ఎందుకు రావడం లేదు ?, గవర్నర్ ,ముఖ్యమంత్రి మాప్రాంతాన్ని పర్యటించాలి. భారీ వర్షాలతో నిలువనీడ లేకుండా చెట్ల కింద ఉండే పరిస్థితి ఏర్పడింది. లక్షలాది ఎకరాలు పంటనష్టం జరిగింది. 50 మంది కొట్టుకుపోయి చనిపోయారు. వందలాది ఇళ్లు కూలిపోయాయి. ప్రభుత్వం నుంచి వారికి ఎలాంటి భరోసా కల్పించలేదు. చనిపోయిన వారికి రూ.15లక్షలు, ఇల్లు కూలిపోయిన వారికి రూ.5లక్షలు, సామాన్లకు లక్ష ఇవ్వాలి.

ఎకరాకు 30వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. తాతానకలిక వంతెనలు నిర్మించి రవాణా సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వం రూ.500లకోట్లులని ప్రకటన విడుదల చేశారు. కానీ దేనికి అని మాత్రం చెప్పలేదు. రాష్ట్రంలో రైతులకు ఆందోళన చెందుతుంటే 5సంవత్సరాల క్రితం ఇచ్చిన రుణమాఫీపై ఇప్పుడు సంబురాలు చేసుకోవాలని చెబుతున్నారు. బ్యాంకులు రైతులను వేధిస్తున్నాయి. రుణమాఫీకి విధవిధానాలు వెంటనే తెలపాలి. వరదబాధిత కుటుంబాల సమస్య మాకు ఆవేదన కల్పిస్తుంది. అసెంబ్లీలో స్పష్టమైన చర్చ జరగాలి’ అని ఎమ్మెల్యే సీతక్క కోరారు.

# దివంగత ఎమ్మెల్యే సాయన్నకు అసెంబ్లీ ఘన నివాళి

### సాయన్న మరణం తీరనిలోటు: సంతాపం ప్రకటించిన సభ

### కంటోన్మెంట్‌ను జిహెచ్‌ఎంసిలో కలపాలని సాయన్న పరితపించారు

### సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సిఎం కెసిఆర్, బలపరిచిన అన్ని పక్షాలు



గురువారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త : కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల రాష్ట్ర అసెంబ్లీ సంతాపం తెలిపింది. అసెంబ్లీ వేదికగా సంతాపం ప్రకటించి, ఘన నివాళులు ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు అర్పించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో వివాదరహితుడిగా అందరి ఆదరాభిమానాలు పొందారని సిఎం కెసిఆర్ నివాళులు అర్పించారు. తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు గురువారం ఉదయం 11.30 గంటలకు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతికి సంతాపం ప్రకటించి వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. దివంగత నేత జి.సాయన్న మృతి పట్ల ముఖ్యమంత్రి సంతాప తీర్మానం సభలో ప్రవేశపెట్టారు. సంతాప తీర్మానాన్ని సభలో చదువుతూ సాయన్న కుటుంబాను అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారు. సాయన్న అట్టడుగు వర్గాల నుంచి ప్రజానాయకుడిగా ఎదిగారని,మృదుస్వభావి అని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కితాబు ఇచ్చారు. ఐదు పర్యాయాలు వరుసగా కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడమే ఆయన ప్రజలతో ఎంత మమేకం అయ్యారో అనే దానికి నిదర్శనమని కెసిఆర్ కీర్తించారు. ఇటీవల కేంద్రప్రభుత్వం కంటోన్మెంట్లను నగర పాలక సంస్థలలో కలపపాలని ఆలోచిస్తున్నదని ఈ రకంగానైనా ఆయన కోరిక నెరవేరాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి అన్నారు. సాయన్న నిజామాబాద్‌లో జన్మించారని హైదరాబాద్‌లో వ్యాపారవేత్తగా నిల దొక్కుకున్నారని ఆయన కూతురు కూడా నగరంలో రెండు పర్యాయాలు కార్పొరేటర్‌గా గెలిచి ప్రజలకు సేవలు అందిస్తుందని కెసిఆర్ వివరించారు. సాయన్న మృతి కేవలం ఆయన కుటుంబంకు మాత్రమే కాదని టిఆర్ఎస్ పార్టీకి ఆయన నియోజకవర్గ ప్రజలకు లోటేనని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వీకర్ సెక్షన్స్ కోసం కాలనీ కట్టాలని కంటోన్మెంట్ ప్రజల కోసం తీవ్ర తపన పడి అనేక రిప్రజంటేషన్లు ఇచ్చేవారని సిఎం కెసిఆర్ చెప్పారు. ముఖ్యమంత్రి సంతాప తీర్మాణాన్ని మంత్రులు ఎమ్మెల్యేలు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు బలపరిచారు. సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క మాట్లాడుతూ విశేష ప్రజాదరణ కలిగిన వ్యక్తి సాయన్న. కంటోన్మెంట్ దేశంలోని అనేక ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లు అత్యధికంగా ఉంటారని అలాంటి వారి ఆదరాభిమానాలు సంపాదించడం ఆషామాషీ కాదని ఆయన అన్నారు. ఎంఐఎం ఎమ్మెల్యే మాట్లాడుతూ శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రశాంతరెడ్డి మాట్లాడుతూ స్వీయ క్రమశిక్షణతో ఎదిగిన వ్యక్తి సాయన్న అని కొనియాడారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలలో సాయన్న తనకు ఆదర్శమని పేర్కొన్నారు. సాయన్నకు విశేషమైన ప్రజాదరణ వుందని ఆయన గుర్తు చేశారు. ఆయన కుటుంబంను ముఖ్యమంత్రి ఆదుకుంటానని ప్రకటించినందుకు కెసిఆర్ కూడా కృతజ్ఞతలు తెలిపారు. సాయన్నతో తనకు 32 ఏళ్లుగా అనుబంధం వుందని మంత్రి తలసాని శ్రీనివవాసయాదవ్ వివరించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం చాలా పెద్దదని అలాంటి నియోజకవర్గంలో ఐదు సార్లు గెలవడమంటే ఆషామాషీ కాదని, ఆయనకు ఎంత ప్రజాధరణ కలిగి ఉందో ఇట్టే మనకు అర్ధమవుతుందని నివాళులు అర్పిస్తూ మాట్లాడినారు. ప్రజల కోసమే తన సమయాన్ని వెచ్చించినారని తన ఆరోగ్యం కూడా లెక్కచేయకుండా పనిచేశారని ఆయన గుర్తుచేశారని చెప్పారు.ప్రజల కోసమే నిరంతరం తపన పడేవారని ఆయన అన్నారు. భారతీయ జనతాపార్టీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, అధికారపార్టీ ఎమ్మెల్యేలు దానంనాగేందర్, ముఠాగోపాల్ తదితరులు సాయన్న సేవలు కొనియాడారు. అనంతరం శ్రీనివాసరెడ్డి కూడ మాట్లాడుతూ సాయన్నతో తనకు వ్యక్తిగత అనుబంధం వుందని ఆయన ప్రజల కోసమే పనిచేశాడని కొనియాడారు. సాయన్న ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ స్పీకర్ ప్రకటన మేరకు సాయన్న మృతికి సభ్యులంతా లేచి నిలబడి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. శాసనసభ సమావేశాలను శుక్రవారం ఉదయం 10 గంటలకు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వాయిదా వేశారు.

## ఇంకేం కోపం! 45 యేళ్ల క్రితమే

# పెళ్లయిన వాడిని..

### రాజ్యసభలో ఖర్గేతో జరిగిన సంవాదంలో నవ్వులు కురిపించిన చైర్మన్ ధన్‌ఖడ్



న్యూఢిల్లీ, ఆగస్టు 3: ఆందోళన నడుమ కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో గురువారం సరదా సన్నివేశం చోటు చేసుకుంది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లిఖార్జున ఖర్గే, చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మధ్య సంవాదం నవ్వులు పూయించింది. మణిపుర్ అంశంపై రూల్ 267కింద చర్చచేపట్టాలని మల్లిఖార్జునఖర్గే చైర్మన్‌ను మరోసారి డిమాండ్ చేశారు. ఈ రూల్ కింద చర్చ చేపడితే సంబంధిత అంశంపై చర్చించేందుకు ఎక్కువ సమయం ఉంటుందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ రూల్ 176 ప్రకారం స్వల్ప కాలిక చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇదే కారణంతో గత కొన్ని రోజులుగా ఎగువ సభలో కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని ధన్‌ఖడ్ గుర్తు చేశారు. చైర్మన్ సమాధానంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఖర్గే ప్రతిరోజు ఇదే మాట చెబుతున్నారని, నిన్న కూడా అభ్యర్థిస్తే కోపగించుకున్నారని అన్నారు. దీంతో సభ్యులు నవ్వు అందుకున్నారు. చైర్మన్ చిరునవ్వు నవ్వుతూ నాకు 45 ఏళ్ల క్రితమే పెళ్లయింది. కోపం నాకెందుకొస్తుంది అని బదులిచ్చారు. దీంతో సభలో మరోసారి నవ్వులుపూశాయి. ఆఆ తర్వాత ధన్‌ఖడ్ కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరాన్ని ఉద్దేశిస్తూ చిదంబరం ఓ విశిష్టమైన న్యాయవాది. సీనియర్ అడ్వకేట్ ఎలాం ఉండాలో ఆయనకు బాగా తెలుసు. వాళ్లు అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేయలేరు. మీరు మా అధిష్టానం సార్ అంటూ సరదాగా సమాధినమిచ్చారు. దీంతో అధికార విపక్ష సభ్యులంతా మరోసారి ఫక్కున నవ్వారు. తన వ్యాఖ్యల్లో ఏమైనా అభ్యంతరం ఉందా? అని ఖర్గేను ప్రశ్నించగా మీరు కోపాన్ని ప్రదర్శించరు. కానీ లోలోపల దాచుకుంటారు అని ఖర్గే అన్నారు. దీంతో చైర్మన్‌తో సహా అందరు సరదాగా నవ్వుకున్నారు. ఈ సరదా సన్నివేశం తరువాత కూడా ఖర్గే తన వాదనను కొనసాగించారు. రూల్ 267 కింద రాజ్యసభ సభ్యులు ఎవరైనా ఆ రోజు సభలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఇతర సభ్యులు ఇచ్చిన నోటీసులు తాత్కాలికంగా రద్దు చేయాలని కోరుతూ దేశం ఎదుర్కొంటున్న సమస్య గురించి చర్చకు డిమాండ్ చేయొచ్చు. ఇందుకోసం రాతపూర్వకంగా సదరు సభ్యుడు నోటీసు ఇస్తే దాన్ని రాజ్యసభ చైర్మన్ అనుమతిస్తారు. దీనిపై చర్చించే సమయంలో సభ్యులు ప్రభుత్వాన్ని ఏ అంశం గురించైనా ప్రశ్నలు అడగవచ్చు. మణిపుర్ అంశంపై ఈ రూల్ కింద చర్చకు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

### 55 నెలల నిరుద్యోగ భృతి తక్షణమే ఇవ్వాలి

టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: తెలంగాణలో నిరుద్యోగులకు ఇస్తామని చెప్పిన నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని టిపిసిసి ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామి ఇచ్చిన 55 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి చెల్లించలేదన్నారు. 2018లో సిఎం కెసిఆర్ నిరుద్యోగులకు రూ.3016 ఇస్తామని హామిఇచ్చారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉంచిన ఈ హామిని మరోసారి ఎన్నికలు వచ్చాయని, ఇప్పటి వరకు ఆ హామిని నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగులకు ఒక్కపైసా చెల్లించలేదన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ- ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.027/EE(R&B)/CBD/DB/HD/e-Proc/23-24/469, తేదీ: 03.08.2023. పనిపేరు: హైదరాబాద్ రాజ్‌భవన్ ప్రాంగణంలోని డిస్పెన్సరీ గేట్ దగ్గర వున్న లాండ్రీ స్టోర్ రూమ్ మరియు టైలరింగ్ షెడ్‌కు పైకప్పు మరమ్మతులు మరియు పారిశుధ్య, సివిల్ నిర్వయ పనులు. ECV రూ.2,59,550లో (బి) హైదరాబాద్, కుందన్‌బాగ్, IAS ఆఫీసర్ల కాలనీ, క్వార్టర్ నం.T3/2 లో గ్రిల్, కలరింగ్ ఏర్పాటు మరియు నిర్వయింపబడిన సివిల్ మరియు పారిశుద్ధ్యపనులు. (టర్న్‌కీ క్రింద) ECV రూ.4,19,870లో. డౌన్‌లోడ్ ముగింపు తేదీ: 7.8.2023 మ.2.15 గం. నుండి. బిడ్ తెరచు తేదీ: 7.8.2023 మ.2.30గం. ఆపైన. ఫోన్ నం.9440818112. తదుపరి వివరాలకు https://www.eprocurement.gov.in దర్శించండి.
DIPR.No.1204-DP/CL/Advt/1/2023-24 తేదీ: 03.08.2023 సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.



నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ ఆఫీస్ : # 3-6-666 బర్వాలె ఛాంబర్స్, స్ట్రీట్ నం. 10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం, ఫోన్: 040-29701389, మొబైల్: 9177377174

టెండర్ (ఇ-టెండర్) ఆహ్వానిస్తూ ప్రకటన - హేండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ల యొక్క నియామకానికి

M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), ఒక అత్యంత ముఖ్యమైన CPSU, NFL ఫర్టిలైజర్స్ కొరకు దిగువ పేర్కొన్న రేక్ పాయింట్స్ వద్ద, 2 సంవత్సరాల కాలానికి రెగ్యులర్ హేండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ను నియమించుటకు ఉద్దేశించింది. ప్రతీ రేక్ పాయింట్‌కు సంబంధించిన టెండర్ వివరాలు, వెబ్‌సైట్ : www.nationalfertilizers.com మరియు http://etenders.gov.in/eprocure/app. నుండి చూడవచ్చును మరియు డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్ | చివరి తేది |
|---|---|---|
| తెలంగాణ | డిచ్‌పల్లి మరియు గజ్వేల్ | 07.09.2023 |

ఇ-టెండర్లు మాత్రమే ఆమోదించబడతాయి. టెండర్‌కు ఏదైనా సవరణ/చేర్పు,పై వెబ్‌సైట్లలో మాత్రమే డిస్‌ప్లే చేయబడతాయి. జోనల్ మేనేజర్



ఇ- వేలం ప్రకటన

సాధారణ ప్రజానీకానికి సమాచారం నిమిత్తం ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సికింద్రాబాద్ MCEME, FEL వద్ద ఆకుపచ్చ/ఎండి వున్న వివిధ రకాల 82 చెట్లు 18.08.2023న ఉ.11 గం.లకు ఇ-వేలం ద్వారా పరిష్కరించబడును. ఆ చెట్లను కాంట్రాక్టరులకు 07.08.2023, 08.08.2023న ఉ.11.00గం.లకు చూపబడును. కాగోరు బిడ్డర్లు, స్థానిక మిలిటరీ అథారిటీ (మొబైల్ నం.9992059019) తో సంప్రదించినట్లయితే సదరు చెట్లు, స్థానాలను తనిఖీ మరియు సందర్శించడానికి అనుమతించబడతారు. ఇ-వేలంలో పాల్గొనడానికి దయచేసి https://eauction.gov.in/eAuction./app. వద్ద ప్రభుత్వ, ఇ-వేలం పద్ధతి యొక్క పోర్టల్ దర్శించండి.

సం/-
డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీసర్
T&AP సర్కిల్, సికింద్రాబాదు.


## ప్రధాని మోడీతో ఎంపి ఆర్.కృష్ణయ్య భేటీ

### దేశవ్యాప్తంగా ఉన్న పలు బిసి డిమాండ్లపై చర్చ



గురువారం ఢిల్లీలోని ప్రధాని కార్యాలయంలో ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య ప్రధానమంత్రి నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. ఈమేరకు గురువారం ఢిల్లీలోని ప్రధాని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దేశవ్యాప్తంగా ఉన్న బిసిల డిమాండ్లపై చర్చించి వినతిపత్రం అందజేశారు. అనంతరం కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనాభా దామాషా ప్రకారం బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, త్వరలో చేపట్టబోయే జన గణనగణనలో బిసిల కులగణన చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

అంతేకాకుండా కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు, జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా బిసి కులవృత్తులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రధానిని కోరామన్నారు. 75ఏళ్లుగా దేశంలోని 56శాతం గల బిసిలకు విద్యా,ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాల్లో సమాన వాటా ఇవ్వకుండా అన్ని రాజకీయపార్టీలు అన్యాయం చేస్తు న్నాయని రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం ప్రధానమంత్రి హోదాలో మోడీ జోక్యం చేసుకుని దేశంలోని బిసిలందరికీ న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రధాని స్పందిస్తూ బిసిలడిమాండ్లు న్యాయ మైనవని దశలవారిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. మోదీని కలిసిన వారిలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ,లాల్ కృష్ణ, డా.మారేష్, డా.పద్మలత, రమేష్ తదితరులు ఉన్నారు.

### బియ్యం ఎగుమతుల నిషేధాన్ని పునఃపరిశీలించాలి

రైస్ ఎక్స్‌పోర్టర్ల అసోసియేషన్

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:సన్నబియ్యం ఎగుమతులపై విధించిన నిషేధాన్ని పున:పరిశీలించాలని భారతీయ బాస్మతీయేతర బియ్యం ఎగుమతిదారుల సంస్థ రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను అసోసియేషన్ ప్రతినిధి బృందం కలిసి ఒక వినతిపత్రం సమర్పించింది.

ఎగుమతిదారులలో చాలా మంది కొనుగోలుదారుల నుండి లెటర్ ఆఫ్ క్రెడిట్ కలిగి ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా ఒప్పంద బాధ్యతలను గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. బియ్యం ఎగుమతులపై నిషేధం సోనా మసూరి రవాణాను పెద్ద ఎత్తున ప్రభావితం చేసిందని తెలిపింది. బియ్యం ఎగుమతి పరిమాణాన్ని సంవత్సరానికి ఒక మిలియన్ టన్నులకు పరిమితం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఇదే సమయంలో సోనా మసూరి బియ్యం కనీస ఎగుమతి ధరను నిర్ణయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది.

### ఉద్యోగం రాలేదని బిటెక్ విద్యార్థి ఆత్మహత్య



రాఘవేందర్ (ఫైల్)

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 3, ప్రభాతవార్త: బీటెక్ చదివిన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. బీటెక్ కోర్సు పూర్తి చేసి ఏడాది గడిచినా ఉద్యోగం సంపాదించలేక పోయానన్న బాధతో ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన రాములు కుమారుడు సూర్య రాఘవేందర్(23) గత ఏడాది బిటెక్ కోర్సు పూర్తి చేసిన తర్వాత సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఏడాది దాటినా కూడా ఉద్యోగం రాకఎపోవడంతో మూడు సంవత్సరాలుగా చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వీధిలోని తన తమ్ముడు బాలకృష్ణతో కలిసి ఉంటున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో రాఘవేందర్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఉద్యోగం సాధించలేకపోయాన్న తీవ్ర మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ నాగరాజు కేసును దర్యాప్తు జరుపుతున్నారు.

## ముఖ్యమంత్రి ముందస్తు ప్రణాళికతో

# నిండిన నీటి వనరులు

- శాసనమండలిలో

ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి ముందస్తు ప్రణాళిక కారణంగా రిజర్వాయర్లలోని నీటిని క్రమపద్ధతిలో చెరువులకు పంప్ చేయబడినాయని ఎమ్మెల్సీ కవిత శాసనమండలిలో అన్నారు. దీని మూలంగా 23,328 చెరువులను 42 రిజర్వాయర్లను నింపడానికి వీలు కలిపించబడిందని ఆమెచెప్పారు.

మిషన్ కాకతీయ కారణంగా చెరువు కట్టలు బలంగా వుండటంతో ఎంత వరదనైనా తట్టుకొని నిలబడ్డాయని కవిత వదరపై సాగిన స్వల్పకాల చర్చలో పాల్గొని అన్నారు. శాసనమండలి వైస్‌చైర్మన్ బండ ప్రకాశ్ మాట్లాడుతూ కుంభవృష్టితో మెరుపువేగంగా తలెత్తిన వరదల భారీ నష్టం జరగకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయ కత్వంలో ప్రజాప్రతినిధులు అధికారగణం క్షేత్ర స్థాయిలో పకడ్బందిగా పనిచేసిందని చెప్పారు. తక్కళ్ళపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ వాగులు ఉప నదులపై చెక్ డ్యాంలు కట్టడంతో నీటిప్రవాహ వేగం తగ్గి వరద నష్టాలు పెద్దమొత్తంలో జరుగలేదని ఆయన అన్నారు. మజ్లీస్ ఎమ్మెల్సీ బేగ్ మాట్లాడుతూ మీరాలా ఆలం చెరువు ఔట్‌లెట్ పెద్దగచేయాలని ఎస్ఎన్‌డిపి పనులు బహద్దూర్‌పురా, రహమత్‌నగర్ కిసాన్‌బాగ్ నుంచి మూసిలోకి తీసుకొని పోవాలని కోరారు.

తాత మధు మాట్లాడుతూ కెసిఆర్ సూచనలతో పనిచేయడం వల్ల మెరుపు వరదల్లో కూడా నష్టం తక్కువగా జరిగిందని చెప్పారు. పల్లరాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత రబీ సీజన్‌లో సంభవించిన అకాల వర్షం పంటనష్ట పరి హారం జాప్యం జరగడానికి కారణం కౌలురైతుల ఎన్యుమరేషన్ చేయడం జరుగుతుందని అది తేలితే కౌలు రైతుకు కూడా లాభం జరుగుతుందని జీవన్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు.


NMDC Limited
(A Government of India Enterprise)
Khanij Bhavan, 10-3-311/A, Castle Hills, Masab Tank, Hyderabad – 500 028.
Corporate Identity Number (CIN) : L13100TG1958GOI001674

CONVENING OF 65th ANNUAL GENERAL MEETING THROUGH VC/OAVM

NOTICE is hereby given that the 65th Annual General Meeting (AGM) of the members of the Company will be held on **Thursday, 7th September, 2023 at 11.30 A.M.** through Video Conferencing ("VC")/Other Audio Visual Means ("OAVM") without physical presence of members at a common venue, in compliance with applicable provisions of the Companies Act, 2013, Rules made thereunder and SEBI (Listing Obligations & Disclosure Requirements) Regulations, 2015 read with all applicable circulars issued by Ministry of Corporate Affairs (MCA) and SEBI, from time to time, to transact the businesses set out in the Notice of the said AGM.

Members may note that in compliance with the aforementioned circulars, the Notice of 65th AGM and Annual Report for the financial year 2022-23 will be sent only by email to all the members of the Company whose email addresses are registered with the Company's Registrar and Transfer Agent ("RTA")/ Depository Participant(s). Further, the said documents will also be made available on the company's website i.e. www.nmdc.co.in and website of the Stock Exchanges i.e. www.nseindia.com and www.bseindia.com.

The detailed instructions for attending the AGM, remote e-voting for shareholders holding shares in dematerialized mode, physical mode and for those whose email IDs are not registered, will be provided in the Notice of AGM in due course. Shareholders will have an opportunity to join and participate in the 65th AGM through VC/OAVM facility only and cast their vote on the items of business as set forth in the Notice of AGM through remote e-voting prior to AGM and through electronic voting system during the AGM.

Members holding shares in physical mode and who have not registered/updated their e-mail IDs/mobile number/bank details for receiving dividends, are requested to update the same by sending an email at info@aarthiconsultants.com with a signed letter mentioning folio no., name of shareholder(s), address, mobile no., bank details, scanned copy of share certificate (front and back), self-attested copy of PAN and address proof etc. Further, Members who are holding shares in demat mode and have not registered/updated their e-Mail ID/mobile numbers/bank details are requested to update the same with their respective Depository Participant.

For the NMDC Limited

Place: New Delhi
Date: 03.08.2023

**A S Pardha Saradhi**
**Executive Director &**
**Company Secretary**

వార్త


కాలాన్ని అందంగా వృధా చేసే పద్ధతినే లేఖలు రాయడం అంటారు.

-జాన్‌యార్లే

# 'దోమ'ను గెలవలేమా?


ఏ వరిగోల వారి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే మరొక పక్క వ్యూహాలు, ప్రతివ్యూహాలు, విమర్శలు, ప్రతివిమర్శలతో రాజకీయ పార్టీలనేతలు మునిగి తేలుతున్నారు. దేశంలో సీజనల్ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతో పాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్నిరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేస్తున్నాయి. ఈ విషజ్వరాల బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా లక్షలాది మందిఆస్పత్రుల పాలవుతున్నారు. దేశంలో ప్రజారోగ్యం పరిస్థితి ఇంత తీవ్రంగాఉంటే దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో దీని గూర్చి కనీసం ప్రస్తావన రాకపోవడం దురదృష్టకరం. ప్రజల పరిస్థితిని పట్టించుకునేతీరిక, ఓపిక ఉన్నట్లు కన్పించడం లేదు. ఈ వ్యాధులే కాదు కేన్సర్, ఎయిడ్స్‌వంటి ప్రాణాంతక వ్యాధులు కూడాప్రబలిపోతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అని లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడుఎప్పుడూ తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులుప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నో కొత్తకొత్తమందులు కనుగొంటూ సరికొత్తచికిత్స విధానాన్ని చేపడుతున్నట్లు చెప్పుకుంటున్నా మానవుని మేధాశక్తిని సవాల్ చేసి ఎప్పటికప్పుడు కొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. ఈ యేడాది ప్రకృతి పగబట్టినట్టు వ్యవహరిస్తున్నది. అయితేఅతివృష్టి లేకుంటే అనావృష్టిగా ఉంది. ఇటీవల తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలు కుంభవృష్టి కారణంగా వరదలతో అతలాకుతలం అయ్యాయి. గోదావరి తెలుగురాష్ట్రాల్లో సృష్టించిన బీభత్సం అంతాఇంతాకాదు. ఇంకా ఆయాగ్రామాల ప్రజలు వరద ముంపు నుంచి బయటపడలేకపోతున్నారు. ఇప్పుడు వరదలు తగ్గుముఖం పట్టినా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల ప్రబలే రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారంలో ఉన్న నేతలు ఎంతగా చెప్తున్నా క్షేత్రస్థాయిలో పట్టించుకునేవారే లేరు. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతిఅలావుంచినా మధ్యతరగతి, ముఖ్యంగా రెక్కాడితేకానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించేవారి పరిస్థితి దారుణంగా ఉంది. కొత్త కొత్త వ్యాధులు వారిని గడగడలాడిస్తున్నాయి. ఈ సంవత్సరం ఆరంభానికి తెలంగాణ రాష్ట్రంలో కలుషితనీరు, దోమల వ్యాప్తి కారణంగా ఇప్పటివరకు దాదాపు లక్ష మందికిపైగా వాంతులు, విరోచనాలతో (గ్యాస్ట్రోఎంటర్‌ట్రైటెస్ట్) ఆస్పత్రుల పాలైనట్లు ప్రభుత్వ రికార్డులే వెల్లడిస్తున్నాయి. మరోవైపు చాపకింద నీరులా టైఫాయిడ్ విస్తరిస్తున్నది. ఇక డెంగ్యూ కేసులు గతంలో కంటే రెట్టింపుగా నమోదు అవుతున్నాయి. కొత్త నీరు వచ్చి పాతనీరు వెళ్లే క్రమంలో జలాలు కలుషితం కావడం దీనికితోడు వరదకారణంగా తాగునీటిపైప్‌లైన్‌లో లీకేజీలు ఏర్పడి కాలుష్యానికి అవకాశాలు పెరుగుతున్నాయి. నీటి అపరిశుభ్రతకూడా తోడవుతున్నది. ఇక్కడే కాదు దేశవ్యాప్తంగా కూడా వ్యాధులు పెరిగిపోతున్నాయి. ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా కొన్నివ్యాధుల పరంపర కొనసాగుతూనేఉంది. పొరుగునున్న బంగ్లాదేశ్, నేపాల్, ఫిలిప్పీన్స్, పాకిస్థాన్ తదితర దేశాల్లో డెంగ్యూ కేసులు కలవరపెడుతున్నాయి. ప్రపంచదేశాల మధ్య తగ్గిన ప్రయాణ సమయం పెరిగిన వాణిజ్యసంబంధాలతోపాటు వ్యాధులను వ్యాప్తి చేసే వైరస్‌లు అత్యంత వేగంగా దేశ సరిహద్దులు దాటుతున్నాయి. అందులోభాగంగానేడెంగ్యూ, చికెన్ గున్యా, ఎల్లోఫీవర్ వంటి వాహకజనిత వ్యాధులు ప్రపంచ దేశాలను పట్టిపీడిస్తున్నాయి. 1970కి ముందు కేవలం తొమ్మిది దేశాలకే పరిమి తమైన డెంగ్యూ చివరకు వందదేశాలకుపైగా విస్తరించింది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా తదితర దేశాల్లో దీని ప్రభావం మరీ ఎక్కువగా ఉంది. భారత్‌కు సంబంధించి 1960కి ముందు డెంగ్యూ బయటపడినా గత రెండు దశాబ్దాలుగా విజృంభించిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా సంక్రమిస్తున్న వ్యాధుల్లో డెంగ్యూ ఒకటిగా చెప్పొచ్చు. అంతేకాదు ప్రపంచాన్ని వణికిస్తున్న మొదటి పది వ్యాధుల్లో డెంగ్యూ కూడా చేరిపోయిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ గతంలోనే హెచ్చరించింది. అత్యంత వేగంగా వ్యాప్తిచెందే ఇన్‌ఫ్లుయంజా, ఎబోలా, జికా, సార్స్‌లను నియంత్రించడం అత్యంత కష్టమైనపని. మహ మ్మారిగా వ్యవహరించే స్పానిష్‌ఫ్లూ 1918లో ప్రపంచవ్యాప్తంగా ఐదుకోట్ల మందిని పొట్టన పెట్టుకున్నది. మొన్న కరోనా కూడా ఎంతటి బీభత్సాన్ని సృష్టించిందో అందరికి తెలిసిందే. డెంగ్యూజ్వరాలకు ఇప్పటికీ ఖచ్చితమైన చికిత్స లేకపోవడం ఒక సమస్యగా చెప్పొచ్చు. అయితే డెంగ్యూ విస్తరణను కొంతవరకు శ్రీలంక అడ్డుకోగలిగింది. పోలియో, మశూచి వంటి మహమ్మారులను తరిమికొట్టగల మనదేశంలో డెంగ్యూను నిలువరించడం అసాధ్యమేమీకాకపోవచ్చు. పాలకపెద్దల్లో చిత్తశుద్ధి, ప్రజాచైతన్యం, అవగాహన, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో వీటిని నిరోధించవచ్చనేది నిపుణులఅభిప్రాయం. ఈవ్యాధికి ప్రధాన కారణాలు. పారిశుధ్యం నిర్వహణ, దోమల ఉత్పత్తి స్థావరాలను గుర్తించి నిర్మూలించడం ద్వారా దీనిని విస్తరణకు అడ్డుకట్టవేయవచ్చు. అంతేకాదు ఈ దోమలపైయుద్ధం ప్రకటించి జాతీయస్థాయిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టిప్రజల్లో విస్తృతంగాతీసుకువెళ్లాలి. మంచి నీరు కలుషితంకాకుండా పంచాయతీరాజ్, పురపాలకసంస్థలు పటిష్టమైన చర్యలుచేపట్టాలి. ప్రజారోగ్యసంరక్షణబాధ్యత ప్రభుత్వంపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈయజ్ఞంలో పాలుపంచుకోవాలి.

> యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డీగాల్

> గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

## ప్రజావాక్కు



### తస్మాత్‌జాగ్రత్త

రాజకీయ ప్రవేశానికి వయోపరిమితి, ఎలాంటి విద్యార్హతలు అవసరం లేకపోవడంతో ఎవరుపడితే వారు, రాజకీయ ఓనామాలు తెలియని వారు పార్టీలు పెంటుకుంటూ ప్రజాసేవ చేస్తామంటూ బయలుదేరుతున్నారు. ప్రస్తుత పాలకులు ఏమి చేయడం లేదని, మేము అధికారంలోకి వస్తే ప్రజల కోసం కష్టపడతామని పనులను చకచకా చేసి పడేస్తామని అరచేతిలో వైకుంఠం చూపిస్తామని ఒక్క అవకాశం ఇచ్చి చూడమని అడుగుతున్నారు. అధికారంకోసం అర్రులు చాస్తున్నారు. జట్టు కడుతున్నారు, పొత్తులుపెట్టుకుంటున్నారు. పాలకులను అధికారంలో నుంచి దింపేయాలనే కక్షతప్ప మరో లక్ష్యం లేని ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

-రాశి, హైదరాబాద్

### అశ్లీలతను అరికట్టాలి

ప్రస్తుతం ఒటిటిలహవా కొనసాగుతోంది. ఒటిటిలు వచ్చాక ప్రజలు సినిమాలని సినిమా థియేటర్‌కి వెళ్లి చూడడం తగ్గించి వేసి కుటుంబ సమేతంగా ఇంట్లోనే చూడడం ప్రారంభించారు. ఒటిటిలకి సెన్సార్ కట్‌లు లేకపోవడం వల్ల తమ వ్యూవర్‌షిప్ కోసం సినిమాలని, వెబ్‌సిరీస్‌లను అశ్లీలతతో కూడిన అలాగే అసాంఘిక కార్యకలాపాలతో కూడిన కంటెంట్‌తో డైరెక్ట్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఇలాంటి వాటిని కుటుంబ సమేతంగా చూసేటప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ వచ్చాక ప్రపంచం మొత్తం అరచేతిలోకి వచ్చేసింది. ఇప్పుడు పిల్లలు, పెద్దలు అని తేడాలేకుండా ప్రతి ఒక్కరి చేతిలోకి స్మార్ట్‌ఫోన్ వచ్చేసింది. కాబట్టి ఒటిటిలని సెన్సార్ షిప్ పరిధిలోకి తెచ్చి అశ్లీలతను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-బోయ వీరస్వామి, సోగనూర్, కర్నూలు

### బోగీల సంఖ్య పెంచాలి

రైళ్లు భారత ప్రజల జీవనాడులుగా పేరు గావించినవి. మొన్నటి కరోనా లాక్‌డౌన్ ఎత్తివేసిన తరువాత క్రమక్రమంగా అన్ని రైళ్లను పునరుద్ధరించారు. కానీ ఉన్నత తర గతి ప్రజలు ప్రయాణించే ప్రీమియం రైళ్లుఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు. సాధారణ మెయిల్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లనుపూర్తిస్థాయిలో నడుపుటలేదు. ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగామార్చి సాధారణ బోగీలను తగ్గించడంతో పేదలురైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగా ఉంది.

-ఎ. వేణుమాధవ్, హైదరాబాద్

### ఫేక్‌న్యూస్‌పై చర్యలు చేపట్టాలి

దేశవ్యాప్తంగా ఈఫేక్‌న్యూస్‌లతో అనేక ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. మణిపూర్‌లో మొదలైన సంఘటనతో ఒక మతం మీద మరొక మతంవారు వారి ఇష్టంవచ్చినట్లు గూగుల్ నుండి ఫొటోస్ తీసుకొని పిచ్చి పిచ్చి రాతలు రాస్తూ దేశవ్యాప్తంగా మతకల్లోలాలు రేపేదిశగా ప్రయత్నాలుచేస్తున్నారు. ఇది దేశాన్ని పెద్దఎత్తున నష్టానికి గురి చేస్తుంది. ఈ ఫేక్‌న్యూస్ చేసేవారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం. అలాగే అది నిజమో అబద్ధమో తెలియకుండానే దేశవ్యాప్తంగా దాన్ని షేర్ చేయడం వల్ల వివిధ మతాలు ఘర్షణలకు సిద్ధమవుతున్నాయి. జ్ఞానవంతులు తమకు షేర్ చేయబడిన విషయాన్ని పూర్తిస్థాయిలో వాస్తవాలు తెలుసుకొని ఇతరులకు పంపించడం మంచిది. లౌకిక దేశాన్ని కాపాడవలసిన బాధ్యత దేశ పౌరులమీద ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

-ముక్కపల్లిసాగర్, సిద్ధిపేటజిల్లా

### భూ వివాదాలు అరికట్టాలి

రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో పేదలకు పంచిన ఇండ్ల స్థలాల వివరాలు స్థానిక తహసిల్దార్ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచాలి. ఇండ్ల స్థలాల విషయంలో కాలనీలలో భూమి కబ్జాలు జరుగుతున్నాయి. పోలీసు స్టేషన్‌వరకు సమస్యలు వెళ్తున్నాయి. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టా వివరాలు విస్తీర్ణం కొనుగోలు అమ్మకం దారుల వివరాలు సరి చేయాలి. భూమి వివాదాలు చాలా పెద్దఎత్తున జరుగుతున్నాయి. కనుక ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.

-రాపాక రవీందర్, జనగాం

### ఆస్పత్రుల్లో శుభ్రతకు పెద్దపీటవేయాలి

రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద, బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-బి. మాధు, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షమెప్పుడు?

*మళ్లీ వరదలొస్తే ప్రమాదం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు గత సంవత్సరమే పలు ప్రతిపాదనలు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ.225కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ స్కీముకు ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహకారం లభించింది. ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే రూ.225 కోట్లు మంజూరవుతాయి. ప్రధాన కాలువ పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడంవల్ల వరద నీరు వేగంగా కిందికి వెళ్తుంది. దీంతోపాటు డిస్ట్రిబ్యూటరీలు, కాలువల లైనింగ్ పనులు కూడా చేపట్టనున్నారు. సదరు ప్రతిపాదనలకు పరిపాలనా మంజూరు లభించినా, టెక్నికల్ సాంక్షన్ రావాల్సి ఉంది. అది మంజూరైతే తప్ప మరో మార్గం లేదు.*

**ఎస్. రామ కిష్టయ్య**

భారీ వరద నీరు తట్టుకునేలా, వరద తాకిడి నుండి కడెం ప్రాజెక్టును కాపాడుకునేలా శాశ్వత పరిష్కారం కోసం చేసిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అయ్యాయి. ఇటీవల ఇంజినీర్ ఇన్‌చీఫ్ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, స్టేట్ డ్యాంసేఫ్టీ ఆఫీసర్లు ప్రాజెక్టును సందర్శించి ఆధునికీకరణకు సంబంధించి చేసిన సూచనలు ఆచరణకు దూరంగా ఉన్నాయి. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ. 225 కోట్లతో చేసిన 36 ప్రతిపాదనలకు ఆమోదం లభించి, నిధులు మంజూరై కార్యాచరణ ప్రణాళిక అమలైతే, కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షం లభించనుంది. ఆదిలాబాద్ జిల్లాలోని 25వేల హెక్టార్ల వ్యవసాయ భూమికి నీరందించే లక్ష్యంతో అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ప్రస్తుత విభక్త నిర్మల్ జిల్లాలో గోదావరి నది ఉపనది అయిన కడెం, గోదావరి నదిలో కలిసే ప్రదేశంలో నిర్మల్ పట్టణం నుండి 40 కి.మీ దూరంలో పెద్దూరు గ్రామం వద్ద కడెం ప్రాజెక్టు నిర్మించారు. 1944లో నిజాం ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు తయారు చేయగా 1949 నుంచి 1952 మధ్యకాలంలో ప్రాజెక్టు నిర్మితమైంది. ఆ ప్రాంత నాయకుడు కడెం నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టుగా అధికారికంగా నామాంకితమయింది. ఆదిలాబాద్ జిల్లా బోర్డు సమీపంలోని పొచ్చెర, ఇచ్చోడ వద్ద ఉన్న కుంటాల జలపాతం వరద నీరు ప్రాజెక్టులోకి చేరడంతోనే మొదలవుతోంది. కడెం ప్రాజెక్టు మొదట 5.5 టిఎంసిల సామర్థ్యంతో కొన్ని గేట్లు 2.50 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జి కెపాసిటీతో నిర్మించారు. ఇది ఎడమ, కుడి కాలువల ద్వారా అనేక మండలాలకు నీరును అందిస్తుంది. ఎడమ కాలువ ద్వారా పెద్ద బెల్లాల్, చిన్న బెల్లాల్, చిట్యాల్, కొండుకూర్, కన్నాపూర్, మోరిగూడెం, పాత కొండుకూర్, ఉప్పరగూడెం, చిన్నాశిబిరం, పెర్కపల్లి, కడెం మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. కుడికాలువ ద్వారా జన్నారం, దండేపల్లి, తాళ్లపల్లి, మ్యాదార్‌పేట్, లక్సెట్టిపేట మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. 1984లో శ్రీరాంసాగర్ నార్తు కెనల్ సరస్వతీ కాలువ నుండి కడెం ప్రాజెక్టుకు లింకు చేశారు. దీంతో మొత్తం 68వేల ఎకరాల ఆయకట్టుకు కడెం ప్రాజెక్టు నుండి నీరు అందుతుంది. కడెం ప్రాజెక్టు దిగువన ఐదారు కిలోమీటర్ల దూరంలో కడెం నది గోదావరిలో కలుస్తుంది. అలా ప్రస్తుతం ఈ డ్యామ్ 68వేల హెక్టార్ల వ్యవసాయానికి సాగునీటి అవసరాలను తీరుస్తుంది. 1958 ఆగస్టు 30, 31న వచ్చిన వరదకు ప్రాజెక్టు కొట్టుకుపోయింది. 5.19 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి ఉంటుందని అప్పటి అధికారులు అంచనా వేశారు. తర్వాత ప్రాజెక్టు ఎత్తును 1.20 మీటర్ల



పాతవి, కొత్తవి కలిపి 18 గేట్ల 3.28 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్ కెపాసిటీతో ప్రాజెక్టును 1959 నాటికి పునర్నిర్మాణం చేశారు. మళ్లీ 1995లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వరద తాకిడికి కడెం ప్రాజెక్టు రెండు గేట్లు కొట్టుకుపోయాయి. పొచ్చెర, కుంటాల, బజార్ హత్నూర్ ప్రాంతాల్లో గుట్టలపై నుండి వచ్చే వరద నీరు చేరుతుండటం, ఇసుక మేటలు వేస్తున్న కారణంగా యేటా మామూలు రుతుపవన వర్షాలకే ప్రాజెక్టు నిండుకుండగా మారుతున్నది. ప్రస్తుతం కడెం ప్రాజెక్టు గరిష్ట ఎత్తు700 అడుగులు కాగా, గతంలో గరిష్టంగా 2.90 లక్షల క్యూసెక్కుల వరద రాగా, గత యేడు కురిసిన భారీ వర్షాలకు ఒకేసారి ఐదు లక్షల క్యూసెక్కుల పైన వచ్చిన కారణంగా అధికమైన నీరు గేట్ల పైనుండి పడిన నేపథ్యంలో అధికారులు చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టు ఎడమ కాలువకు గండిపడటంతో భారీగా వరద నీరుబయటకు వెళ్లిపోయి ఊపిరి పీల్చుకునేలా చేసింది. మొత్తం ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 7.6 టిఎంసిలు కాగా, మొత్తం గేట్లు కిందికి దిగని కారణంగా 40 టిఎంసిలకుపైగా వరద నీరు గోదావరి పాలైంది. ప్రాజెక్టు రెండో గేటు, మూడో గేటుకు సంబంధించి కౌంటర్వేటర్లు వరద ఉధృతికి పూర్తిగా దెబ్బతిన్నాయి. వరదనీటిలో మునిగి తొమ్మిది జర్మనీ గేట్లకు నష్టం కలిగింది. ఏడు స్వదేశీ గేట్లు చెడిపోయాయి. దాదాపు రూ.ఏడు కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. ఇక ఈ యేడు కూడా అదే పరిస్థితి పునరావృతమై, 2,3,6,8 మొత్తం నాలుగు గేట్లు తెరుచుకొక, 14గేట్ల ద్వారా కాకుండా మిగిలిన వరద నీరు ఓవర్‌ఫ్లో అయింది. ఇన్‌ఫ్లో తగ్గి ప్రమాదం నుండి గట్టెక్కడం జరిగింది. స్వప్న ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గేట్ల ఎత్తివేత, ఆపరేషన్ పనులు చేపట్టారు. క్రేన్‌ఫుల్ లిఫ్ట్, మాన్యువల్ లేబర్ సాయంతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టారు. అయితే జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రాజెక్టు గేట్ల పరిస్థితిని ప్రత్యేక నిపుణుల బృందం పరిశీలించింది. డ్యాంసేఫ్టీ రివ్యూ ప్యానెల్, స్టేట్ డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ సంబంధిత 24 మంది నిపుణులు కడెం ప్రాజెక్టు సందర్శన గావించి పరిస్థితిని పరిశీలించారు. రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. మళ్లీ వరదలొస్తే ప్రమాదం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు గత సంవత్సరమే పలు ప్రతిపాదనలు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ.225కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ స్కీముకు ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహకారం లభించింది. ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే రూ.225 కోట్లు మంజూరవుతాయి. ప్రధాన కాలువ పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడం వల్ల వరద నీరు వేగంగా కిందికి వెళ్తుంది. దీంతోపాటు డిస్ట్రిబ్యూటరీలు, కాలువల లైనింగ్ పనులు కూడా చేపట్టనున్నారు. సదరు ప్రతిపాదనలకు పరిపాలనా మంజూరు లభించినా, టెక్నికల్ సాంక్షన్ రావాల్సి ఉంది. అది మంజూరైతే తప్ప మరో మార్గం లేదు. ●

# ఈ సమావేశాల్లోనైనా బిసిలకు న్యాయం జరిగేనా?

**నేదునూరి కనకయ్య**

దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలైనప్పటికీ జనాభాలో 50శాతం ఉన్న బిసిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకపోవడం వల్ల బిసిలకు సామాజిక ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం అందని ద్రాక్షే అయింది. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు బిసిలకు స్వల్పకాలిక పథకాలు ప్రకటించి ఆశించిన మేరకు నిధులు కేటాయించక ఆశల పల్లకిలోకి తోసి అయోమయ విషవలయంలోకి నెట్టివేసే సంస్కృతి రాజ్యమేలుతుంది. సంతుష్టీకరణ జమిక్కులని ప్రదర్శించి మభ్యపెట్టే వాగ్దానాలతో ఓటు బ్యాంకుగా వాడుకునే సంస్కృతి నెలకొన్నది. రాజకీయపార్టీలు ఎన్నికలప్పుడే బిసి జపం చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో చట్టసభల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు కేటాయింపులో బిసిలపట్ల వివక్ష పాటించడంవల్ల ఎంబిసిలు కులవృత్తిదారులు చట్టసభల్లో ప్రవేశించలేదు. ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు బిసి సాధికారితపై ఇచ్చిన మాటలు నీటి మూటలైనాయి. సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభఅసెంబ్లీ అభ్యర్థులుగా బిసిలకు టికెట్లు నిరాకరించడంపాలక పార్టీ ప్రతిపక్ష పార్టీల రాజకీయ విధానమైంది. గెలుపు గుర్రాల పేరున జాతీయ, ప్రాంతీయ, ఉపప్రాంతీయ పార్టీలు ధనస్వాములకు, స్కాం వీరులకు, మాఫియా డాన్‌లకు, రియల్ వ్యాపారులకు, పెట్టుబడిదారులకు, వ్యాపార వాణిజ్యవేత్తలకు, కార్పొరేట్ వేత్తలకు, నేరచరితులకు టికెట్ల కేటాయింపులలో పోటీపడడంవల్ల రాజకీయ రంగం అవినీతిమయమైంది. రాజకీయాల్లో బిసిలు అంటరాని వారుగా పరిగణించే ధోరణులు ప్రబలడం పట్ల సామాజిక ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించడానికి ధనప్రభావం అగ్రవర్ణకుల ప్రభావం గీటు రాయికావడం గమనార్హం. దేశ జనాభాలో 10 శాతానికి కంటే తక్కువ ఉన్న అగ్రకులాలవారు చట్టసభల్లో ప్రవేశించి రాజ్యాధికారం చెలాయిస్తున్నారు. జనాభాలో దాదాపు 56 శాతం ఉన్న బిసిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు. కనీస వసతులు లేక దారిద్ర్యరేఖ కింద జీవిస్తున్నారు. విద్య, వైద్యసౌకర్యాలు అవస్థాపన సౌకర్యాలు అందుబాటులోలేక పేదరికం, నిరుద్యోగం నిరక్షరాస్యత అల్పపౌష్టికాహారం, అనారోగ్య సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రజాస్వామ్యదేశంలో అన్ని కులాల వారికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజాస్వామిక ప్రాతినిధ్య వాటా కల్పించాలి. దేశంలో స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం సమాన అవకాశాలు అందరికీ కలిపించినప్పుడే సామాజిక న్యాయం సామాజిక సమానత్వం, సమైక్యత సమగ్రత ఆర్థిక సమానత్వం, సౌభ్రాతృత్వం శాంతి నెలకొంటుంది. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు, బిసిల ప్రాతినిధ్యం, దేశంలో బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, రాజకీయ హక్కుల భద్రత కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ప్రకారం 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత్‌లో రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని వెల్లడించింది. కేంద్ర మంత్రి వర్గంలో, రాష్ట్ర మంత్రివర్గంలో, లోక్‌సభ రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీ కౌన్సెలింగ్‌లో బిసిల ప్రాతినిధ్యంపై జరిగిన సర్వేలో ఆసక్తికరమైన అంశాలు వెలువడ్డాయి. దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం 14 శాతం మించకపోవడంవల్ల బిసిల సంక్షేమం అభివృద్ధి ఆశించిన మేరకు జరగలేదు. 75యేళ్ల ప్రజాస్వామ్య గణతంత్ర భారత్‌లో రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక, ఆర్థిక, రాజకీయ పంపిణీ న్యాయం, బిసిలకు జరగలేదు. ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అన్ని రంగాల్లో బిసిలకు అన్యాయం జరగడం శోచనీయం. బిసిలు అన్నిరంగాల్లో నిర్లక్ష్యం రాజ్యాంగంలో చట్టసభలకు ఎస్సీ, ఎస్టీలకు సీట్ల రిజర్వేషన్స్ ప్రవేశపెట్టి దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు చట్టసభల్లో సీట్లు రిజర్వేషన్స్‌ప్రవేశపెట్టక అణచివేశారు. దేశంలో ఉద్యోగ రంగంలో బిసిల వాటా తొమ్మిది శాతం. పారిశ్రామిక రంగంలో బిసిల వాటా ఒక శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల్లో బిసిల వాటా ఐదు శాతం దాటలేదు. ప్రపంచంలో అనేక దేశాల ప్రభుత్వాలు పీడిత తాడిత దళిత ఉపేక్షిత వర్గాలను సామాజిక ఆర్థిక రాజకీయ వైద్యవిద్య రంగాల్లో సమగ్రవికాసం కోసం కృషిచేస్తూ ఉంటే మనదేశంలో పీడిత కులాలను అణచివేయాలని చూడడం రాజ్యాధికారానికి దూరంగా ఉండడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన అందరికీ విద్య అందరికీ వైద్యం, అందరికీ ఉపాధి అనేది అందని ద్రాక్షగా మారింది. బిసి సాధికారిత అధ్యయన కమిటీ కేంద్ర ప్రభుత్వం 75 ఏళ్లస్వాతంత్ర కాలంలో దేశ జనాభాలో 56 శాతం ఉన్న బిసిల సామాజిక ఆర్థిక, రాజకీయ, విద్యవైద్య రంగాలలో శాస్త్రసాంకేతిక వ్యాపార వాణిజ్య ఉద్యోగ రంగాల్లో సాధించిన ప్రగతి పురోగతి మీద అన్నిరంగాల్లో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యల మీద, బిసిల అభివృద్ధి సంక్షేమం కొరకు అమలైన చట్టాల ఫలితాల పట్ల సామాజిక వేత్తలు, ఆర్థికవేత్తలు పాలనావేత్తలు న్యాయనిపుణులతో అధ్యయన కమిటీ వేసి బిసిల సాధికారిత పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి. బిసిల జనాభా గణన కులాలవారీగా జనాభా గణనచేసే కులాల వారిగా పథకాలు రూపొందించాలి. బిసిలకు సబ్‌ప్లాన్ అమలు చేయాలి. బిసిల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలి. లోక్‌సభ రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీ కౌన్సెలింగ్‌ల్లో బిసిలకు సీట్లు రిజర్వు చేస్తూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి. 75 ఏళ్లలో చట్టసభల్లోకి ప్రవేశించని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం కలిపించాలి. జనాభాలో బిసిల వాటా ఎంతో రాజ్యాధికారంలో అంతే వాటా ఇవ్వాలి. బిసిలకు రాజ్యాంగం ప్రాథమిక హక్కులు రాజకీయ హక్కులు ఎన్నిక విధానం, రిజర్వేషన్స్ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటు, కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాస్థానిక సంస్థల పరిపాలన విధానాల మీద నిపుణుల చేత శిక్షణా తరగతులు నిర్వహించి రాజ్యాంగంపట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. కేంద్రప్రభుత్వం జనాభాలో 56 శాతం ఉన్న బిసిలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. 56 శాతం జనాభా ఉన్న బిసిలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కలిపించడానికి రాజ్యాంగాన్ని సవరించాలి. పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి బిసిల రాజ్యాధికార సాధనకు ఉపక్రమించాలి. బిసిల అభివృద్ధే దేశాభివృద్ధి దిశగా ప్రభుత్వం కార్యాచరణతో సంక్షేమ భారత్ నిర్మాణానికి సమాయత్తం కావాలని ఆశిద్దాం. ●

# అంతర్జాతీయ శాంతి కోసం పాటుపడాలి!

**కనుమ ఎల్లారెడ్డి**

ఉత్తర కొరియా గతంలో ఇది రష్యా ప్రాపకంలో ఉండేది. 1948 సెప్టెంబర్ 9, కమ్యూనిస్టు దేశంగా మారింది. రాజధాని ప్యాంగాంగ్. భాష కొరియా, ఖనిజాలు, లోహ ఉత్పత్తులు ప్రధాన ఎగుమతులు. దక్షిణ కొరియా ఆగస్టు 15న గణతంత్ర రాజ్యం అయింది. రాజధాని సియోల్. వ్యవసాయం ప్రధాన వృత్తి. వరి వారి ముఖ్యపంట. ఈ రెండు దేశాలు ఆసియా ఖండంలోనివే. తూర్పు ఆసియాలో రెండు దేశాలు ఉన్నా ఇప్పటికీ వైరుధ్యాలు ఉన్నాయి. ఒక దేశం అంటే మరో దేశానికి పడదు. దక్షిణ కొరియా కంటే ఉత్తర కొరియా బలమైనది. అందు నిమిత్తమే దక్షిణ కొరియాను బెదిరిస్తూ ఉంటుంది. దక్షిణ కొరియాకు అగ్రరాజ్యం ఊతం. ఉత్తర కొరియాకు చైనా సహాయం. ఇప్పుడిప్పుడే చైనా మూలంగా రష్యా కూడా సహకారం అందిస్తోంది. 1950-1953 మధ్యకాలంలో రెండు దేశాల మధ్య యుద్ధం జరిగింది. ఇటీవల చైనా ప్రతినిధుల బృందం ఉత్తరకొరియాలో జరిగిన కొరియా యుద్ధం ముగింపు ఉత్సవాలలో పాల్గొంది. ఆ యుద్ధంలో విజయం ఉత్తర కొరియాను వరించింది. అది చూసుకుని ఉత్తర కొరియా మురిసిపోతోంది. తమదే బలమైన దేశమని దాని ఉద్దేశం. చైనాతో సహకారాన్ని కోరుకుంటున్నట్లు చైనా, ఉత్తర కొరియా వినూత్నమైన ఒరవడికి శ్రీకారం చుట్టాయని ఉత్తర కొరియా పేర్కొంది. ఉత్తర కొరియాకు విచ్చేసిన చైనా ప్రతినిధులకు కిమ్‌జాంగ్ ఉన్ గణమైన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మసలుకొని, రెండు దేశాలు దగ్గర కావడాన్ని మరింత మిత్రత్వంతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా చైనా, కొరియా ప్రతినిధులు నిర్ణయించారు. మంచి సయోధ్య ఇరువురం పంచుకుందామని, అంతర్జాతీయంగా ఉన్న క్లిష్ట పరిస్థితులు (రష్యా, ఉక్రెయిన్ యుద్ధం) కలిసి ఎదుర్కోవాలని ప్రతినబూనాయి. ఇదంతా బాగానే ఉంది. కానీ రెండు దేశాలు ఎందులోనూ తగ్గవు. సహకారం మామూలే. అయితే విశ్వంలో సూపర్ పవర్‌గా ఉండాలని రెండు దేశాలు తలపోస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులలో ఉత్తరకొరియా, దక్షిణ కొరియాను భయభ్రాంతులకు గురి చేస్తూ క్షిపణుల ప్రయోగం, బాంబులతో ప్రయోగం చేస్తూ ఆందోళన సృష్టిస్తోంది. అయినా దక్షిణ కొరియా వెరవలేదు. అగ్రదేశం దక్షిణ కొరియాకు ప్రధాన అండ. అందు నిమిత్తమే ఉత్తర కొరియా ఏమి పాలుపోక చైనా పంచన చేరి మా మధ్యసహకారం ఒక కొత్త శిఖరాలకు చేరుతుందని ప్రకటించింది. ఉత్తర కొరియా ఎన్ని కుతంత్రాలు పన్నినా దక్షిణ కొరియాను ఏమి చేయలేదు. ఆ దేశంపై బాంబులు ప్రయోగించడం, గగన తలంపై విహరించడం, ఆ దేశానికి ఒకింత భయాన్ని సృష్టించగలదు. అంతకు మించి ఏమి చేయలేదు. అమెరికా అండ ఉన్నంతవరకు ఉత్తర కొరియా, దక్షిణ కొరియాను



నిలువరించలేదు. ఆసియాలోనే ఈ రెండు దేశాలు ఉన్నా దక్షిణ కొరియా పట్ల, ఉత్తర కొరియా సయోధ్య చూపించాల్సిందిపోయి యుద్ధ వాతావరణాన్ని సృష్టించింది. దక్షిణ కొరియా సహజంగా సౌమ్య దేశం. ఎటువంటి అపకారం ఆ దేశం నుంచి రాదు. పౌరులు కూడా భక్తిభావంతో ఉంటారు. అదే ఆ దేశానికి శ్రీరామ రక్షగా నిలుస్తోంది. ప్రజల వృత్తి ప్రధానంగా వ్యవసాయం. వరి బాగా పండుతుంది. వరి ద్వారా గణనీయ అభివృద్ధి దక్షిణ కొరియా సాధించింది. అదే ఉత్తరకొరియాకు మంట. అందుకనే దక్షిణ కొరియాతో ఎప్పుడూ యుద్ధ వాతావరణం సృష్టిస్తూ ఉంటుంది. చైనా, ఉత్తర కొరియా స్నేహం ఎప్పుడు ఊడుతుందో చెప్పలేం. రెండు దేశాలు కలవడం వెనుక అగ్రరాజ్యాన్ని నిలువరించాలనే. అందునిమిత్తమే చైనా, రష్యాతో కూడా సయోధ్య నెరపింది. ఉత్తర కొరియా కూడా చైనా, రష్యా స్నేహాన్ని స్వాగతించింది. ఈ మూడు దేశాలు కూడబలుకున్న అమెరికాను నిలువరించలేవు. అమెరికా బలం సాటిలేనిది. ఇప్పటికీ యుద్ధంలో ఉక్రెయిన్, రష్యాతో పోరాడుతూ ఉందంటే అది అగ్రరాజ్య సహాయమే. ఈ విషయం అందరికీ, అన్ని దేశాలకు తెలుసు. ఇక్కడ ఉత్తరకొరియా, ఒక్కటే తెలుసుకోవాలి. సమయానుకూలంగా వచ్చే స్నేహాలు ఎంతోకాలం నిలబడవు. అమెరికాతో దౌత్యం వహించి రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలి. రష్యా కూడా పెద్ద మనసు చేసుకుని అమెరికాలో పర్యటించి, యుద్ధం ముగియాలని, శాంతి వీచికలు పూయించడానికి మేము సిద్ధం అని చెప్పాలి. కాని రష్యా ఆ పని చేయదు. రష్యా అడిగితే అమెరికా యుద్ధం ఆపాలనే యోచనలో ఉంది. అమెరికాతో ఎలాగు పొసగదు. కాబట్టి రష్యా, చైనాతో సంబంధాలు నెరపుతోంది. చైనా ఒక్క రష్యాతోనే కాకుండా ఉత్తర కొరియాతో కూడా స్నేహబంధం పటిష్టం చేసుకుంటోంది. ఉత్తర కొరియా ఎన్ని క్షిపణులు, బాంబులు దక్షిణ కొరియాపై ప్రయోగించినా అవి అన్నీ నిరూపయోగమే. ఇప్పుడు విశ్వంలో ఉద్రిక్తతలు కాదు, శాంతి కావాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎవరైతే నిలుపుదల చేస్తారో వారే విశ్వంలో హీరోలు. భారత్ ఎప్పుడూ శాంతిపక్షమే. ప్రస్తుతం చైనా, ఉత్తర కొరియా, భారత్, అమెరికా దేశాలే యుద్ధాన్ని ఆపగలవు. చైనా, ఉత్తర కొరియాల కుటిల నీతులు భారత్‌కు బాగా తెలుసు. అందుకనే ఈ దేశాల మధ్య ఉండాలంటే అమెరికానే ఉండాల్సిందే. మరి ఉత్తర కొరియా, చైనాల స్నేహం ఎంతకాలం నిలుస్తుందో చెప్ప లేం. చైనా తమ పబ్బం గడుపుకోవడానికి ఉత్తర కొరియాను మంచి చేసుకుందామనేది నగ్నసత్యం. ఏదిఏమైనా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలు దేశాల మధ్య సఖ్యత చూపాలి. దేశాల మధ్య చిత్తశుద్ధి ఉండాలి. నాయకులు ప్రజా సంక్షేమము పాటించాలి. పౌరులు బాగుంటే దేశాలు బాగుంటాయి. దేశాలు పోరాటాలు చేస్తే పౌరులు విసిగించుకుంటారు. ఆయా దేశాలపట్ల గౌరవం పోతుంది. కనుక దేశాలు శాంతిబాట పట్టాలి. శాంతినే కోరుకోవాలి. యుద్ధాన్ని కాదు. కవ్వింపు చర్యలు విడనాడాలి. ఒక దేశాన్ని అణగద్రొక్కాలనే ప్రయత్నం చేయరాదు. ఇది విశ్వంలోని అన్ని దేశాలు గ్రహించాలి. అంతర్జాతీయ శాంతి పెంపొందించుకోవాలి. దాని కొరకు పాటుపడాలి. విశ్వం శాంతిగా ఉంటే ప్రజలు సుఖంగా ఉంటారు. ●

# పట్నాయక్‌కు మోడీఫోన్

## అవిశ్వాసం, ఢిల్లీ ఆర్డినెన్స్‌లపై బిజెపికి బిజెడి మద్దతు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు అధికారపక్షం నడుంబిగించింది. ఇప్పటివరకూ సభలో స్పష్టమైన ప్రకటన చేయలని, సమగ్రచర్చకు పట్టుబట్టిన ప్రతిపక్షం ఏ రూల్ కింద అయినా చర్చకు సిద్ధమేనని ప్రకటించడం కొంత ఊరటనిచ్చింది. అయితే మణిపూర్‌సమస్యపై నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు ప్రధానిమోదీ స్వయంగా రంగంలోకి దిగారు. ఇందులోభాగంగానే తన మిత్రపక్షంగా భావిస్తున్న బిజులజనతాదళ్ అధ్యక్షుడు ఒడిశా సీఎం నవీన్‌పట్నాయక్‌తో సంభాషించారు. అంతేకాకుండా విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై అధికారపక్షానికి మద్దతివ్వాల్సిందిగా కూడా కోరారని సమాచారం. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వానికి అవిశ్వాస తీర్మానంపరంగా సంపూర్ణ మద్దతు ఇస్తామని బిజెడి అంగీకరించింది. మోడీతో నవీన్ ఫోన్ సంభాషణలతో మొత్తం సీన్ మారిపోయిందని పరిశీలకులు పేర్కొంటున్నారు.

పట్నాయక్ తన పార్టీ సహచరులతో మాట్లాడి మూడు పంక్తులతో కూడిన విప్‌ను జారీచేయాలని ఆదేశించినట్లు సమాచారం. అవిశ్వాసానికి వ్యతిరేకంగా ప్రభుత్వానికి మద్దతుపలకాలని



పట్నాయక్ సూచించారు. అంతేకాకుండా ఢిల్లీ ఆర్డినెన్స్‌కు సైతం ఎన్డీయేకే మద్దతివ్వాలని నిర్ణయించారు. వాస్తవానికి మోడీకి, బిజెడి అధినేతకు మంచి మైత్రీబంధం ఉంది. పార్టీ రాజకీయాలకు అతీతమైన స్నేహం వారిద్దరిమధ్య ఉంది. ఇద్దరూ కూడా అభివృద్ధి కాంక్షిచే రాజకీయవేత్తలు కావడం కీలకం. బిజెడి ఇపుడు అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఉంది. ఢిల్లీ ఆర్డినెన్స్‌లో ప్రభుత్వానికి మద్దతుగా నిలిచింది. రాష్ట్రంలో ఈరెండుపార్టీలు కీలక అంశాల్లో భిన్నధ్రువాలుగా ఉన్నప్పటికీ దేశ రాజకీయాల్లో మాత్రం స్నేహబంధం కొనసాగిస్తున్నాయి. మరోవక్క మణిపూర్ హింసపై చర్చకు పట్టుబడుతుండటంతో అసహనం వ్యక్తంచేసిన స్పీకర్ ఓం బిర్లా సద్దుమణిగేంతవరకూ సభకు రానేరానని తెగేసి చెప్పడంతో వైఎస్‌ఆర్‌సిపి ఎంపి మిథున్‌రెడ్డి, బిజెపి ఎంపి కిరీట్‌సోలంకిలు ఛైర్‌పర్సన్‌లుగా వ్యవహరించారు. ప్రధానమంత్రినుంచి ప్రకటనరావాల్సిందేనని పట్టుబట్టారు. హోంమంత్రి అమిత్‌షా మణిపూర్‌సమస్యపై ప్రకటనకు సిద్ధం కాగాప్రధాని మాత్రమే ప్రకటన చేయాలని వారుపట్టుబట్టారు. మధ్యాహ్నం వరకూ మిథున్‌రెడ్డి స్పీకర్‌గా వ్యవహరించగా భోజనవిరామం తర్వాత సోలంకి సభను కొనసాగించారు. రెండుసార్లు కూడా అటు బిజెపి, ఇటు ఇండియా కూటమి సభ్యులుపరస్పర నినాదాలతో సభలు హోరెత్తిపోయాయి.



## ఎన్సీపీ చీలికతో కాంగ్రెస్‌కే రానున్న ప్రతిపక్షనేత పదవి!

**ముంబయి, ఆగస్టు 3:** మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదాను సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వేచిచూసే ధోరణిలో ఉంది. అసెంబ్లీలో 45 మంది ఎమ్మెల్యేలతో ఏకైక అతిపెద్ద పార్టీగా ఉన్నప్పటికీ ప్రధాన ప్రతిపక్ష హోదాకోసం పార్టీ వేచిచూడాల్సి వస్తోంది. అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ కాంగ్రెస్ ప్రతినిధి బృందానికి అధికారి కంగానే ఈ సమాచారం అందించారు. ఎన్సీపీలో చీలిక ఉన్నట్లుతనకేమి అధికారిక సమాచారం లేదని, రికార్డుకూడా రాలేదని తనవద్ద ఉన్న రికార్డులప్రకారం ఎన్సీపీ అతిపెద్ద ప్రతిపక్షంగా నిలుస్తోందని చెప్పారు. మొత్తం 288 మంది సభ్యులున్న అసెంబ్లీలో 54 మంది ఎమ్మెల్యేలు ఎన్సీపీకి ఉన్నారు. ఈకారణంగా ఎన్సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే న్యాయపరమైన సలహాలు పొందుతున్నారు. అంతకుముందురోజు కాంగ్రెస్ రాష్ట్ర బృందం పార్టీ శాసనసభా పక్షనేత బాలాసాహెబ్ తోరట్; మాజీ సీఎం అశోక్‌చవాన్, ముంబయి కాంగ్రెస్ చీఫ్ వర్షా గైక్వాడ్‌లు స్పీకర్‌ను కలిసి పార్టీ ఎమ్మెల్యే విజయ్ వాడెట్టివార్‌ను ప్రతిపక్ష నేతగా నియమించాలని కోరారు. ప్రస్తుతం అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ 45 మంది ఎమ్మెల్యేలతో అతిపెద్ద ప్రతిపక్షంగా ఉందని, అజిత్‌పవార్ ప్రభుత్వంలో చేరిన తర్వాత ఆపదవి అప్పటినుంచి ఖాళీగానే ఉందని ప్రస్తావించారు. అయితే ఇదే విషయమై స్పీకర్ నర్వేకర్ అడ్వకేట్‌జనరల్‌ను సంప్రదించాలని, అలాగే తమ పార్టీ సీనియర్లతోకూడా చర్చించి న్యాయపరంగా సలహా తీసుకున్నతర్వాత ప్రతిపక్ష నేత నియామకలేఖను అందించాలని నిర్ణయించినట్లు తెలిసింది. బిజెపి ఏదీ కూడా అంత సులువుగా తమకు ఇవ్వదని మాకు తెలుసని, అంతకు ముందు ప్రతిపక్షనేత పేరు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ జాప్యంచేస్తోందని అన్నారని, ఇపుడు మేం పేరును కూడా ఇచ్చామని, స్పీకర్ తమకు ఇచ్చే లేఖపైనే కసరత్తులుచేస్తున్నారని, మాకు న్యాయ పరంగాను, చట్టపరంగాను ప్రతిపక్షనేతహోదా పొందే అవకాశం ఉందని పార్టీ నేతలు చెపుతున్నారు. స్పీకర్ సత్వ ర నిర్ణయం ప్రకటించకపోతే తాము న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించక తప్పదని అన్నారు. ఒకే పార్టీ అటు ప్రతిపక్షంలోను, ప్రభు త్వం లోనూ ఎలా కొనసాగుతుందని కాంగ్రెస నేతలు ప్రశ్నించారు. తమకు ఎన్సీపీనుంచి ఇప్పటికే ఇమెయిల్ అందిందని, కాంగ్రెస్‌కు ప్రతిపక్ష నేత పదవి ఇచ్చేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపిందని పిసిసి చీఫ్ తోరట్ చెప్పారు. అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపి ప్రభుత్వంలో ఉందని, మరో వర్గం ఎన్సీపీ శరద్‌పవార్ వర్గం తమకు లేఖ ఇచ్చిందని అన్నారు. స్పీకర్‌కు ఇపుడున్న అభ్యంతరాలేమిటని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి పక్షపాతం లేకుండా స్పీకర్ వ్యవహరిస్తారనే నమ్మకంతోఉన్నట్లు తోరట్ చెప్పారు. మహారాష్ట్ర రాజకీయ చరిత్రలో మొదటిసారి స్పీకర్‌కు చిక్కుసమస్య ఎదురయింది. ఒకే పార్టీ అధికారం, ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రతిపక్షనేత హోదాకు నాయకులను నియమించడం తలకుమించిన భారంగానే పరిణమిస్తోంది.

## హర్యానాలో ఘర్షణలు

### త్రుటిలో తప్పించుకున్న జడ్జి, మూడేళ్ల కుమార్తె

**గురుగావ్, ఆగస్టు 3:** రెండు వర్గాల మధ్య హింస చెలరేగడంతో హర్యానాలో నూహ్ జిల్లాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఘర్షణల్లో హర్యానాకు చెందిన ఓ జడ్జి, ఆమె మూడేళ్ల కుమార్తె త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. దీనికి సంబంధించి దాఖలైన ఎఫ్ఐఆర్‌లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. సోమవారం ఘర్షణలు చోటు చేసుకున్న సమయంలో అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ జస్టిస్ అంజలి జైన్, ఆమె మూడేళ్ల కుమార్తె ప్రయాణిస్తున్న కారుపై అల్లరిమూక దాడి చేసింది. తొలుత రాళ్లతో దాడి చేసి తర్వాత కారుకు నిప్పంటించారు. అప్పుడు కారులో జడ్జితో పాటు కొందరు సిబ్బంది కూడా ఉన్నారు. వారంతా కారు దిగి నూహ్‌లోని పాత బస్టాండ్‌కు వెళ్లి ప్రాణాలు దక్కించుకున్నారు. తర్వాత వారిని కొందరు న్యాయవాదులు వచ్చి రక్షించారు. తెల్లారి వెళ్లి కారును చూడగా అది పూర్తిగా దహనమై కనిపించింది. ఈ ఘటనపై కోర్టు సిబ్బంది గుర్తుతెలియని దుండగులపై కేసు పెట్టారు. ప్రస్తుతం నూహ్‌లో కర్ఫ్యూ అమల్లో ఉంది. ఇంటర్నెట్‌పై ఆంక్షలు కొనసాగుతున్నాయి. అయినప్పటికీ పరిస్థితులు పూర్తిస్థాయిలో అదుపులోకి రాలేదు. బుధవారం రాత్రి కొందరు దుండగులు రెండు ప్రార్థనా మందిరాలపై బాంబులు విసిరారు.

దాంతో ఆ మందిరాలు స్వల్పంగా దెబ్బతిన్నాయని గురువారం పోలీసులు తెలిపారు. అలాగే కొన్ని చోట్ల గోదాములు, దుకాణాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. నూహ్‌లో వరుసగా నాలుగో రోజు కర్ఫ్యూ అమల్లో ఉండడంతో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆంక్షలను సడలించారు. నూహ్ జిల్లాలో మొదలైన ఘర్షణలు గురుగావ్ సహా చుట్టుపక్కల ప్రాంతాలపై ప్రభావం చూపడంతో ఢిల్లీలో భద్రతను పెంచారు. ఈ పరిస్థితులపై అమెరికా స్పందించింది. శాంతికి పిలుపునిచ్చింది. దీనివల్ల తమ దేశ పౌరులపై ప్రభావం పడిందా అనే దానిపై ఎలాంటి సమాచారం లేదని అమెరికా ప్రతినిధి మాథ్యూ మిల్లర్ తెలిపారు.




## స్పీకరే ఈ సభకు సంరక్షకుడు ఆయన్ను రమ్మనండి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఈ వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఉభయ సభలను మణిపూర్ అంశం కుదిపేస్తోంది. ఆ రాష్ట్రంలో ఘర్షణలపై గురువారం కూడా విపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించడంతో లోక్‌సభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ప్రస్తుతం రాజ్యసభ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మణిపూర్ అంశంపై చర్చను ముందుకు తీసుకెళ్లేందుకు అనుసరించాల్సి న మార్గాలపై మాట్లాడేందుకు మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం అవుదామని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సభ్యులను కోరారు. దానిపై సభ విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే స్పందించారు. అప్పటి వరకు సభను వాయిదా వేయాలని కోరారు. అలాగే మణిపుర్‌పై చర్చ విషయంలో ఛైర్మన్ ఎందుకు ప్రధానిని కాపాడుతున్నారని ఖర్గే ప్రశ్నించారు. నేను ఎవరిని రక్షించాల్సి న అవసరం లేదు. రాజ్యాంగాన్ని సభ్యుల హక్కులను కాపాడటమే నా విధి. మీ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు సరికాదు అని ఛైర్మన్ ఘాటుగా బదులిచ్చారు. లోక్‌సభ సమావేశాల్లో అధికార, ప్రతిపక్ష ఎంపిల తీరుపై అసంతృప్తితో ఉన్న స్పీకర్ ఓం బిర్లా సభకు హాజరుకావడం లేదు. ఆయన రాకపోవడంతో నిన్న, నేడు ఆ బాధ్యతలను ఇతర సీనియర్ ఎంపిలు నిర్వరిస్తున్నారు. తాజాగా రాజేంద్ర అగర్వాల్ దిగువ సభను నిర్వహించారు. ఈ క్రమంలో ఆయనకు కాంగ్రెస్ ఎంపి అధిర్ రంజన్ చౌదరి ఓ అభ్యర్థన చేశారు. ఓం బిర్లా సభకు వచ్చేలా చూడాలని రాజేంద్ర అగర్వాల్‌ను కోరారు. ఆయనే ఈ సభకు సంరక్షకుడని అన్నారు. దీనిపై అగర్వాల్ స్పందించారు. మీ అభ్యర్థనను ఆయనకు వెల్లడిస్తాను అని చెప్పారు.

## అయోధ్య మందిర ప్రారంభోత్సవానికి ఐదులక్షలమంది భక్తులు

### పదివేలమందికి ఆహ్వానాలు, ఐదువేలమంది సాధువులు, మఠాధిపతుల రాక

**అయోధ్య, ఆగస్టు 3:** ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం, బిజెపి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అయోధ్య రామమందిరంలో రామ్‌లల్లా విగ్రహాలనుప్రతిష్టించే కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు మందిరట్రస్టు ఏర్పాట్లు చేస్తోంది. సుమారు ఐదు లక్షలమంది భక్తులు హాజరయ్యేందుకు వీలుగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పదివేలమందికి ఆహ్వానాలు పంపించారు. ప్రధానిమోడీ చేతులమీదుగా రామ్‌లల్లా విగ్రహ సంప్రోక్షణ ఈ పవిత్ర మందిరంలో జరుగుతుంది. వచ్చే ఏడాది జనవరి 15, 24 తేదీల్లో ఈ కార్యక్రమాలు భారీ ఎత్తున ట్రస్టు నిర్వహించనున్నది. దేశవ్యాప్తంగా ఐదువేలమంది సాధువులు, మఠాధిపతులను కూడా ఆహ్వానించింది. ఆహారం, మంచినీరు, వైద్యసేవలు, మరుగుదొడ్లు వంటి వాటిని కూడా నిరిక్మస్తోంది. ప్రధాన మందిరానికి రెండు కిలోమీటర్లపరిధిలో వీటన్నింటినీ ఏర్పాటుచేస్తోంది. దీనివల్ల భక్తులు ఎక్కువదూరం నడిచివెళ్లే భారం ఉండదు. అయోధ్య మందిరం ఓపక్క భారీ ఎత్తున ప్రారంభోత్సవానికి వస్తుంటే బదౌన్ పార్లమెంటరీ నియోజకవర్గం ఎంపిగా ఉన్న సంఘమిత్ర మౌర్య తన తండ్రినుంచే చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఆమె తండ్రి స్వామిప్రసాద్‌మౌర్య పార్టీ మారి ఎస్పీలో చేరారు. అంతేకాకుండా మతపరమైన వివాదాస్పద వ్యాఖ్యలతో ఇపుడు కుమార్తెను ఇరుకున పెడుతున్నారు. ఇందుకోసం ఇపుడు తన తండ్రిని తిరిగి పార్టీలోకి తీసుకువచ్చేందుకు యోచిస్తోంది. ఇందుకోసం పార్టీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే స్వామిప్రసాద్‌మౌర్యను పార్టీలోకి తెచ్చేందుకు ఆమె సిద్ధంగా ఉంది.



జ్ఞానవాపి కోర్టు వివాదం, హర్యానా మతపరమైన హింసాకాండలనేపథ్యంలో ఇపుడు పరిస్థితులు మతపరంగా ఉద్రిక్తతలతో నిండి ఉన్నాయి. ఇదే సమయంలో సమాజ్‌వాదిపార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ తన పార్టీ అధికార ప్రతినిధులను టివిచర్చల్లో ఎవరు రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని సంయమనం పాటించాలని సూచించారు. ఇప్పటికే స్వామిప్రసాద్‌మౌర్య బదరినాద్ మందిరాన్ని అప్పటికే అక్కడ ఉన్న బౌద్ధమందిరాన్ని కూల్చివేసి నిర్మించారని వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అయితే ఈ వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని సమాజ్‌వాది స్పష్టంచేయడంతో కొంతమేర ఉద్రిక్తతలు వివాదాలు తగ్గాయి. ఇపుడు అయోధ్యపరంగా కూడా సంయమనం పాటించడమే మంచిదని అఖిలేష్ తన పార్టీ నేతలకు సైతం సూచిస్తున్నట్లు సమాచారం.

## జ్ఞానవాపి మసీదులో సర్వే కొనసాగించండి: హైకోర్టు



**అలహాబాద్, ఆగస్టు 3:** కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వే వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టు కీలక ఉత్తర్వులు వెలువరించింది. మసీదు ఆవరణలో సర్వే కొనసాగించేందుకు భారత పురావస్తు శాఖకు అనుమతినిచ్చింది. ఈ మేరకు వారణాసి కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. న్యాయ ప్రయోజనాల కోసం శాస్త్రీయ సర్వే చేపట్టడం అవసరమని తీర్పు వెలువరిస్తూ కోర్టు వ్యాఖ్యానించింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని వారణాసి జిల్లా కోర్టు జులై 21న తీర్పు వెలువరించింది. కోర్టు ఆదేశాల మేరకు భారత పురావస్తు విభాగ అధికారుల బృందం జులై 24న సర్వే ప్రారంభించింది. దీన్ని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సర్వేపై రెండు రోజుల పాటు స్టే విధించింది. వారణాసి కోర్టు తీర్పుపై మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లొచ్చని సూచించింది. ఈ నేపథ్యంలో వారణాసి కోర్టు తీర్పును సవాల్ చేస్తూ మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, ఎఎస్ఐ సర్వేపై స్టే విధించి తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. తాజాగా మసీదు కమిటీ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. తక్షణమే సర్వే ప్రారంభించేందుకు ఎఎస్ఐకి అనుమతినిచ్చింది. హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో గురువారం నుంచి మళ్లీ మసీదు ప్రాంగణంలో ఎఎస్ఐ బృందం సర్వేను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. మొగల్ కాలంలో హిందూ ఆలయ స్థానంలో ఈ మసీదు నిర్మించారని, ఈ విషయాన్ని సర్వే నిర్వహించ తేల్చాలని కోరుతూ నలుగురు హిందూ మహిళలు పిటిషన్ వేశారు.

దీనిపై విచారణ జరిపిన వారణాసి కోర్టు మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఉత్తర్వులిచ్చింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీల్ చేసిన వాజూఖానా ప్రాంతాన్ని మినహాయించి మసీదు ప్రాంగణమంతా కార్బన్ డైటింగ్, ఇతర పద్ధతుల ద్వారా శాస్త్రీయ సర్వే నిర్వహించాలని భారత పురావస్తు విభాగాన్ని ఆదేశించింది. ఇప్పుడు ఈ ఉత్తర్వులను హైకోర్టు కూడా సమర్థించింది.



## నవరత్నాల సరసన 14వ రత్నంగా ఓన్‌జీసీ విదేశ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్ సంస్థను కేటగిరి 1 మినీరత్న నుంచి నవరత్న హోదా కల్పించేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. దీంతో దేశంలో మొత్తం నవరత్న సంస్థల సంఖ్య 14కి చేరింది. ఓఎన్‌జీసీ విదేశ్ కేంద్ర పెట్రోలియం, సహజవాయుశాఖ, అధీనంలో పనిచేస్తోంది. తాజాగా నవరత్న హోదా పొందడంతో సంస్థలో పెట్టుబడి, జాయింట్ వెంచర్ల ఏర్పాటు, ఇతర ఆర్థిక నిర్ణయాల విషయంలో సంస్థకు మరింత స్వయంప్రతిపత్తి ఉంటుంది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్ సంస్థను నవరత్న సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్‌గా గుర్తించేందుకు ఆమోదం తెలిపారు అని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ట్విటర్‌లో పేర్కొంది. ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్ వార్షిక టర్నోవర్ రూ.11,676 కోట్లు కాగా 2022,23 ఆర్థిక సంవత్సరంలో రూ.1700 కోట్లు లాభాలు గడించింది. ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థకు నవరత్న హోదా దక్కాలంటే మినీరత్న హోదా కలిగి ఉండి కనీసం నలుగురు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఉండాలి. అంతేకాకుండా సంస్థ నికర విలువ, లాభాలు, ఉత్పత్తి విలువ, సేవల విలువ, మూలధన ఉపాధి, తరుగుదల, వడ్డీ, పన్నులు చెల్లించక ముందు లాభమెంత? తదితర అంశాలపై 60 శాతంపైగా స్కోరు సాధించాల్సి ఉంటుంది. ప్రస్తుతం కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్ తదితర 13 నవరత్న సంస్థలు ఉన్నాయి. తాజాగా ఓఎన్‌జీసీ విదేశ్‌కు 14 సంస్థగా నవరత్నలో చోటు దక్కింది.

## ఉల్లిగడ్డల వాసనతో వెనక్కి వచ్చిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్!

**కోచి, ఆగస్టు 3:** ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో ఉల్లిగడ్డల కంపు దట్టించి కొట్టడంతో ప్రయాణీకులు అసహనం ప్రకటించారు. దీనితో షార్జాకు వెళ్లే ఎయిరిండియా విమానం కోచిలో ల్యాండింగ్ కావాల్సి వచ్చింది. షార్జాకు వెళ్లే విమానంలో మొత్తం 175 మందిప్రయాణీకులున్నారు. కార్గో ప్రాంతంలో ఒక బాక్సులో ఘాటైన ఉల్లి గడ్డలను ఉంచినట్లు తేలింది. ముందురోజురాత్రి కోచినుంచి షార్జాకు విమానం టేకాఫ్ అయింది. అయితేప్రయాణీకులు ఒకవిధమైన పొగవాసన, ఉల్లిగడ్డల వాసన వస్తోందని ఫిర్యాదులుచేసారు. ఆ తర్వాత మరికొందరు ప్రయాణీకులు ఇదే విధంగా ఫిర్యాదులుచేసారు. దీనితో కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విధిలేక దింపాల్సి వచ్చింది. ఇంజనీరింగ్ బృందం మొత్తం విమానాన్ని తనిఖీచేసారు. ప్రాథమికంగా ఎలాంటి పొగవస్తున్న సందర్భాలు లేవని సాంకేతిక లోపాలు లేవని గుర్తించారు. విమానంలో ఉల్లిగడ్డలు లేదా ఇతర కూరగాయాల ఉత్పత్తులను రవాణాచేస్తున్నారని, బహుశా వీటినుంచే ఆ దుర్వాసన వచ్చి ఉంటుందని నిర్ధారించారు. విమానం నుంచి దుర్గంధం వస్తోందన్న ఫిర్యాదురావడంతో ముందస్తు భద్రతకోసం విమానాన్ని వెనక్కి తీసుకురావాలిస వచ్చిందని అధికారులు తెలిపారు. విమానంలోనే ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే మాథ్యూ కుఝల్నదాన్ మాట్లాడుతూ ప్రయాణీకుల్లోనే కొంత సందిగ్ధత నెలకొన్నదని అయితే విమానం మాత్రం సురక్షితంగా ల్యాండ్ అయిందన్నారు. ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని చెప్పిన ఎయిర్ ఇండియా మరొక విమానంలోప్రయాణీకులందరినీ షార్జాకు తీసుకువెళ్లింది. ఉదయం 5.14 గంటలకు ఈ విమానం బయలుదేరింది.

మధ్యప్రాచ్యప్రాంతాలకు వెళుతూ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం కూరగాయాలు,పండ్లు, పువ్వులు భారీ ఎత్తున కార్గో ప్రాంతంనుంచి రవాణాచేస్తుంది. ఈ ఉత్పత్తుల రవాణవల్ల కూడా సంస్థకు రాబడులుంటాయి. కేవలం ప్రయాణీకులనే కాకుండా రైతులనుంచి వచ్చే ఉత్పత్తులను గల్ఫ్‌దేశాలకు తీసుకువెళతామని ఎయిరిండియా ప్రకటించింది.

## మణిపూర్‌లో సామూహిక ఖననంపై హైకోర్టు స్టే - కర్ఫ్యూ పొడిగింపు

**ఇంఫాల్, ఆగస్టు3:** మణిపూర్‌లో గత మూడు నెలలుగా జరుగుతున్న ఆందోళనల్లో మృతి చెందిన 35 మంది మృతదేహాలను ఖననం చేసేందుకు గురువారం కుకీ, జోమి వర్గానికి చెందిన గిరిజన నాయకుల ఫోరం సిద్ధమైంది. అయితే దీనిపై మణిపూర్ హైకోర్టు స్టే విధించింది. సామూహిక ఖననానికి నిర్దేశించిన ప్రాంతంలో యధాస్థితిని కొనసాగించాలని హైకోర్టు తాత్కాలిక న్యాయమూర్తి జస్టిస్ మురళీధరన్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభ్యర్థన మేరకు అయిదు రోజులపాటు మృతదేహాల ఖననం ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఐటిఎల్ఎఫ్



ప్రకటించింది. తాజా పరిస్థితులపై మా వర్గం వారితో చర్చించాం. కేంద్ర హోం శాఖ అభ్యర్థన మేరకు మృతదేహాల ఖననాన్ని అయిదు రోజుల వాయిదా వేయాలని నిర్ణయించాం. మృతదేహాలను ఖననం చేసేందుకు మేం ఎంచుకున్న స్థలాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి అనుమతులు జారీ చేస్తామని హామీ ఇచ్చింది. మిజోరం సిఎం సైతం ఇదే విషయంపై మమ్మల్ని అభ్యర్థించారు. ఈ విషయమై అయిదు డిమాండ్‌లను ప్రభుత్వం ముందు ఉంచాం అని ఐటిఎల్ఎఫ్ తెలిపింది. అంతకుముందు చురాచంద్‌పుర్ జిల్లా హవోలై ఖోపి ప్రాంతంలో గత మూడు నెలలుగా రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లలో మరణించిన కుకీ, జోమి వర్గానికి చెందిన 35 మందిని సామూహిక ఖననం చేయనున్నట్లు ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. దీంతో ఆ వర్గానికి చెందిన ప్రజలు హవోలై ఖోపికి చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం చురాచంద్‌పుర్, బిష్ణుపుర్ జిల్లాల్లో అదనపు బలగాలను మోహరించింది. బిష్ణుపుర్ జిల్లాలో భద్రతా బలగాలు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి సామూహిక ఖననం చేసే ప్రాంతానికి చేరుకునేందుకు స్థానికులు ప్రయత్నించడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. ఈ ఘటనలో 17 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తూర్పు, పశ్చిమ ఇంఫాల్ ప్రాంతంలో కర్ఫ్యూను తిరిగి అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.



## 78 యేళ్ల వయసులో స్కూల్‌కు, యూనిఫాంతో 3 కి.మీ. నడుచుకుంటూ..

**ఐజ్వాల్, ఆగస్టు 3:** వయసు అయిపోయింది. హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు. కుటుంబ పరిస్థితులను బట్టి ఏమైనా పని చేసుకోవచ్చు. కానీ మిజోరంకి చెందిన 78 ఏళ్ల వృద్ధుడి జీవన యానం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తోంది. మిజో రంలోని చంపై జిల్లా హ్రుయికాన్ గ్రామానికి చెందిన లాల్రింగ్‌తర 1945లో జన్మించాడు. చిన్నతనంలో తండ్రి చనిపో వడంతో కుటుంబభారమంతా తల్లి మీదే పడింది. ఒక్కడే సంతానం కావడంతో ఇంట్లో కష్టాలు చూడలేక తన తల్లికి చేదోడువాదోడుగా ఉండేవాడు. దాంతో అతని చదువు మధ్యలోనే ఆగిపోయింది. మాతృభాషలో చదవడం, రాయడం రావడంతో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఇంగ్లీషు నేర్చుకోవాలనే ఆసక్తితో పాఠశాలకు వెళ్లాలని నిర్ణయించు కున్నాడు. అందరి పిల్లలతో పాటు యూని ఫాంతో బ్యాగ్ వేసుకుని ప్రతిరోజు 3 కిలో మీటర్లు నడిచి బడికి వెళుతున్నాడు. ప్రస్తుతం ఓ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువు తున్నాడు. లాల్రింగ్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఇంగ్లీషు అప్లికేషన్లు రాయ డం, టీవీలో ఆంగ్ల వార్తలను అర్థం చేసుకోవడమే ప్రధాన లక్ష్యమని తెలిపాడు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ లాల్రింగ్ ఇతర విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి ఎంతో స్ఫూర్తిగా నిలిచాడు. ఈ వయ సులో కూడా నేర్చుకోవాలనే ఆసక్తి కలిగిన ఆయన నిజంగా అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు.

## డేటా దుర్వినియోగానికి పాల్పడితే రూ.250 కోట్ల జరిమానా!

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశ పౌరుల డిజిటల్ హక్కులను బలోపేతం చేయడంతో పాటు వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి పాల్పడే కంపెనీలపై కొరడా ఝుళిపించేందుకు వీలుగా తీసుకొచ్చిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2023 ఎట్టకేలకు లోక్‌సభ ముందుకొచ్చింది. విపక్షాల ఆందోళనల నడుమే కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దీన్ని దిగువ సభలో ప్రవేశపెట్టారు. దీన్ని ద్రవ్య బిల్లుగా తీసుకొచ్చారన్న విపక్షాల ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. సాధారణ బిల్లుగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కాగా ఈ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లులో



ముసాయిదా బిల్లుతో పోలిస్తే చాలా మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన తర్వాత ముసాయిదా బిల్లులో ప్రతిపాదించిన అనేక నిబంధనలు సడలించారు. తాజాగా ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం ఏదైనా కంపెనీ సమాచార దుర్వినియోగానికి పాల్పడితే గరిష్టంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. డిజిటల్ యూజర్ల డేటా గోప్యతను కాపాడలేకపోయినా సమాచార దుర్వినియోగానికి పాల్పడినా సదరు కంపెనీలపై కనిష్టంగా రూ.50 కోట్ల నుంచి గరిష్టంగా రూ.250 కోట్ల వరకు జరినిమా విధించనున్నట్లు బిల్లులో పేర్కొన్నారు. ఈ చట్టం అమలు కోసం డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఈ బోర్డు, దాని సభ్యులు, ఉద్యోగులు, అధికారులపై ఎలాంటి న్యాయపరమైన చర్యలు ఉండవని బిల్లులో తెలిపారు. ఈ బిల్లులోని నిబంధన ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బోర్డు రిఫరెన్స్‌తో కేంద్రం ఏదైనా సమాచారాన్ని బ్లాక్ చేసేందుకు అనుమతి ఉంటుంది. దీనిపై కేంద్ర ఐటిశాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆన్‌లైన్ వేదికల్లో వ్యక్తుల సమాచార దుర్వినియోగం విపరీతంగా జరుగుతోంది. ఈ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందితే ప్రతి పౌరుడి డిజిటల్ హక్కులకు రక్షణ లభిస్తుంది అని అన్నారు.

## కోయంబత్తూరు, కరూర్‌లలో ఇడి సోదాలు

**కోయంబత్తూరు, ఆగస్టు 3:** తమిళనాడులో ఇడి అధికారులు అరెస్టుచేసిన డిఎంకె మంత్రి సెంథిల్ బాలాజీ నివాసాలు ఇతరప్రాంతాల్లో దాడులునిర్వహించారు. కోయంబత్తూరు, కరూర్‌ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ తనిఖీలునిర్వహించారు. కోయంబత్తూరులో మూడు చోట్ల దాడులు జరిగాయి. టాస్‌మాక్ సూపర్‌వైజర్ ముతుబాలన్ ఇంటిపైద ఆడులుజరిగాయి. అలాగే రామనాథపురం ఆఫీస్, ఇంటి ఆవరణల్లో కూడా జరిగాయి. ఇక్కడ ఒక ప్రైవేటు నిర్మాణ సంస్థ ఉంది. అరుణ్ అసోసియేట్స్ పేరిట నాడార్ వీధిలో ట్రిచిరోడ్‌లో పనిచేస్తోంది. ఇడి అధికారులు వీటిపైనా దాడులుచేసి సమగ్ర తనిఖీలునిర్వహించారు. సిఆర్‌ఫిఎఫ్ సిబ్బందిని వెంటబెట్టుకుని ఉదయంనుంచి ఈ సోదాలు, దాడులు ప్రారంభించారు. కేరళ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాల్లో వచ్చిన ఇడి అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు తేలింది. అదేవిధంగా కరూర్‌లోకూడా ఈతనిఖీలు గురువారం నిర్వహించారు. సెంగుంతపురం, అంబల్‌నగర్‌లలో సెంథిల్ బాలాజీ వ్యక్తిగత సహాయకుడు శంకర్ నివాసాలపైనా దాడులుజరిగాయి.

### బిఆర్ఎస్ అంటే భారత రైతు సమితి

# మళ్లీ రుజువైంది

### కెసిఆర్ సంకల్ప బలానికి ఇది నిలువెత్తు నిదర్శనం

### ట్విట్టర్‌లో మంత్రి కె.తారకరామారావు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అంటే భారత రైతు సమితి అని మరోసారి రుజువైందని పురపాలక, ఐటి శాఖల మంత్రి కె.తారకరామారావు అన్నారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీ ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని సిఎం కెసిఆర్ ఇచ్చిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. జై కిసాన్ అనేది మాకు కేవలం నినాదం కాదని, మా ప్రభుత్వ విధానమని మరోసారి తేలిపోయిందన్నారు. కేంద్ర అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం తగ్గినా, కేంద్రంలోని బిజెపి సర్కారు అడుగుడుగునా ఆర్థిక ఇబ్బందులు సృష్టించినా, రైతు రుణమాఫీని సంపూర్ణయంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్ప బలానికి ఇది నిలువెత్తు నిదర్శనం అన్నారు. రైతు సంక్షేమంలో తొమ్మిదేళ్ల తెలంగాణ ప్రస్తానం దేశ చరిత్రంలో ఒక సువర్ణ అధ్యాయం అన్నారు. రైతుకు రక్షణ కవచంగా అమలు చేసిన ప్రతి పథకం, వ్యవసాయ రంగం చరిత్రపై చెరగని సంతకం అన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయం అంటే సంక్షోభం కాదని, ఒక్క తెలంగాణలోనే వ్యవసాయం అంటే సంతోషం అంటూ మంత్రి ట్వీట్ చేశారు.



## అసెంబ్లీ ముట్టడించిన యూత్ కాంగ్రెస్

### నిరుద్యోగభృతి ఇవ్వని సిఎంకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తాం

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించడగో పాటు ఉద్యోగాల భర్తీ చేయకపోతే వచ్చే ఎన్నికలలో సిఎం కెసిఆర్ బుద్ధి చెప్తామని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ నేతలు అసెంబ్లీ ముట్టడించేందుకు ప్రయత్నించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో నేతలు అసెంబ్లీ ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలో పోలీ సులకు, యూత్ కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో పోలీసులు యూత్‌కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకునే క్రమం లో చాలామంది నేతలు కిందపడిపోయారు. ఈన క్రమంలో శివ సేనారెడ్డితో నగర అధ్యక్షులు మోతె రోహిత్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి మాట్లాడుతూ నిరు ద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో హామిలు ఇచ్చి మరిచిపోయారని, మళ్లీ ఎన్నికలు వచ్చాయన్నారు. ఇప్పటికైనా బకాయి సొమ్ముతోపాటు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తాం

### డెక్కన్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి మంత్రి కెటిఆర్ హామీ

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇస్తామని ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావు హామీ ఇచ్చారు. ఈ అంశం ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందన్నారు. అసెంబ్లీలో గురువారం మంత్రి కెటిఆర్‌ను డెక్కన్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ (డిజేహెచ్ ఎస్) అధ్యక్షుడు బొల్లోజు రవి, ఉపాధ్యక్షుడు మరిపాల శ్రీనివాస్, డైరెక్టర్లు డేగా కుమార్, ప్రతాప్‌రెడ్డి, దండా రామకృష్ణ, సలహాదారులు విక్రంరెడ్డి, సభ్యులు వేములపల్లి రాజు, పోలంపల్లి ఆంజనేయులు కలిశారు. ఈ సంద ర్భంగా వారు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని కెటిఆర్‌కు వినతిపత్రం అందజేశారు. మంత్రి కెటిఆర్ డిజేహెచ్ఎస్ గురించి అడిగి తెలు సుకున్నారు. రాష్ట్రంలో ఏర్పడిన తొలి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ డిజే హెచ్ఎస్ అని ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాగా జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంపై సిఎం కెసిఆర్‌తో మాట్లాడుతానని కెటిఆర్ పేర్కొన్నారు.

## దొరకు ఎన్నికల ముందే హామీలు యాదికొస్తాయి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** దేశంలో ముఖ్యమంత్రులు ప్రమాణ స్వీకారం తరువాత హామీలు నెరవేరిస్తే దొరకు మాత్ర ఎన్నికల ముందే హామీలు యాదికొస్తాయని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈమేరకు ట్వీట్ చేశారు. నాలుగేండ్లు గడీల్లో కుంభకర్ణుడిలా మొద్దునిద్రపోయిన ముఖ్యమంత్రి, ఓట్ల కోసం అటక మీద దాచిన మేనిఫెస్టో తిరగేస్తున్నారన్నారు. ఇప్పుడు మళ్లీ రైతులను ఓట్లు అడిగే ముఖం లేక రుణమాఫీ చేస్తానని నక్క వినయం ప్రదర్శిస్తున్నారన్నారు. అమలు చేసేందుకు చిల్లిగవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బిఆర్ఎస్ బందిపోట్లకు నాలుగున్నరేళ్లుగా తెలంగాణ సొమ్మంతా దోచుకోవడం, దాచుకోవడానికి సరిపోయిందన్నారు. ఇక మేనిఫెస్టోలో హామీలు నెరవేర్చడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయన్నారు. అందుకే రుణామాఫీకి డబ్బులు లేక నవంబరులో చేయాల్సిన మద్యం టెండర్లను మూన్నెళ్ల ముందే ముంగటేసు కున్నారన్నారు. జనాలకు మద్యం తాగిస్తాడటం, వచ్చిన సొమ్ముంతో రుణమాఫీ చేస్తాడట అంటూ ప్రశ్నించారు. మద్యం తాగించి, మహిళల మంగళసూత్రాలు తెంపి, జనాలకు మద్యానికి బానిస చేసి ఓట్లు దండు కుంటున్నాడన్నారు. నిధుల కొరత లేదని ఇన్నాళ్లు గప్పాలు కొట్టిన దొరకు రుణమాఫీ చేయడానికి కరోనా అడ్డుతగిలిందంట అన్నారు. అరచేతిలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, ముస్లింలకు రిజర్వేషన్లు, చట్ట సభల్లో బిసిలకు 33శాతం రిజర్వేషన్లు, మహిలలకు 33శాతం రిజర్వేషన్లు, దళిత బంధు, మైనారీటీ బంధు, బిసి బందు, ఎన్నికల ముందే రెండు దఫాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

# అనాథలకు అండగా కెసిఆర్ సర్కార్

### పలు సిఫార్సులపై చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెలంగాణలోని అనాథలకు కేసీఆర్ సర్కార్ అండగా ఉండాలని నిర్ణయించింది. అనాథ పిల్లల సంరక్షణ బాధ్యను ప్రభుత్వం తీసుకోవాలని నిర్ణయించింది. వారికి 21 ఏళ్ల వచ్చేంత వరకూ ప్రభుత్వమే బాధ్యత తీసుకోనుంది. అనాథల సంరక్షణపై ప్రస్తుతం ఉన్న వేర్వేరు ఉత్తర్వులను ఒకే విధానం కిందకు తీసుకువచ్చేందుకు, వారి సంక్షేమానికి అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు మంత్రివర్గ ఉపంఘం ఏర్పాటైంది. ఈ మేరకు దీనికి సంబంధించి కల్వకుంట్ల తారకరామారావు, సత్యవతిరాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, టి శ్రీనివాసయాదవ్, జగదీశ్‌రెడ్డి, ఎ దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, సబితాఇంద్రారెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం గురువారం హైదరాబాద్‌లో భేటీ అయింది. సంఘం ప్రభుత్వానికి పలు సిఫార్సులు చేసింది. అనాథ పిల్లల చదువుకు పూర్తి సహకారం అందించడంతో పాటు, వారిని వివాహం చేసుకుని కుటుంబ పరంగా స్థిరపడేందుకు అవసమైన సహాయం అందించాలని సూచించింది. అలాగే అనాథ బాలలకు బిసి ఏ కేటగిరి కింద ధృవీకరణ పత్రాల జారీని మరింత సులభతరం చేయడం, గురుకులాల్లో మూడు శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయడం, ఆనంద నిలయాలు, బాల సదనాలను ఒకే పరిపాలన కిందకు తీసుకువచ్చి వాటిని బలోపేతం చేయడం, విక్టోరియా మెమోరియల్ హోంలో 10వ తరగతి వరకూ చదువుకునే అవకాశాలు కల్పించడం, ఈ విద్యాలయాలను కేజీ టు పీజీ విద్యా కేంద్రంగా అప్‌గ్రేడ్ చేయడం, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయలు కల్పించడం వంటి పలు సిఫార్సులు చేసింది. దీనిపై ఇటీవల సీఎం కేసీఆర్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. ఈ నివేదికలో మరిన్ని అంశాలను చేర్చాలని సీఎం సూచించారు. అలగే ప్రతీ జిల్లాలో ప్రత్యేకంగా అనాథ నిలయాలు ఏర్పాటు చేయడం వంటి కొన్ని సూచనలు రావడం వీటిపై మంత్రివర్గ ఉప సంఘం చర్చించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివ్య తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానంతో మరొకరికి పునర్జన్మ ఇవ్వొచ్చు

- ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- అవయవదాతల కుటుంబీకులకు ఘనసత్కారం చేసిన మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాసయాదవ్, మహమూద్‌అలీ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 3, ప్రభాతవార్త :** బ్రెయిన్‌డెత్ వ్యక్తి మరణించాక వ్యర్థంగా ప్రకృతిలో కలిసిపోయేదానికంటే అవయవదానంతో మరణించినా మరొకరికి పునర్జన్మ ప్రసాదించి కాపాడి మరోరూపంలో జీవించవచ్చునని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. సమాజంలో మారుతున్న ఆహార అలవాట్లు, జీవనశైలితో చాలా ఇబ్బందులు వస్తున్నాయని, ప్రజలు అనునిత్యం వ్యాయామం, యోగా, ప్రాణాయామం లాంటివి చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ముఖ్యంగా బిపి, షుగర్ వచ్చినవాళ్లు క్రమంతప్పకుండా ప్రతిరోజూ డాక్టర్లు సూచించిన మందులనువాడి ఆరోగ్యాన్ని కాపాడుకోగలిగితే అవయవాల వైఫల్యం నుండి అధిగమించవచ్చని, మద్య, ధూమపానం వల్ల కూడా లివర్ దెబ్బతిని ప్రమాదకర క్యాన్సర్ వ్యాధికికు దారితీస్తోందని, నిర్లక్ష్యం చేస్తే కిడ్నీలు, లివర్ వైఫల్యాలపై ప్రభావం కనబడుతుందని, ప్రజలంతా తమచేతిలోనే ఉన్న ఆరోగ్యరక్షణ చర్యలు పాటిస్తే తీవ్రమైన జబ్బుల నుండి దూరంగా ఉండే అవకాశముంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవన్‌దాన్ ఆధ్వర్యంలో 13వ జాతీయ అవయవదాన దినోత్సవం శుక్రవారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు గౌరవ అతిథులు మహ్మద్ మహ్మూద్‌అలీ, తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, ఎగ్గ్రోళ్ల శ్రీనివాస్, ఆత్మీయ అతిథులు డా. ఎన్.బీరప్ప, డా. కె.రమేష్‌రెడ్డి, డా. బి.నాగేందర్, డా. ఎం.రాజారావు తదితరులతో కలిసి అవయవదానం చేసిన కుటుంబాలను ఘనంగా సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందజేసి ప్రసంగించారు.

మనిషి పుట్టుక, చావు మనచేతిలో ఉండదని, కాని మూఢనమ్మకాలతో అవయవదానం చేయకూడదన్న ఆలోచనలు చేస్తున్నారని, ఒక బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి నుండి సేకరించే గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, పాంక్రియాస్, చర్మం, కార్నియా, ఎముక కణజాలం, గుండె కవాటాలు, రక్తనాళాలను అవసరమైన 8మంది రోగులకు ప్రాణదానంచేసి పునర్జన్మ ప్రసాదించే అవకాశముందని, ఆ మనిషి మరణించాక కూడా ఈలోకంలో జన్మించడానికి, చనిపోయినా మనం దానం చేసిన అవయవాలు మరొకరిలో పనిచేస్తూనే ఉంటూ మరొకరూపంలో జీవించే అవకాశముందంటే కూడా కేవలం అవయవదానం వల్లనేనని, అవయవదానమనేది ఎంతో దుఃఖ సమయంలో తీసుకునే చాలా గొప్ప నిర్ణయమని, తెలంగాణ రాష్ట్రంలో అవయవదానం చేసిన వందలాదిమందిని ఈరోజు సత్కారం పొందుతున్న వందలాదిమందిని చూసి ప్రతీఒక్కరూ స్ఫూర్తినిపొంది ప్రతిఒక్కరూ అవయవదానంతో ముందుకురావాలని, దేశంలో తెలంగాణ రాష్ట్రం అవయవదానం, అవయవమార్పిడి ప్రక్రియను ఆన్‌లైన్‌లో పోర్టల్‌ను ప్రారంభించి పారదర్శకంగా నిర్వహిస్తూ మొదటిస్థానంలో ఉండి మార్గదర్శకంగా ఉన్నా ఇంకా ముందుకుపోదామని మనవిచేస్తూ అవయవదానంలో భాగస్వాములు కావాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు పిలుపు నిచ్చారు. అనంతరం వైద్యశాఖాధికారులు ఆయా గణాంకాలను విశదీకరించారు.




అవయవదాన కుటుంబీకులను సన్మానిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, మహమూద్‌అలీ, శ్రీనివాసయాదవ్, వైద్యశాఖాధికారులు

# విద్యుత్ బకాయిల స్టే పొడింపుపై కోర్టులో పిటిషన్‌కు తెలంగాణ నిర్ణయం

### ఆంధ్రప్రదేశ్ తమకే చెల్లించాలంటున్న డిస్కంలు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ బకాయిల చెల్లింపు విషయమై స్టే ముగియడంతో దాని పొడిగింపు కోసం తెలంగాణ ప్రభుత్వం అన్వేషణ చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ బకాయిల రికవరీపై స్టే విధింపునకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వులను పొడిగించే విషయమై న్యాయ శాఖతో తెలంగాణ సర్కార్ సంప్రదింపులు జరుపుతోంది. విద్యుత్ బకాయిలకు సంబంధించి కోర్టులో కేసు అనేక సందర్భాల్లో జాబితా చేయబడింది. కానీ విచారణకు రాలేదు. ఈ నేపథ్యంలో స్టే పొగించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ బకాయిల నిమిత్తం 6 వేల కోట్ల రూపాయల వరకూ తెలంగాణ చెల్లించాల్సి ఉందని, దీనిని కేంద్ర పన్నుల వాటా కింద రాష్ట్రానికి విడుదల చేసే నిధుల్లో కోత పెట్టి వాటిని జమ చేసే విషయమై రిజర్వ్ బ్యాంక్, న్యాయ, ఆర్థిక శాఖలతో చర్చిస్తున్నట్లు విద్యుత్ బకాయిల విషయమై మంగళవారం రాజ్యసభలో కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా విద్యుత్ బాకాయిలు చెల్లింపు విషయమై తెలంగాణ ప్రభుత్వం కోర్టు నుండి స్టే తెచ్చుకోగా, దాని గడువు కూడా ముగిసిందని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యల నేపథ్యంతో తెలంగాణ ప్రభుత్వం స్టే పొడింపు విషయమై జరుగుతున్న పరిణామాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాల్సి ఉందనేదానిపై వివాదం నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు 2014 జూన్ 2 నుండి 2017 జూన్ 10వ తేదీ రకూ విద్యుత్ సరఫరా చేయగా, దీనికి సంబంధించి 3,441.78 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని, అది 2022 జూలై 31 నాటికి ఆలస్య రుసుం కింద మరో 3,315 కోట్ల రూపాయలు మొత్తంగా 6 వేల కోట్ల రూపాయలకు పైగా చెల్లించాలని కేంద్రం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు 12,900 కోట్ల రూపాయలు మేర బకాయిలు రావాల్సి ఉందని వాదిస్తోంది. విద్యుత్‌తో పాటు, బకాయిలు, పిపిఎలలోనూ తెలంగాణకు నష్టమే చేసిందని అంటోంది. విద్యుత్ బకాయిలు 6 వేల కోట్ల రూపాలు పోను ఇంకా తమకు 5 వేల కోట్ల రూపాయలకు పైగా ఆంధ్రప్రదేశ్ నుండి తమకు రావాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం అంటోంది. విద్యుత్ బకాయిలపై లెక్కలు క్లియర్ చేసుకుందామని ఆంధ్రప్రదేశ్‌కు లేఖలు రాసినా స్పందించడం లేదని చెబుతోంది.

# రేషన్ డీలర్ల సంక్షేమానికి ప్రభుత్వ కృషి

### మానవతా దృక్పథంతో రూ.900లకు పెంచిన కమీషన్

### సిఎం దృష్టికి సమస్యలను తీసుకెళ్తా: మంత్రి గంగుల కమలాకర్



గురువారం సచివాలయంలో మంత్రి గంగుల కమలాకర్‌తో భేటీ అయిన రాష్ట్ర డీలర్ల సంఘాల జెఎసి ప్రతినిధులు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ ప్రభుత్వ నిర్విరామంగా పనిచేస్తుందని, రేషన్ డీలర్ల సంక్షేమంలో సైతం తీవ్ర కృషి చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం సచివాలయంలో చీఫ్ విప్ ధాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రేషన్ డీలర్ల గౌరవ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డితో కలిసి రాష్ట్ర డీలర్ల సంఘాల జెఎసి ప్రతినిధులు భేటి అయ్యారు. 2014కు ముందు కేవలం క్వింటాలుకు రూ.200 మాత్రమే ఉన్న కమిషన్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ మానవతాదృక్పథంతో రూ.900లకు పెంచడంతో పాటు అనేక సంక్షేమ చర్యలు తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం ప్రతినిధులు మంత్రి దృష్టికి పలు సమస్యలను తీసుకుని వచ్చారు. రేషన్ పోర్టబులిటీ ఇతరత్రా కారణాలతో గ్రామీణ ప్రాంతాల్లోని రేషన్ డీలర్లు గణనీయంగా ఆదాయం కోల్పోయారని, వారికి గౌరవ ప్రదమైన కమిషన్ వచ్చేలా చేయాలన్నారు. దీంతో గ్రామీణ, మున్సిపల్, కార్పోరేషన్ పరిధుల్లో రేషన్ డీలర్లకు సమన్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. రేషన్ డీలర్ల సమస్యలపై కులకషంగా చర్చించి వారి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కమిషనర్‌న అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్‌లలో కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ జిల్లా పరిషత్‌లలో కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని పలువురు అభ్యర్థులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశానికి వందకుపైగా అభ్యర్థులు హాజరై తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్లకార్డుల ప్రదర్శించారు. ఈసందర్భంగా అభ్యర్థులు సబిత, రాహుల్‌రెడ్డి, సుశీల్,నాగమణి తదతరులు మాట్లాడుతూ జిల్లాపరిషత్‌లలో కారుణ్య నియామకాలు గత ఏనిమిదేళ్లుగా భర్తీ చేయడం చేయకపోవడం వల్ల కుటుంబ పెద్దలను కోల్పోయిన తమకు కుటుంబపోషణ, ఆర్థిక సమస్యలు, పిల్లల చదువులకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు

. సిపిఎస్ అభ్యర్థులకు కనీసం పెన్షన్ కూడా లేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. దీంతో నియామకాలు చేపట్టాలని పలుమార్లు జిల్లా పరిషత్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని అయినా ఎటువంటి ఫలితం లేదన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం పెండింగ్‌లో ఉననన కారుణ్య నియామకాల కొరకు గతనెల 20న జీవో 79 ద్వారా సూపర్ న్యూమర్‌క్రింద 1266 పోస్టులను మంజూరు చేశారని దీంతో తాము కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లగా ఇవి మీకు వర్తించ వని..జిల్లాపరిషత్ లోకల్ బాడీస్ పరిధిలోకి వస్తాయని తెలిపారన్నారు.అలాగే అయితే విఆర్‌వో,విఆర్‌ఏలను జిల్లా పరిషత్‌లోని ఖాళీల్లో సర్దుబాటు చేయడం వల్ల తమకు తీవ్ర అన్యాయం జరుగు తుందన్నారు. కావున సిఎం కెసిఆర్ స్పం దించి జిల్లా పరిషత్‌లో ఉన్న పోస్టులను తమకు ఇచ్చి న్యాయం విజ్ఞప్తి చేశారు.



కారుణ్య నియామకాలు చేపట్టాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న అభ్యర్థులు

### నిరుద్యోగ బ్రాహ్మణ యువతీయువకులకు

## ఉపాధికల్పనా నైపుణ్య శిక్షణ

### తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 3, ప్రభాతవార్త :** జిహెచ్ఎంసి పరిధిలో నివాసముంటున్న పేద బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం కలిగి కనీసం పదవ తరగతి పాసైన 18 నుండి 24 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగులైన బ్రాహ్మణ యువతి యువకులకు తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సంస్థలో (ఉపాధి కల్పనా నైపుణ్య) శిక్షణిచ్చి, వారిని జిహెచ్ఎంసి పరిధిలోనున్న పేరొందిన రిటైల్ సంస్థలో ఉపాధి కల్పించుటకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఒక కార్యక్రమ ప్రణాళిక రూపొందించినట్లు పరిషత్తు కార్యనిర్వహణాధికారి యు.రఘురాం మీడియాకు తెలిపారు. దీనిని సంబంధించి జిహెచ్ఎంసి పరిధిలో నివాసం ఉంటున్న బ్రాహ్మణ యువతియువకులు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వెబ్‌సైట్ హెచ్‌టిటిపి://బ్రాహ్మిణ్‌పరిషత్.తెలంగాణ.జీఓవి.ఇన్ ను సందర్శించి అందులో పొందుపరిచిన దరఖాస్తును పూర్తిచేసి, పదవ తరగతి పాస్ సర్టిఫికెట్‌ను జతపరుస్తూ ఈ నెల 18వ తేదీ శుక్రవారం లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువు తేదీలోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పై అర్హతలు కలిగివున్న వారిని మౌకిక ఇంటర్వ్యూకు పిలవడం జరుగుతుందని, మౌకిక ఇంటర్వ్యూలు ఆగస్టు 23వ తేదీ బుధవారం నుండి బొగ్గులకుంటలో ఉన్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ కార్యాలయం ధార్మికభవన్‌లో 3వ అంతస్తులో ఉన్న బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు కార్యాలయంలో జరుపబడతాయన్నారు. అర్హులుగా ఎంపికైన బ్రాహ్మణ యువతియువకులకు టాస్క్ నందు మూడురోజుల ఉచిత మౌకిక శిక్షణ ఇచ్చి ఈ నెల 28 సోమవారం నుండి రిటైల్ సంస్థలో ఉపాధి కల్పించబడుతుందని తెలిపారు. ఉద్యోగంలో అంతర్భాగంగా వారికి మూడువారాలపాటు ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు.

## రైతులకు అసలు, వడ్డీ రుణమాఫీ చేయాలి

### టిపిసిసి అధికార ప్రతినిధి భవానీరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులకు అసలు, వడ్డీతో కలిసి మొత్తం రుణమాఫీ చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి భవానిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గురువారం నుంచి రైతులకు రుణమాఫీ చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటన చేశారన్నారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 మేనిఫెస్టోలో రైతులకు ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించిందన్నారు. ప్రభుత్వం ఇప్పుడు ప్రతి లెక్క తీసి 2018లో లక్ష రూపాయలు ఉన్న రైతులందరికి ఎంత మొత్తం ఉన్నా వడ్డీతో కలిసి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.



కేంద్రమంత్రి రేణుకాసింగ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ తదితరులు

## వాల్మీకి, బోయలను ఎస్టీలో చేర్చండి

### కేంద్రమంత్రి రేణుకాసింగ్‌కు డికె అరుణ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** వాల్మీకి, బోయలను ఎస్టీలలో చేర్చాలని కోరుతూ కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయమంత్రి రేణుకాసింగ్‌కు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, పాలమూరు పార్లమెంటు కన్వీనర్ పవన్‌కుమార్‌తో కలిసి వినతి పత్రం అందించారు. గురువారం ఢిల్లీలోని కార్యాలయంలో రాష్ట్ర వాల్మీకి ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు సైత్ణం కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. వాల్మీకి నాయకులు తమ సమస్యలను కేంద్రమంత్రికి వివరించారు. సానుకూలంగా సమస్యలు విన్న కేంద్ర మంత్రి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మంత్రి స్పందించిన తీరుపై వాల్మీకి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు రామాంజనేయులు, రాములు, బాల మనమ్మ, కృష్ణవేని, దేవదాసు, రాములు, నాగరాజు, నల్లారెడ్డిలు ఉన్నారు.



గురువారం అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు వస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న మంత్రి మంత్రి ప్రశాంత్‌రెడ్డి

# అవయవాలు దానం చేద్దాం.. మరొకరికి జీవితాన్ని అందిద్దాం

## రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 3, ప్రభాతవార్త:** అమ్మ జన్మనిస్తుందని, అవయవదానం పునర్జన్మను ఇస్తుందని, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. 13వ జాతీయ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణా రాష్ట్ర మహిళా కమీషన్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఛైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. మరణానంతరం అవసరమైన వారికి కొత్త జీవితాన్ని అందించడానికి అవయవాలను దానం చేస్తామని అధికారులు ,సిబ్బంది అందరూ కల్సి ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ అవయవ దానం వల్ల ఒక్కరూ పదుల సంఖ్యలో జీవితాలను నిలబెట్టవచ్చనే నిజం తెల్సుకోవాలన్నారు. 2022సంవత్సరంలో బ్రెయిన్ డెడ్ అయిన వారి అవయవాలను దానం చేయడంలో దేశంలోనే తెలంగాణా మొదటి స్థానంలో నిల్చిందని, దీనికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణాకు ,,స్టేట్ విత్ హయ్యస్ట్ నంబర్ ఆఫ్ డీసీజ్డ్ డోనర్స్,,అవార్డును ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీసుకున్న నిర్ణయాల వల్ల, కల్పించిన మౌళిక సదుపాయాలు, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కృషి వల్ల ఈ ఘనత సాధ్యమైందన్నారు. అవయవ దానాన్ని ప్రోత్స హించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా జీవన్ దాన్ అనే సంస్థను ఏర్పాటు చేసిన విషయాన్ని ఛైర్ పర్సన్ ఈ సందర్భంగా గుర్తు చేసారు. అవయవాలు కావాల్సిన వారు ఈ సంస్థలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రాధాన్యతా క్రమం ఆధారంగా సేకరించిన అవయవాలను నిపుణుల పర్యవేక్షణలో అందిస్తారని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ గా వైద్యులు ప్రకటించిన వారి కుటుంబీకులు కూడా ఈ సంస్థను సంప్రదించి తమ వారికి చెందిన అవయవాలను దానం చేయవచ్చని తెలిపారు. ప్రతిఒక్కరూ అవయవ దానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ డైరక్టర్ శారద, సెక్రటరీ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



13వ జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

# రుణాల మాఫీకి రూ.167.59 కోట్లు విడుదల

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, అగస్టు 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వ్యవసాయ రుణాల మాఫీ నిమిత్తం 167.59 కోట్ల రూపాయలను తెలంగాణ సర్కార్ విడుదల చేసిందని ఆ శాఖ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు దీనికి సంబంధించి ఈ నిధులను గురువారం ఆర్థిక శాఖ విడుదల చేసినట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. రుణ మాఫీలో భాగంగా గురువారం 41 వేల రూపాయల వరకూ ఉన్న రైతుల రుణాలకు ఈ నిధులను జమ చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 44,870 మంది రైతులకు ఈ రుణాల బాకాయిలను విడుదల చేయడం జరిగిందని వివరించారు.

# ఉపాధ్యాయుల బదలీలపై సోమవారం విచారణ

## గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దుపై హైకోర్టు తీర్పు రిజర్వ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 3:** ఉపాధ్యాయుల బదిలీలపై స్టే ఎత్తివేయాలన్న ప్రభుత్వ మధ్యంతర పిటీషన్‌పై ఈనెల 7న విచారణ జరుపుతామని హైకోర్టు వెల్లడించింది. టీచర్ల బదిలీల్లో భార్యాభర్తలకు, యూనియన్ల ప్రతినిధులకు ప్రత్యేక పాయింట్లను ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్లు... గురువారంనాడు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం వద్ద విచారణకు వచ్చాయి. గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు చేయాలన్న పిటీషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. జూన్ 11న జరిగిన గ్రూప్1 ప్రిలిమనీర పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కోరుతూ పలువురు అభ్యర్థులు వేసిన పిటీషన్‌పై జస్టిస్ పి.మాధవిదేవి గురువారం మరోసారి విచారణ జరిపారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వివరాలు నమోదు చేయలేదని... హాల్‌టికెట్ నంబరు, ఫోటో లేకుండా ఓఎంఆర్‌షీటు ఇచ్చారన్న అభ్యర్థుల వాదన.

# ఒకరి వెనక ఒకరుగా మాసాయిపేటలో భార్యభర్తలు ఆత్మహత్య

**వెల్దుర్తి(మాసాయిపేట),ఆగస్టు 3, ప్రభాతవార్త:** కుటుంబ కలహాలతో మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో భార్యా, భర్తలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం నాడు చోటు చేసుకుంది. పోలీసులు, కుటింబికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కుటుంబ కలహాలతో భార్య హేమలత (28) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకుంది. భార్య మరణవార్త తట్టుకోలేక భర్త పాశమైన మహేష్(36), తన తండ్రి దర్శన్ ఎదుట రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. గంటల వ్యవధిలోనే భార్యా, భర్తలు మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. వీరికి ముగ్గురు పిల్లలు ఉండగా వారి పిల్లల రోదనలు పలువురి కంటతడి పెట్టించాయి. మధ్యాహ్న సమయంలో మృతుడు మహేష్ తన తమ్ముడు నవీన్‌కు ఫోన్ చేసి తాను రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంటానని సమాచారం ఇచ్చాడని రోదిస్తు తెలిపాడు. ఈ విషయం తండ్రి దర్శన్‌కు తెలుపడంతో మాసాయిపేటలోని శ్రీనివాస నగర్ రైల్వే స్టేషన్ వద్ద వెళ్లి చూడగా మహేష్ కూర్చోని ఉన్నాడని, అంతలోనే కామారెడ్డి నుండి హైదరబాద్‌కు వెళ్తున్న రైలును చూసి నేను ఆత్మహత్య చేసుకుంటానంటూ రోదిస్తూ రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. చేగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని విచారణ చేపట్టారు.



ఆత్మహత్యకు పాల్పడిన హేమలత, మహేష్ (ఫైల్)

# తెలంగాణలో నేడు మోస్తరు వర్షాలు

**హైదరాబాద్, అగస్టు 3, ప్రభాతవార్త :** తెలంగాణలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో కూడిన వార్షలు పడతాయిన తెలిపింది. కాగా రాష్ట్రంలో గడచిన 24 గంటల్లో చిరు జల్లుల నుండి తేలికపాటి వర్షాలు అక్కడక్కడా పడ్డాయని తెలంగాణ ప్లానింగ్ సొసైటీ పేర్కొంది. రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో 2.5 మిల్లీ మీటర్లు, ఆసిఫాబాద్‌లో 0.7 మిల్లీ మీటర్లు, నిజామాబాద్‌లో 0.1 మిల్లీ మీటర్లు, భూపాలపల్లిలో 0.2 మిల్లీ మీటర్లు, వరంగల్‌లో 0.4 మిల్లీ మీటర్లు, హన్మకొండ, కరీంనగర్‌లో 0.2 మిల్లీ మీటర్లు, జనగామలో 0.3 మిల్లీ మీటర్లు, ములుగు, మల్కాజిగిరిలో 0.5 మిల్లీ మీటర్లు మేర స్వల్ప వర్షం పడిందని వెల్లడించింది.



కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కొండా దేవయ్య, ఆర్.విమహేందర్, కృష్ణవేణి తదితరులు

# మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర సంఘం డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మున్నూరుకాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో 24శాతం ఉన్న మున్నూరుకాపులు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50లక్షలకు పైగా ఉంటారని తెలిపారు. వ్యవసాయ కూలీలుగా, రైతులుగా, కౌలు రైతులుగా జీవనోపాధి కొనసా గిస్తున్నారన్నారు. ఇతర కులాల మాదిరిగా తమకు కార్పొరేషన్ లేనందు వల్ల విద్యా ఉద్యోగాలు లేక జీవనం సాగిస్తున్నారన్నారు. మున్నూరుకాపులకు వివిధ పార్టీలు సరైన ప్రాతినిధ్యం కల్పించడం లేదని ఈసారి జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయింపులు చేయాలన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్ళానని కోరారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే అక్కడి కాపులకు ప్రత్యేక నిధులు కేటాయించిందని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమా వేశాల్లో తమ సామా జిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు ప్రత్యేక కార్పొరేషన్ అంశాన్ని ప్రస్తావ నకు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్.వి మహేందర్‌కుమార్, గ్రేటర్ మహిళా అధ్యక్షు రాలు కొత్త కృష్ణవేణి, కాటం పద్మ, తెల్ల హరికృష్ణ, ప్రసాద్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పునరుద్ధరణ పనులు యేళ్లుగా నత్తనడక

- కడెం ప్రాజెక్టుకు అదనపు గేట్ల ఏర్పాటు అనివార్యం
- మత్స్యకారులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం
- ఇసుక మేట భూములకు ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం
- శాసన మండలిలో జీవన్ రెడ్డి ధ్వజం

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** వరద ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో యేళ్లుగా నత్తనడక నడుస్తున్నాయని, కడెంకు అదనపు గేట్లు పెట్టాలని, వ్యవసాయ క్షేత్రాలలో ఇసుకమేట వేసిన రైతులకు ఎకరాకు 50వేల నష్టపరిహారం ఇవ్వాలని శాసనమండలి కాంగ్రెస్ పక్షనాయకుడు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం శాసనమండలిలో వరదపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం వరదలకు జగిత్యాల జిల్లా భీర్‌పూర్ మండలంలోని రోళ్ళవాగు తెగిపోయిందని నేటికి మరమ్మతులు జరుపలేదని ఆయన ధ్వజమెత్తారు. రోళ్ళవాగు తూములకు కనీసం షెట్టర్లు పెట్టినా మత్స కార్మికులకు జీవనోపాధి కలిగేదని ఆయన అన్నారు.

తెలంగాణలో వరదల వల్ల మత్సకారుల బ్రతుకులు ఆగమైనాయని ఆయన చెప్పారు. టమోటా ధరలు 200 వందలు ఉంటే చేపల ధర కిలోకు 100 రూపాయలకు పడిపోయిందని మత్సకార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు. వరదల వల్ల ఉత్తర తెలంగాణలో భూముల ఆనావాళ్ళు కూడా కనపడనంతగా ధ్వంసం అయినాయని ఎకరాకు 15వేలు 20 వేలు నష్టపరిహారం ఇచ్చినా సరిపోవని ఇసుకమేట వేసిన వ్యవసాయక్షేత్రాలకు ఎకరాకు 50వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇండ్లుకూలిపోయిన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. వరంగల్ లో భీభత్సం జరిగిందని వెంటనే వారికి ఇండ్లను మంజూరు చేయాలని ఆయన కోరారు. కుప్టిప్రాజెక్టు కట్టి కడెం నీటి ప్రవాహం తగ్గించాలని అదే విధంగా కడెంకు ఇపుడు వున్న 18 గేట్లకు అదనంగా గేట్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కడెం ప్రాజెక్టు దిగువన ఉన్న గ్రామాల ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నారని ఆయన గుర్తుచేశారు. రబీ సీజన్‌లో అకాలవర్షం పడగా పంట నష్ట పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. కండ్లకలక వ్యాధులు వస్తున్నాయని ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. బిజెపిమద్దతుదారైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో వరద సహాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అరకొర నష్టపరిహారంతో చేతులు దులుపుకోవద్దని ఆయన కోరారు. ముఖ్యమంత్రి వదర ప్రాంతాలను సందర్శించాల్సి వుండేదని ఆయన అన్నారు.

# బ్యూటీపార్లర్‌లో మహిళకు నూనె రాయగానే జుట్టంతా ఊడింది!

**హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి), ఆగస్టు 3, ప్రభాతవార్త:** అందం ఒక మకరందం నాటి మాట...నేడు అందం కోసం బ్యూటీ పార్లర్‌కు వెలితే..ఎవరి జుట్టుకైనా అయిల్ పెట్టగానే ఉన్న జుట్టు ఊడి పోతున్న సంఘటనలు అనేకం జరుగుతున్నాయి. అలాంటి సంఘటనే గురువారం అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిరాగ్ అలీలైన్‌లో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం..చార్మినార్ ప్రాంతానికి చెందిన నీజ్(35), భర్త ఇబ్రహీంతో కలిసి చిరాగ్‌అలీ లైన్‌లో ఉన్న బ్యూటి పార్లర్‌కు వెళ్లారు. బ్యూటి పార్లర్ యాజమాన్ని నజ్రీన్ జీవ్, నీజ్‌కు తలకు ఆయిల్ పెడుతుండగా జుట్టు రాలిపోతుంది. ఇది గమనించిన భర్త ఇబ్రహీం తన భార్యనీజ్ హెయిర్ వెంట్రుకలు పోవడం చూసి ఒకసారిగా షాక్ గురయ్యాడు. దీనికి కారణమైన బ్యూటి పార్లర్ బ్యూటిషీయన్‌పై భార్య, భర్తలు స్థానిక అబిడ్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన సంఘటనపై బ్యూటి పార్లర్ యాజమానిపై ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. భర్తకు అందంగా కనిపించాలని బ్యూటి పార్లర్‌కి వెళ్లిన భార్య చేసిన ప్రయత్నం బెడి కోట్టి కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా ఆ మహిళకు ఆయిల్ పెట్టగానే ఉన్న జుట్టు మొత్తం ఊడిపోయింది. బ్యూటీ పార్లర్ యాజమానులు అప్రమత్తంగా ఉండాల్సి అవసరం ఎంతైనా ఉంది.



ప్రసంగిస్తున్న తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్

# మద్యం టెండర్లలో ఆంధ్ర లిక్కర్ లాబీని నిరోధించాలి

## తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 3, ప్రభాతవార్త:** మద్యం టెండర్లలో ఆంధ్ర లిక్కర్ లాబీని అరికట్టాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం చిక్కడపల్లిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో కమిటీ కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ ఛైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్, పోతగాని ఐలన్‌గౌడ్ మాట్లాడారు. ప్రతి యేటా ఆంధ్రలో ప్రభుత్వమే వైన్స్‌లను నిర్వహించడం వల్ల అక్కడి పెట్టుబడిదారులు తెలంగాణలో వారి బినామీల పేరుతో వైన్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆధిపత్యం చెలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణలోని 17 డిస్టరీలు, బాటిలింగ్ ప్లాంట్‌లు అన్ని ఆంధ్ర పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్నాయన్నారు. వైన్స్‌లో రిజర్వేషన్‌లు ఇచ్చిన ప్రభుత్వం ఎలాంటి సబ్సిడీ ఇవ్వడం లేదని అన్నారు. టెండర్లలో రుసుము లేకుండా సబ్సిడీతో కూడిన రిజర్వేషన్‌ను బేషరతులగా అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కర్ణాటక, మహారాష్ట్రలో ఏడాదికి 7 లక్షలు, బెంగాల్‌లో 3లక్షలు, రెంటల్ కొనసాగుతుంటే తెలంగాణలో రూ.50 నుంచి రూ.1.10కోట్ల వరకు రెంటల్ వసూలు చేయడం బాధాకరమన్నారు. మహారాష్ట్రలో దేశీదార్, బండారి, ఎస్సీ, ఎస్టీ మరాఠీలకు 30శాతం కమిషన్‌తో పాటు శాశ్వత లైసెన్సులు ఇస్తున్నారని, అదే తరహాలో తెలంగాణలో అమలు చేయాలని డిమూండ్ చేశారు.

# నేడు కాంగ్రెస్ పిఎసి సమావేశానికి కెసి వేణుగోపాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 3:** కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ(పిఏసీ) సమావేశం శనివారం గాంధీభవన్‌లో జరగనుంది. ఈ సమావేశానికి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్‌తో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే హాజరుకానున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించే వ్యూహాలపైన చర్చించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ పరిస్థితి, ఎన్ని నియోజక వర్గాలలో బలంగా ఉంది. బలహీనంగా ఉన్న నియోజకవర్గాలెన్ని అనే వాటిపైన చర్చించే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీలో చేరికల అంశంతో పాటు నాయకుల మధ్య నెలకొన్న విభేదాలపైన కూడా చర్చించి... సమన్వయంతో పని చేసే విధంగా కెసీ వేణుగోపాల్ సూచనలు చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. శుక్రవారం పీసీసీ ప్రచార కమిటీ సమావేశం కూడా కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్ అధ్యక్షతన గాంధీభవన్‌లో జరగనుంది. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్కతో పాటు ప్రచార కమిటీ సభ్యులు హాజరవుతారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అనుసరించే వ్యూహాలపై చర్చించనున్నారు.

# శాసనసభ వేదికగా పిఆర్సీ ప్రకటించే అవకాశం

## సిఎం కెసిఆర్‌ను కలిసిన టిఎన్‌జిఒ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 3:** తెలంగాణలో రెండో పిఆర్సీ ఏర్పాటు దిశగా ప్రభుత్వం సిద్ధమవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ వ్యవహారాల సమావేశాల తొలిరోజే సిఎం కెసిఆర్ అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో టిఎన్జీవోలు, టిజీవోల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నేతలు ఉద్యోగుల పే రివిజన్ కమిషన్ ఏర్పాటు, హెల్త్‌కార్డుల అంశాలపై చర్చించారు. అనంతరం ఉద్యోగ జేఏసీ నేతలు పిఆర్సీతో పాటు ఐఆర్(మధ్యంతర భృతి) కూడా ప్రకటిస్తామని సిఎం కెసిఆర్ తమకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. అదేవిధంగా ఉద్యోగులకు మెరుగైన ఆరోగ్య పథకాన్ని కూడా అమలుకు సిద్ధంగా ఉన్నారని తెలిపినట్లు ప్రకటించారు. వీలైతే శాసనసభ వేదికగా ఈరోజు లేదంటే శనివారంనాడు పిఆర్సీపై, ఐఆర్‌పై సిఎం కెసిఆర్ ప్రకటన చేసే అవకాశం ఉంది. తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఛైర్మన్ మామిళ్ల రాజేందర్, సెక్రటరీ జనరల్ మమత, టిజీవో ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, టిఎన్జీవో ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, టిఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణగౌడ్‌లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి సిఎం కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా రెండో పిఆర్సీని ఏర్పాటు చేసి 2023 జూలై 1 నుంచి అమలయ్యేలా ఐఆర్‌ను ప్రకటించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల్లోగా ఉత్తమ ఫిట్‌మెంట్‌తో పాటు అనేక సమస్యలను కారణమవుతున్న ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌ను కూడా ఉద్యోగులకు అనుకూలంగా ప్రభుత్వం ప్రకటించనుంది. పిఆర్సీ కమిటీ కోసం సినీయర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారుల పేర్లను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

# మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని నేనే నిర్ణయిస్తా: మంత్రి మల్లారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 3:** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరుండాలో తానే నిర్ణయిస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో కిచ్చెనగారి లక్ష్మారెడ్డికి టికెట్ తానే ఇప్పించినట్లు చెప్పారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ పెద్దల్లో తనకు స్నేహితులు ఉన్నాఉరని పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాల అనంతరం లాబీలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలకు డబుల్ బెడ్ రూమ్ అంశం తప్ప మాట్లాడేందుకు మరొకటి లేదని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ప్రజలు తాను చేసిన అభివృద్ధిని మరిచిపోయి... ప్రతిపక్షాలు రెచ్చగొట్టే మాటలు వింటున్నారని పేర్కొన్నారు. మంత్రివర్గ విస్తరణ ఉంటే తన పదవి ఊడుతుందని కొందరు ప్రచారం చేశారన్నారు.

# ఈయేడాది చివరి నాటికి సింగరేణిలో 4 కొత్త ప్రాజెక్టులు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** సింగరేణి సంస్థ ఈ ఏడాది చివరి నాటికి కొత్తగా 4 ఓపెన్ కాస్ట్ గనులను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. తద్వారా ఈ ప్రాజెక్టుల నుండి 200 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీ నికి సంబంధించి సింగరేణి సిఎండి ఎన్ శ్రీధర్ గురువారం హైదరాబాద్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కొత్త వాటిల్లో ఒడిశాలోని నైనీ బ్లాక్, తెలంగాణలోని కొత్తగూడెంలోని వీకే కోల్ మైన్, ఇల్లందులోని రొంపేడ్ ఓపెన కాస్ట్, బెల్లంపల్లి లోని గోలేటి ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయని తెలిపారు. ఈ కొత్త గనులకు ఆర్ అండ్ ఆర్, అటవీ అనుమతులు తదితర వాటిని అధిగ మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీటితోపాటు రానున్న ఐదు సంవత్స రాల్లో ప్రారంభించాల్సిన అంశాలపై కూడా చర్చించారు.

# బిజెపి అసెంబ్లీ అభ్యర్థులను ఇంకా నిర్ణయించలేదు

## పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, అగస్టు 3, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ అభ్యర్థులు నిర్ణయించినట్లు పలు కథనాలు వస్తున్నాయని, ఈ కథనాలకు ఎలాంటి ఆధారం లేదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక గురించి పార్టీలో ఇంత వరకు ఎలాంటి చర్చ జరగలేదన్నారు. పార్టీ అసెంబ్లీ అభ్యర్థులను ఖరారు చేస్తే అధికారికంగానే ప్రకటిస్తుందన్నారు. పార్టీ కార్యకర్తలు ఇలాంటి కల్పిత కథనాల పట్ల ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# అపార నష్టం.. అంతులేని కష్టం

≫ సత్యార్థి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్ పెండిచర్ డిప్యూటీ సెక్రటరీ అనిల్ గైరోల, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ రమేష్‌కుమార్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ డిప్యూటీ డైరెక్టర్ భయా పాండే, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ శ్రీనివాసులు, ఆయిల్ సీడ్స్ డైరెక్టర్ డాక్టర్ పొన్నుస్వామి, ఐఈఎస్ రీజినల్ అధికారి ఎస్‌కే కుష్వా అధికారుల బృందం బూర్గంపహాడ్, అశ్వాపురం మండలాల్లో పర్యటించారు. బుధవారం రాత్రి ఐటిసికి చేరుకున్న అధికారులు గురువారం ఉదయం భారీ వర్షాలు, గోదావరి వరదల వలన జరిగిన నష్టాలపై ఐటీడీఏ సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక భారీ వర్షాలకు, గోదావరి వరదలకు దెబ్బతిన్న ఇళ్లు, రహదారులు, పంటలు, లింకు రోడ్లు, పశుసంపద, మిషన్ భగీరథ పథకాలు, ఇరిగేషన్ చెక్ డ్యాంలను వివరించారు. అనంతరం బూర్గంపహాడ్ మండలం, గ్రామంలో పులేరువాగు, కొల్లుచెరువులు, గోదావరి వదరల వల్ల దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించారు. రైతులతో ముఖాముఃఖి అయ్యారు. అనంతరం బూర్గంపహాడ్ నుండి కుక్కునూరు వెళ్లే రహదారిలో కోతకు గురైన రహదారిని పరిశీలించారు. అక్కడి నుండి అశ్వాపురం మండలం ఆనందాపురంలో పర్యటించి, దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక గత నెలలో కురిసిన భారీ వర్షాలు వల్ల అధిక వర్షపాతం నమోదైనట్లు వివరించారు. భారీ వర్షాలు, గోదావరికి ఎగువ నదుల నుండి వచ్చిన వరదల కారణంగా గత నెల 20వ తేదీన భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు వరద వచ్చినట్లు తెలిపారు.

తదుపరి 26వ తేదీ నుండి 28వ తేదీ మూడవ ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహించినట్లు చెప్పారు. వర్షాలు, గోదావరి వరదల వల్ల జిల్లాలోని 11 మండలాల పరిధిలోని 84 గ్రామాలు ముంపుకు గురైనట్లు తెలిపారు. ముంపుకు గురైన గ్రామాల ప్రజలను 44 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. ముంపుకు గురైన 4454 కుటుంబాలకు చెందిన 14081 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి, ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా రక్షణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మూడు ఎన్డీఆర్ఎఫ్ టీములు, ఒక హెలికాప్టర్ అత్యవసర సేవలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

**హైదరాబాద్(కంటోన్మెంట్), ఆగస్టు 3, ప్రభాతవార్త:** రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతు మృతి చెందిన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ నెల 2వ తేదీన తండ్రితో కలిసి బైక్‌పై వెళ్తుండగా రోడ్డుపై ఉన్న గుంతను తప్పించబోగా బైక్ అదుపుతప్పి కిందపడ్డారు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఢీసిఎం వై ష్ణవిని ఢీ కొట్టడంతో తండ్రి, కూతురికి తీవ్రగాయాలపాలైయ్యారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున వైష్ణవి మృతి చెందింది. తండ్రి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

అల్వాల్ ఖానాజీ గూడకు చెందిన విజయ్ కుమార్ ప్రతి రోజు కుమార్తె వై ష్ణవిని బైక్‌పై బోయిన్‌పల్లి బస్టాప్ వద్ద వదిలేస్తాడు. వై ష్ణవి అక్కడి నుంచి కూకట్‌పల్లిలోని డిగ్రీ కాలేజ్‌కివెళ్తుంది. రోడ్డు ప్రమాదంలో వైష్ణవి మృతి చెందడంతో ఖానాజీగూడ పరిసర ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ కేసును బోయిన్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మత్స్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

## ఆందోళన కార్యక్రమాలు ప్రారంభం

**హైదరాబాద్, అగస్టు 3, ప్రభాతవార్త :** మత్స్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనా కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం నుండి ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు మత్స్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, ఏసుదాసు తెలిపారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఉదయం 10.30 గంటలకు మాసాబ్ ట్యాంక్ ప్రాంతంలోని మత్స్య శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రారంభమైన శాసనసభ సభ సమావేశాల్లోనే ఈ నిర్ణయం తీసుకుని మత్స్య శాఖలో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు.



# మెగాస్టార్ తో స్ర్కీన్ పంచుకోవటమే ఒక అదృష్టం

**మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ అవైటెడ్ మెగామాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో తమన్నా, కీర్తిసురేష్, సుశాంత్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర ఈభారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో సుశాంత్ మీడియాతో మాట్లాడారు.**

**సెకండ్ ఇన్నింగ్స్ చాలా జోరుగా ఉన్నట్టుగా ఉంది?**

నేను ఇన్నింగ్స్ అలా ఏం అనుకోలేదు.. నేను మామూలుగా ఆడేది టెస్ట్ మ్యాచ్( నవ్వుతూ).. ఏదీ ప్లాన్ చేసింది కాదు.. హీరో, గెస్ట్‌రోల్, సపోర్టింగ్ రోల్ ఇలా అన్నీ నాకు నచ్చిన పాత్రలు చేస్తున్నాను.. అల వైకుంఠపురములో బన్నీత్రివిక్రమ్ గారితో పనిచేశాను.. చాలా కొత్తగా చూపించారు.. చాలా నేర్చుకున్నాను. అలాగే రావణాసురలో కూడ డిఫరెంట్‌గా చేస్తున్నాను. భోళాశంకర్ విషయానికొస్తే.. చిరంజీవిగారితో పనిచేయాలనే ఆలోచనే చాలా ఎక్సయిటింగ్ నాకు. చిన్నప్పటి నుంచి చిరంజీవి గారి సినిమాలు చూస్తు ఆయనకు అభిమాలుగా పెరిగాం.. చిన్నప్పటి నుంచి ఆయన డ్యాన్స్ అంటే పిచ్చి.. చిన్నపుడు ఆయన సాంగ్ షూటింగ్‌కు రెండుమూడు సార్లు వెళ్లాను. ఆయన డ్యాన్సులు చూస్తూ ప్రాక్టీసున చేసేవాడిని.. మెహర్ రమేష్‌గారు ఫోన్‌చేసి ఈ సినిమా గురించి చెప్పారు.చాలా నచ్చింది. అందులోనూ ఒక సాంగ్ కూడ ఉంటుందని చెప్పారు.. మెగాస్టార్ తో స్ర్కీన్ పంచుకోవటమే ఒక అదృష్టం.. ఆయనతో డ్యాన్స్ చేసే అవకాశం ఎంతమందికి వస్తుంది.. అందుకే మెహర్ రమేష్‌గారు చెప్పినపుడే చిరంజీవిగారితో డ్యాన్స్ స్టెప్పులు ఉండాలనీ ఆయన దగ్గ మాట తీసుకున్నారు..సినిమా కోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఉన్నాను.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఇది చిరంజీవిగారు, కీర్తిసురేష్.. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా ఉండే మూవీ.. ఇందులో నాది క్యామియో రోల్.. నా పాత్ర చాలా చార్మింగ్‌గా ఉంటుంది. చిరంజీవిగారు కీర్తి సురేష్, తమన్నాతో నాకు కీలకసన్నివేశాలు ఉంటాయి.. ఈసినిమా షూటింగ్ ను చాలా ఎంజాయ్ చేశాను.. నా మొదటి సినిమా హీరోయిన్ తమన్నా భోళాలో మాత్రం బ్రదర్ సిస్టర్‌గా చేశాం.. కీర్తి సురేష్ గారితో సీన్స్ చేస్తున్నపుడు కూడ చాలా ఇంట్రెస్టింగ్‌గా అన్పించింది.. చిరంజీవిగారితో సీన్స్ చేస్తున్న పుడు మాత్రం చాలా ఎక్సయిట్‌మెంట్ అన్పించింది.. ఆయనలోని ప్రత్యేకత ఏంటంటే.. అందరితో సరదాగా ఉంటూ జోక్స్ వేస్తూ అందరినీ కంఫర్ట్‌జోన్‌లో ఉంచుతారు.. ఇందులో ఆయ న టాక్సీ డ్రైవర్‌గా ఉండగా, ఒక సీన్ చేశాం . అందులో నేను ప్యాసింజర్ని ఆయన డోర్ తీస్తుంటే నాకు ఏదోలా అన్పించింది.. నేనే డోర్ తీసి బయటికి వస్తుంటే.. 'ఇందులో నీ గౌవరం కన్పించింది. నేనే తీయాలి.. అని చాలా వివరంగా చెప్పారు.. అంత ఫ్రీడమ్ ఇచ్చిన తర్వాత నేను ఒక కంఫర్ట్‌ఫుల్ జోన్‌లోకి వచ్చాను.. అలాగే చివరల్లో పాట షూటింగ్‌ని ఎంజాయ్ చేశాను.

**మెగాస్టార్‌తో సాంగ్‌షూటింగ్ అన్నపుడు మీ పరిస్థితి ఏంటి?**

శేఖర్ మాస్టర్‌కి ఫోన్ చేశాను (నవ్వుతూ).. నిజానికి నేను డ్యాన్స్ సాంగ్ చేసి చాలా రోజులైంది.. నా బాడీ యూజ్ కోసం శేఖర్ మాస్టర్ టీంతో రెండు గంటలు ప్రాక్టీస్ చేశాను. సెట్స్‌లోకి వెళ్లిన తర్వాత కూడ ప్రాక్టీస్ చేస్తున్నారు. చిరంజీవిగారు మాత్రం కూర్చొని మైండ్‌లో ప్రాక్టీస్ చేసేస్తు న్నారు. తమన్నా కీర్తి కూడ మంచి డ్యాన్సర్లు.. నలుగురం ఫ్రేమ్‌లో ఉన్నపుడు నా మూలంగా స్టెప్ మార్చకూడదు.. కదా. అందుకే ప్రతి స్టెప్‌ని చాలా జాగ్రత్తగా ప్రాక్టీస్ చేసుకుని చేశాను.. సాంగ్ చాలా బాగా వచ్చింది.. కలర్‌ఫుల్‌గా ఉంది.. సినిమాలో ఈ పాట ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది.

**ఇంట్లో వాళ్ల రియాక్షన్ ఏంటి? చిన్నమామయ్య ఏమన్నారు?**

చిరంజీవిగారి సినిమాలో చేస్తున్నానని చిన్నమామయ్యతో చెప్పాను. చాలా హ్యాపీగా ఫీలయ్యారు.. ముఖ్యంగా డ్యాన్స్ సాంగ్ గురించి చెప్పినపుడు చాలా ఆనందంగా ఫీలయ్యాను..

**కీర్తిసురేష్‌తో పెయిర్‌గా చేయటం ఎలా అన్పించింది?**

కీర్తి అద్భుతమైన నటి.. మహానటి సావిత్రి బయోపిక్‌తో అందరి మనసులో చెరగని ముద్ర వేశారు. భోళాశంకర్‌లో మా కెమిస్ట్రీ నాచురల్‌గా వచ్చింది.. మంచి ఫ్రెండ్సయ్యాం.. అది మీకు తెరపై కన్పిస్తుంది.

**చిరంజీవిగారితో సీన్స్ చేస్తున్నపుడు మాత్రం చాలా ఎక్సయిట్‌మెంట్ అన్పించింది.. ఆయనలోని ప్రత్యేకత ఏంటంటే.. అందరితో సరదాగా ఉంటూ జోక్స్ వేస్తూ అందరినీ కంఫర్ట్ జోన్‌లో ఉంచుతారు.. ఇందులో ఆయన టాక్సీ డ్రైవర్‌గా ఉండగా, ఒక సీన్ చేశాం... అందులో నేను ప్యాసింజర్‌ని ఆయ న డోర్ తీస్తుంటే నాకు ఏదోలా అన్పించింది.. నేనే డోర్ తీసి బయటికి వస్తుంటే.. 'ఇందులో నీ గౌవరం కన్పించింది? నేనే తీయాలి.. అని చాలా వివరంగా చెప్పారు.**



**సోలో హీరోగా కెరీర్‌ని ఏవిధంగా ప్లాన్ చేస్తున్నారు?**

రెండు కథల మీద వర్క్ జరుగుతోంది.. ఈసినిమా విడుదల తర్వాత అనౌన్స్‌చేస్తాం.

**డ్రీమ్ రోల్స్ ఉన్నాయా?**

ఒకదానికొకటి ప్రత్యేకంగా ఉండే పాత్రలు చేయాలని ఉంది.. ఇపుడు జరుగుతున్న రెండు కథలు కూడ ఇప్పటి వరకూ నేను చేయని పాత్రలే.. వాటిలో చాలా భిన్నంగా కన్పిస్తాను.

# తెలుగు మ్యూజికల్ వీడియో

తెలుగు సినిమాలాగే మ్యూజిక్ కల్చర్‌కూడ అద్భుతంగా ఎదుగుతోంది.. అనుపమ పరమేశ్వరన్ నటించిన న్యూ ఏజ్ మ్యూజిక్ వీడియో ఆసక్తికరంగా కన్పించటమే కాకుండా మ్యూజిక్ కల్చర్‌ని న్యూ లెవల్ తీసుకెళ్తుందని భరోసా ఇస్తోంది. ఈపాటకు డెన్నిస్ నార్టన్ సంగీతం అందించారు.. ఈ పాటకు రిచర్డ్ ప్రసాద్ దర్శకత్వం వహించారు. ప్రముఖ గాయని విన్మయి శ్రీపాద పాడగా,



ఎ.వసంత్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. పద పద అని సాగే ఈ పాట టోక్యోలో చిత్రీకరించబడిన మొదటి సౌత్ ఇండియన్ మ్యూజిక్ వీడియో ఇది. బాబీ ఫిల్మ్స్, అయేరాస్టూడియోస్, యురూబీ నాజ్ నిర్మిస్తున్నారు. సాహిత్యం కృష్ణకాంత్ అందించారు.. అనుపమ పరమేశ్వరన్ జపనీస్ అవతార్‌లో ముఖ్యమంగా కిమోనోలో చాలా అందంగా ఉంది.. ఆమె తన బబ్లీ స్టైల్‌తో అద్భుతంగా కన్పించింది. మ్యూజిక్ వీడియో ఎక్సయిటింగ్‌గా ఉంది..

# అదే ప్రేమను ప్రేక్షకులు అందిస్తారని భావిస్తున్నా: విక్రాంత్

విక్రాంత్, మెహరీన్, రుక్సర్ థిల్లార్ హీరోహీరోయిన్లుగా భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ 'స్పార్క్ లైఫ్'.. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం తెరకెక్కుతోంది.. విక్రాంత్ హీరోగా నటిస్తూ ఈసినిమాను డైరెక్టుచేశారు. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఈ సినిమా టీజర్‌ను తాజాగా యూనిట్ విడుదల చేసింది.. ఈ కార్యక్రమంలో నటుడు గురు సోమసుందరం మాట్లాడారు. నాకు చాలా సంతోషంగా ఉంది.. ఈ సినిమాలో చేయటం,, విలన్‌గా నటించానని అన్నారు. అంతేకాదు నేనే ఈసినిమాలో డబ్బింగ్ చెప్పమని అన్నారు.. విక్రాంత్‌రెడ్డితో పనిచేయటం చాలా మంచి ఎక్స్‌పీరియన్స్ అన్నారు. హీరోయిన్ రుక్సార్ మాట్లాడుతూ, ఇండస్ట్రీలో బ్యాక్‌బోన్‌గా ఉన్న చాలా మంది ఇక్కడికి రావటం ఆనందంగా ఉందన్నారు. స్పార్క్ చాలా మంచి సినిమా అన్నారు. కథ చాలా డిఫరెంట్‌గా ఉంటుందన్నారు.. ఫ్రెష్‌మైండ్‌తో చేసిన సినిమా అన్నా



రు. ప్రతిభావంతులైన నటీనటులు ఈసినిమాకు పనిచేశారని అన్నారు. హీరోయిన్ మెహ్రీన్ మాట్లాడుతూ, చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడకు వచ్చినందుకు చాలా రోజుల తర్వాత ఈ స్టేజ్ మీద ఉన్నందుకు హ్యాపీగా ఉందన్నారు. స్పార్క్ నాకు చాలా ముఖ్యమైన సినిమా అన్నారు. ఈసినిమాలో భాగమైనందుకు చాలా ఆనందగా ఉందన్నారు. కార్యక్రమంలో అన్వేష్‌రెడ్డి, అనంత శ్రీరామ్, నవీన్ ఎర్నేని, మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగుతుర్తి ఎమ్మెల్యే కిశోర్, సీనియర్ నిర్మాత సి.అశ్వినీదత్, మ్యూజిక్ డైరెక్టర్ హేషం అబ్దుల్ వహాబ్,టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు. హీరో, దర్శకుడు విక్రాంత్ మాట్లాడారు నేను సినిమా లవర్‌గా స్పార్క్ సినిమాను స్టార్ చేశానని అన్నారు. విచ్చేసిన అతిథులుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. నేను ఎంత ప్రేమతో అయితే సినిమా చేశానో అదే ప్రేమను ప్రేక్షకులు ఆదరిస్తారని భావిస్తున్నానని అన్నారు.

# 'దొంగోడే దొరగాడు' అంటోన్న 'బెదురులంక 2012'

కార్తికేయ గుమ్మకొండ, డీజే టిల్లు, ఫేమ్ నేహాశెట్టి జంటగా నటించిన ఎంటర్‌టైనరన 'బెదురులంక 2012'. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం3గా రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించారు.. సి.యువరాజ్ సమర్పకులు,క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆగస్టు 25న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. వెన్నెల్లో ఆడపిల్ల.. సొల్లుడా శివ.. పాటలను ఇప్పటికే విడుదల చేశ్వారు..తాజాగా సినిమాలో మూడో పాట దొంగోడే దొరగాడే. పాటను విడుదల చేశారు. ఈ గీతాన్ని సాహితి ఆలపించారు. కిట్టూ విస్సాప్రగడ రచించారు. మణిశర్మ సంగీతం అందించారు.. పల్లెటూళ్లలో ఏం జరుగుతుందో చూపించినట్టు లిరికల్ వీడియో చూస్తుంటే అర్థం అవుతోంది.. చిత్ర దర్శకుడు క్లాక్స మాట్లాడుతూ, ఒక ఊరి ప్రజల్లో ఉన్న అమాయకత్వాన్ని దేవుని మీద ఉన్న భక్తిని గమనించిన కొందరు మోసగాళ్లు మూఢ నమ్మకాల పేరుతో ప్రజలను ఎలా దోచుకుంటున్నారనేది ఈపాటలో చూపించామని అన్నారు. కథలో భాగంగా వస్తుందని అన్నారు. ప్రేక్షకులకు వినోదం అందించటంతో పాటు వారితో ఓ ఆలోచన రేకెత్తించే పాట ఇది అని అన్నారు. చిత్ర నిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ, మేం విడుదల చేసిన పాటలకు ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల్లో మంచి స్పందన వస్తోందన్నారు.. సినిమాపై క్రేజ్ నెలకొందన్నారు. విడుదలకు నెల ముందు బిజినెస్ అంతా క్లోజ్ అయ్యిందన్నారు. మణిశర్మగారికి ధన్యవాదాలు అన్నారు.



# మూవీ కోసం మత్స్యకార కుటుంబాలతో హీరో నాగచైతన్య, బన్నీవాసు భేటీ

యువసామ్రాట్ నాగచైతన్య తన చేయబోయే చిత్రం కోసం శ్రీకాకుళంజిల్లాలోని ఒక గ్రామాన్ని సందర్శించి మత్స్యకారులను కలిశారు.. వారి కుటుంబాలను కలిసి వారి సంస్కృతి, జీవనశైలిని అర్థంచేసుకున్నారు.. ఈ పాత్రకోసం చాలా జాగ్రత్తలను నాగచైతన్య తీసుకుంటున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు కార్తికేయ-2తో పాన్ఇండియా బ్లాక్‌బస్టర్‌ను అందించిన చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు.. ఎన్‌సి23 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈక్రేజీ ప్రాజెక్టు త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. టాలీవుడ్





ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీవాసు నిర్మించనున్నారు. ఎన్‌సి23 ప్రీప్రొడక్షన్ పనులుశరవేగంగా జరుగుతున్నాయి.. మేకర్స్ ఈనెలలో షూట్‌ను ప్రారంభించాలని ప్లాన్ చేసున్నారు.. నాగచైతన్య, చందూ మొండేటి , బన్నీవాసు తాజాగా వైజాగ్ వెళ్లారు. కాగా శ్రీకాకుళం జిల్లా గార మండలం కె.మత్స్యలేశం గ్రామానికి గురువారం వెళ్లి అక్కడి మత్స్యకారుల కుటుంబాలను కలిశారు.. ఈసందర్భంగా నాగచైతన్య మీడియాతో మాట్లాడారు. 6 నెలల క్రితం చందూ ఈ కథనుచెప్పారని అన్నారు. చాలా ఎగ్జయిట్ అయ్యానని అన్నారు.. యదార్థ సంఘటనల ఆధారంగా కథను డెవలప్ చేశారని తెలిపారు. వాసు, చందూ ఈ కథపై రెండేళ్లుగా వర్క్‌చేసున్నారని తెలిపారు. కథ చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందని, మత్స్యకారుల జీవనశైలి తెలుసుకోవటానికి ఇక్కడకు వచ్చామని అన్నారు. ప్రీప్రొడక్షన్ పనులు ఈ రోజు మొదలవుతున్నాయనితెలిపారు. కార్యక్రమంలో చందూ మొండేటి, నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ, ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని అన్నారు.




# రామ్ పోతినేని, శ్రీలీల 'స్కంద' గీతం



బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్కంద.. విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రం టైటిల్ గ్లింప్స్ రామ్‌ని మనుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. మేకర్స్ ఇపుడు సినిమా మ్యూజికల్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు.. ఫస్ట్‌సింగిల్ ..నీ చుట్టు చుట్టు పాట విడుదలైంది.. కంపోజర్ థమన్ మాస్ బీట్‌లతో రిథమిక్‌గా ఉండే క్రేజీ లిరిక్స్‌తో పెప్పీ, మాస్ ట్యూన్‌ను కంపోజ్ చేశారు. పాట మూడ్ టెంపోను ఎనర్జిటిక్‌గా చేశారు.. రామ్ ఎనర్జీ, శ్రీలీల గ్లామర్ పాటను మరోస్థాయికి తీసుకెళ్లాయి.. శ్రీలీల, రామ్ ఎనర్జీని మ్యాచ్ చేసింది.. ఇద్దరూ ఎలిగెంట్ డ్యాన్సులతో ఆకట్టుకున్నారు. కాస్ట్యూమ్స్ కలర్‌ఫుల్‌గా ఉన్నాయి.. శ్రీనివాస్ సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్‌సౌత్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

# 'ఈ సిరీస్‌ను ఒక సినిమాలా ఆపకుండా చూస్తారు'

జేడీ చక్రవర్తి, ఈషారెబ్బా, రమ్య నంబీషన్,కమల్ కామరాజ్ తదితరులు ముఖ్యపాత్రలో నటించిన దయా వెబ్‌సిరీస్ ఈనెల 4న డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కానుంది.. శ్రీకాంత్ మొహతా, మహేంద్ర సోని నిర్మిస్తున్నారు. ఈ వెబ్‌సిరీస్‌ను దర్శకుడు పవన్ సాదినేని తెరకెక్కిస్తున్నారు. ఈ వెబ్‌సిరీస్ ప్రీరిలీజ్ ఈవెంట్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. హీరో జేడీ చక్రవర్తి మాట్లాడుతూ, దయా వెబ్‌సిరీస్‌లోని ప్రతి ఎపిసోడ్ ప్రశ్నలతో ముగస్తుందన్నారు. ఈ ప్రశ్నలన్నీ కన్ఫ్యూజన్ క్రియేట్ చేయవు అని అన్నారు. ఇంట్రెస్ట్ కల్గిస్తాయని తెలిపారు. దయా కథ ఒక సీజన్‌తో ఆగదని, సెకండ్‌సీజన్ కోసం మీరు వెయిట్ చేస్తూనే ఉంటారని అన్నారు. అలాగే సెకండ్ సీజన్‌కు మీరే కథలు ఊహించుకుంటారని అన్నారు. ఈ సిరీస్‌లో చివరి సీన్‌తో నా ఫస్ట్ సీన్ షూటింగ్ పవన్ చేశారన్నారు. ఈ కథ మీద ఆయనకున్న గ్రిప్ అలాంటిది అని అన్నారు. నేను అన్ని భాషల్లో మంచి దర్శకులతో పనిచేశానని, మా గురువు వర్మ తర్వాత నేను వర్క్ చేసిన బెస్ట్ డైరెక్టర్ పవన్ అని అన్నారు. దయా అంటే పవన్.. పవన్ అంటే దయా అన్నారు. రేపు ఈ సిరీస్‌లో అతని టాలెంట్ చూస్తారన్నారు. కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ వివేక్, నటుడు జోష్ రవి, కమల్ కామరాజ్, ఈషా రెబ్బా, దర్శకుడు పవన్ సాదినేని,గాయత్రి గుప్తా తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన మహిళల జీవనోపాధికి..

కుంబయాని మధ్యప్రదేశ్‌లోని నీమ్‌ఖేడ్ గ్రామ ప్రజలు దేవాలయంలా భావిస్తారు. మహిళలకు ఆర్థిక కష్టాలు, లైంగిక వేధింపుల నుంచి రక్షించిన సామాజిక భవనమిది. దీన్ని ప్రారంభించింది నివేదితా బెనర్జీ. వేల మంది గిరిజన మహిళల జీవనోపాధికి కారణమయిన నివేదిత మనోగతమిది.

మాది దేవాస్ జిల్లా. ఢిల్లీ జెఎన్‌టియూలో చదువుకున్నా. విద్యార్థినిగా ఉన్నప్పుడే మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేదాన్ని. చదువు పూర్తై బయటికి వచ్చాకా. 20 మంది స్నేహితులం కలిసి సామాజ్ ప్రగతి సహాయోగ్‌ను (ఎస్‌పిఎస్) స్థాపించాం. 'నర్మదా బచావో' ఉద్యమం జరుగుతున్న రోజులవి. నీటి నిల్వలు, నదుల సంరక్షణ వంటి వాటిపై ఊరూరా తిరిగి ప్రచారం చేసే వాళ్లం. ఆ క్రమంలోనే నీమ్‌ఖేడ్‌ను సందర్శించాం. అక్కడ మహిళల దుస్థితి చూసి నిద్ర పట్టలేదు. ఇంటికి వెళ్లినా అదే ఆలోచన. వాళ్లకు పనులు లేవు. కూలికి వెళ్తే యజమానులు అసభ్యంగా ప్రవర్తించేవారు. అన్నిటిని ఓర్చుకుని రోజంతా కష్టపడితే రూ.14 కూలీ. వ్యసనాలకు బానిసలై మద్యం కోసం ఆడవారిని అంగట్లో అమ్మడానికి సిద్ధమైన మగ వారిని చూశా.

**ఉపాధి చూపించాలని..**

మహిళలకు ఆ దుస్థితి నుంచి బయట పడేయాలనుకున్నా. ఏం చేయాలి. నేనేం చేయగలను? ఇలా ఆలోచిస్తున్నప్పుడే ఒక రోజు కొంతమంది మా ఇంటికి వచ్చారు. పాత, చినిగిపోయిన బట్టలను ఉపయోగించి ప్యాచ్‌వర్క్‌తో కుట్టిన కుషన్లు, బెడ్‌షీట్లు చూపించారు. వారికి ఒక కుట్టు మెషిన్ ఇప్పించమని కోరారు. అప్పుడే ఒక ఆలోచన తట్టింది. దీన్నే వ్యాపారంగా మలచి వారికి ఒక దారి చూపించాలని. అనుకున్నదే తడవుగా మూడు మెషిన్లను అద్దెకు తీసుకున్నాను. ఢిల్లీలో నా స్నేహితుల దగ్గర నుంచి వస్త్రాలు, దారాలు రప్పించాను. మూడు నెలలు శిక్షణ ఇచ్చాం. నలుగురు కాస్తా 20 మందిగా మారారు.

**రాళ్లతో కొట్టారు...** పేదరికం, ఆకలి బాధలు ఉన్నా ఆడవారు బయటికి వచ్చి పనిచేయడానికి చాలా మంది ఒప్పుకోలేదు. వాళ్లని మేం తప్పు దోవ పట్టిస్తున్నామటూ మాపై దాడులకు దిగారు. రాళ్లతో కొట్టారు. వారందరికీ అర్థమయ్యేట్లు చెప్పేవాళ్లం. వీరు చేస్తున్న పనిపట్ల అవగాహన కల్పించాం.



మూడు నెలల శ్రమ తర్వాత ప్యాచ్‌వర్క్‌తో అమెరికాకూ ఎగుమతులు ప్రారంభించాం. కుంబయాలో పనిచేసిన మహిళలకు రోజుకు రూ.100 వేతనం వచ్చేది. వీళ్లనే ఉదాహరణగా చూపిస్తూ అవగాహన కార్యక్రమాలు చేశాం. ఇప్పుడు 100 గ్రామాల ప్రజలు ఈ సంస్థలో పనిచేస్తున్నారు. సంవత్సరంలో 300 రోజులు ఇక్కడ పనిని కల్పిస్తున్నాం. ఎంత పని చేస్తే అంత ఆదాయం. ప్యాచ్‌వర్క్‌తో డ్రెస్‌లూ డిజైన్ చేస్తున్నాం. వస్త్రాల వ్యర్థాలు లేకుండా ప్రతిదీ ఇక్కడ వినియోగిస్తాం. వాటితోనూ దుస్తులు కుట్టడం మా సంస్థ ప్రత్యేకత. ❑

# పాలిచ్చే తల్లులకు తగు జాగ్రత్తలు అవసరం

పసి పిల్లలకు తల్లిపాలే ప్రాణాధారం అన్న విషయం తెలిసిందే. అందుకే అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర్నుంచి వారికి సంవత్సరం లేదా సంవత్సరంన్నర వయసొచ్చేదాకా తల్లులు పాలిస్తూనే ఉంటారు. ఇది కేవలం బిడ్డకే కాదు.. తల్లి ఆరోగ్యానికీ ఎంతో మంచిది. అయితే ఈ సమయంలో తల్లి చేసే కొన్ని పనులు బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు.. చిన్న చిన్న అనారోగ్యాలకే మాత్రలు మింగడం, చక్కెరలు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం.. వంటి వాటివల్ల చిన్నారులకూ పలు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే పాలిచ్చే తల్లులు కొన్ని అంశాల్లో తగిన జాగ్రత్తలు పాటించడం ఇటు తల్లికీ, అటు పాపాయికీ.. ఇద్దరికీ మంచిది. మరి , బ్రెస్ట్ ఫీడింగ్ మదర్స్ ఏయే విషయాల్లో జాగ్రత్త వహించాలో తెలుసుకుందాం..

**ఆ మాత్రలు వద్దు...** బిడ్డకు పాలిస్తున్నంత కాలం మరోసారి గర్భం ధరించే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయనేది చాలామంది తల్లుల భావన. అయితే ఇది వంద శాతం నిజం కాదంటున్నారు నిపుణులు. దీంతో కొంతమంది మహిళలు ఈ సమయంలో గర్భనిరోధక మాత్రల్ని ఆశ్రయిస్తుంటారు. పిల్లలకు పాలిచ్చే సమయంలో గర్భనిరోధక మాత్రలు వేసుకోవడం వల్ల ఇవి పాల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. తద్వారా పాల ఉత్పత్తి ఆగిపోయే అవకాశాలూ లేకపోలేదు. కాబట్టి ఈ సమయంలో గర్భం ధరించకుండా ఉండాలంటే ఇలాంటి మాత్రలు ఉపయోగించడానికి బదులుగా ఇతర పద్ధతుల్ని పాటించడం మంచిది.

**నిర్ణీత వ్యవధిలో....** పిల్లలకు ఆకలేసినప్పుడు పాలిద్దాంలే.. ఇపుడేగా వాడు పాలు తాగింది. ఇంకా రెండు మూడు గంటల దాకా పాలివ్వాల్సిన పనే లేదు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కోలా అనుకుంటూ ఉంటారు. కానీ పిల్లలు పుట్టినప్పటి నుంచి వారికి ఆరు నెలల వయసొచ్చే వరకు రోజూ కనీసం పది నుంచి పన్నెండు సార్లు పాలివ్వడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. తద్వారా తల్లుల్లో పాల ఉత్పత్తి బాగా జరుగుతుందని వారి అభిప్రాయం అలాగే ఇలా చేయడం వల్ల చిన్నారులకు అందాల్సిన అన్ని పోషకాలు తల్లిపాల ద్వారా వారికి అందుతాయి.



ఇక్కడ గుర్తుంచకోవాల్సిన మరో విషయం ఏంటంటే. రాత్రుళ్లు కూడా ప్రతి రెండు గంటలకోసారి బిడ్డకు పాలు పట్టడం తప్పనిసరి. ఎందుకంటే రాత్రంతా పిల్లలకు పాలు పట్టకుండా ఉండడం వల్ల చిన్నారులు ఆకలికి తట్టుకోలేరు. అలాగే తల్లులు కూడా ఎక్కువ సమయం పాలివ్వకుండా ఉండడం వల్ల కొన్నాళ్లకు వారిలో పాల ఉత్పత్తి కూడా తగ్గిపోతుందంటున్నారు నిపుణులు. కాబట్టి పగలులాగే రాత్రుళ్లు కూడా నిర్ణీత వ్యవధిలో తల్లులు బిడ్డలకు పాలివ్వడం మర్చిపోకూడదు.



**ఇవి తింటున్నారా...** గర్భధారణకు ముందు, గర్భం ధరించిన తర్వాత.. ఇలా ప్రసవమయ్యే దాకా తల్లులు కఠినమైన ఆహార నియమాలు పాటించడం తప్పనిసరి. హమ్మయ్య.. బిడ్డ పుట్టింది. ఇక ఎలాంటి ఆహార నియమాలు పాటించాల్సిన పనిలేదు. అనుకొని చేతులు దులిపేసుకుంటే పొరపడ్డట్లే, ఎందుకంటే నిజానికి ప్రసవానంతరం అనుసరించాల్సిన ఆహార నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరింత ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఈ సమయంలో మరిన్ని అంశాలు దృష్టిలో ఉంచుకోవడం తప్పనిసరి. ముఖ్యంగా చాక్లెట్లు, బిస్కట్లు, స్వీట్లు, శీతల పానీయాలు.. మొదలైన వాటిని బాగా తగ్గించాలి. ఎందుకంటే వీటిలో ఉండే కెఫీన్, చక్కెరలు తల్లుల్లో పాల ఉత్పత్తిని తగ్గిస్తాయి. అలాగే పిల్లలు తల్లిపాలు తాగడం వల్ల వారికీ దగ్గు, జలుబు , జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి పిల్లలకు పాలివ్వడం ఆపే వరకు తల్లులు ఇలాంటి ఆహార పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

**చిన్న చిన్న సమస్యలకు...** కొంతమంది రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అది గర్భం ధరించిన సమయంలో, ప్రసవం తర్వాత కూడా అలాగే కొనసాగుతుంది. దీంతో వాతావరణంలో కలిగే మార్పులు, ఇతర పరిణామాల వల్ల వారు త్వరగా జబ్బు పడే అవకాశాలుంటాయి. మరి, వీటి బారి నుంచి బయటపడడానికి వారే స్వయంగా ఏవో ఒక మాత్రలు వేసుకుంటూ ఉంటారు. ఇలాంటి మందుల వల్ల పాల గ్రంథులు కుచించుకుపోయి పాల ఉత్పత్తి క్రమంగా తగ్గుముఖం పడుతుంది. తద్వారా బిడ్డకు సరిపడా పాలు ఉత్పత్తి కాకపోగా.. పాపాయికి లేనిపోని ఆరోగ్య సమస్యలు కూడా ఎదురయ్యే అవకాశాలుంటాయి. కాబట్టి తల్లులు ఏ చిన్న ఆరోగ్య సమస్యతో బాధపడినా.. దానికి స్వయంగా మందులు తీసుకోవడం కాకుండా. ఓసారి సంబంధిత వైద్య నిపుణుల్ని సంప్రదించి వారు సూచించిన మందులు వేసుకోవడమే తల్లీబిడ్డలిద్దరికీ శ్రేయస్కరం.

**ఒత్తిడి అనర్థదాయకం...** బిడ్డకు జన్మనిచ్చిన తల్లుల్లో ఒత్తిడి, ఆందోలనలు సహజం. ఓవైపు బిడ్డ ఆలనాపాలనా చూసుకుంటూనే.. మరోవైపు ఇతర పనుల్ని చక్కబెట్టుకోవాలి. వీటితో పాటు సిజేరియన్ అయిన తల్లుల్లో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తడం సర్వసాధారణం. వీటిన్నింటినీ తట్టుకొని ముందుకు సాగాలంటే చాలా ఓపిక అవసరం. కానీ కొందరు మహిళలు ఏకకాలంలో ఇవన్నీ నిర్వర్తించుకోవడానికి తెగ ఇబ్బంది పడిపోతూ టెన్షన్‌కి గురవుతుంటారు. కానీ ఇలా బిడ్డకు పాలిచ్చే సమయంలో ఒత్తిడికి గురవడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. దీనివల్ల తల్లుల్లో పాల ఉత్పత్తి క్రమంగా తగ్గిపోతుందనేది వారి అభిప్రాయం. ఇలా పిల్లలకు సరైన మొత్తంలో తల్లిపాలు అందకపోవడం వల్ల వారి ఎదుగుదలకు అవసరమైన పోషకాలూ లభించకుండా పోతాయి.



కాబట్టి ఇలాంటి సమయంలో ఎలాంటి ఒత్తిళ్లు, ఆందోళనలకు గురికాకుండా నిరంతరం మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. ఇందుకోసం నచ్చిన పుస్తకాలు చదవడం, సంగీతం వినడం, ధ్యానం చిన్న చిన్న వ్యాయామాలు..ఇలా వయసుకు నచ్చిన పనులతో ఆనందంగా ముందుకు సాగాలి. పాలిచ్చే తల్లులు ఎలాంటి విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలో! మరి, మీరూ ఇవన్నీ పాటించి ఇటు మీ ఆరోగ్యాన్ని అటు మీ పాపాయి ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటారు కదూ ! ❑

# పొట్ట తగ్గాలంటే ఇవి..

వ్యాయామం చేయకపోవడం, జీవనశైలిలో మార్పుల నేపథ్యంలో బరువుతో పాటు పొట్ట కూడా పెరుగుతుంది. అలాంటప్పుడు కొవ్వు పదార్థాలు తగ్గించడం మాత్రమే కాదు. .కొన్ని పదార్థాలను రోజూ తీసుకోవాలి. వాటిలోని పోషకాలు పొట్ట చుట్టూ కొవ్వు పేరుకోకుండా చూస్తాయి.





**...బ ఓట్స్..** ఉదయం పూట నూనెతో చేసిన అల్పాహారాలకు బదులుగా ఓట్స్‌కి ప్రాధాన్యం ఇవ్వాలి. తద్వారా జీవక్రియల రేటు వృద్ధి అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తక్షణ శక్తి అందిఎక్కువ సమయం ఆకలి వేయదు. దీనిలోని పీచు కూడా జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఓట్స్ తీసుకునేటప్పుడు అందులో చక్కెరకు బదులుగా ఏవైనా తాజా పండ్ల ముక్కలు, రసాలు కలిపితే సహజ చక్కెర్లు అందుతాయి. పొట్ట వస్తుందనే భయం కూడా ఉండదు.

**గుడ్డు....** మాంసకృత్తులు అధికంగా అందించే గుడ్డు పొట్ట చుట్టూ ఉండే కొవ్వుని కరిగించడంలో కీలకపాత్ర పోసిస్తుంది. ముఖ్యంగా తెల్లసొన తీసుకోవడం వల్ల బి12, డి విటమిన్లు, ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అధికంగా అందుతాయి. ఇవి బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఎముక సాంద్రత పెరుగుతుంది. గుండె పని తీరు కూడా మెరుగవుతుంది.



**బాదం., పండ్లు ..** మోనోశ్యాచు రేటెడ్ ఫ్యాట్స్ శరీరంలో కొవ్వును కరిగించే శక్తిని పెంచుతాయని పలు అధ్యయనాలు బెబుతున్నాయి. వీటివల్ల శరీరంలో నీరు కూడా పేరుకోకుండా ఉంటుంది. ఆ పోషకాలు అందాలంటే బాదంతో పాటు ఇతర నట్స్ పండ్లు కూడా తినాలి. ❑

# ఆన్‌లైన్‌లో ఫౌండేషన్ కొంటున్నారా ..

షాపాంగ్ చేసేటప్పుడు ముఖ ఛాయకు సరిపడే ఫౌండేషన్ ను చెక్ చేసుకొని మరీ కొనుక్కో వచ్చు. ఆన్‌లైన్‌లో ఆ అవకాశం ఉండదు. అది సరిపడక పోతే శ్రమ, కొన్ని సార్లు డబ్బూ వృథా. కాబట్టి.. పొడి చర్మం ఉన్నవారికి లిక్విడ్ ఫౌండేషన్ సరైన ఎంపిక ఇది చర్మాన్ని తేమగా ఉంచుతుంది. పొడి చర్మం ఉన్నవారికి లిక్విడ్ ఫౌండేషన్ సరైన ఎంపిక. ఇదిచర్మాన్ని తేమగా ఉంచుతుంది. జిడ్డు చర్మం వారు మ్యాటిఫైయింగ్ లేదా పౌడర్ తరహాది తీసుకొంటే మేకప్‌ను ఎక్కువసేపు తాజాగా ఉంచుతుంది. కొందరికి మొటిమల సమస్య ఉంటుంది. వారికి మైల్డ్ మినరల్ బేస్ట్ ఫార్ములేషన్స్ అయితే ముఖం నునుపుగా కనిపించేలా చేస్తాయి. పరిశీలించి.. ప్రస్తుతం పలు సౌందర్య సాధనాల సంస్థలు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తే వినియోగదారులకు వర్చువల్ ట్రై–ఆన్ సర్వీస్ సౌకర్యాన్ని అందిస్తున్నాయి. ప్రత్యేక సాంకేతికత ద్వారా చర్మవర్ణం తీరులను గుర్తించి తగిన షేడ్స్‌ను ఎంపికచేసి మరీ సూచిస్తున్నాయి. ఈ సౌకర్యాలనూ వినియోగించుకోవచ్చు. ముఖానికి నప్పితే సరిపోదు నాణ్యతకు కూడా పెద్దపీట వేయడం మంచిది. ఉత్పత్తులను ఎంపిక చేసుకొనేముందు వాటి రివ్యూలను పరిశీలించాలి. అలాగే రసాయనరహితమైన వాటిని ఎంచుకొంటే ముఖచర్మం ఎటువంటి చెడు ప్రభావానికీ లోను కాకుండా సంరక్షించుకోవచ్చు. ❑




**చెలిచిట్కా**



నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మెరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకంఉడా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ ఆయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# జొన్న దోసె..



**కావలసినవి :** మినపప్పు–కప్పు, జొన్నపిండి–3 కప్పులు, అటుకులు – పావుకప్పు, మెంతులు–పావుటీస్పూన్, ఉప్పు–అరటీస్పూన్, నూనె లేదా నెయ్యి – టీ స్పూన్‌లు.

**తయారీ :** మినపప్పు, మెంతులను కడిగి మంచి నీటిలో ఐదారు గంటలు సేపు నానబెట్టాలి. ఆ తర్వాత నీటిని వంపేసి మిక్సీలో వేసి, ఉప్పు, కలిపి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఆ పిండిని ఒక పెద్ద పాత్ర లోకి తీసుకుని, అదే జార్‌లో జొన్నపిండి, నీరు వేసి బాగా కలపడం కోసంకొద్దిసేపు గ్రైండ్ చేయాలి. దీనిని మినపప్పు మిశ్రమంలో వేసి బాగా కలిపి గట్టిగా మూత పెట్టి రాత్రంతా ఉంచాలి. ఉదయం పిండిని గరిటెతో కలిపి చూసుకుని తగినంత నీరు, ఉప్పు కలిపి దోసెలు వేసుకోవడమే. ఈ దోసెలు వేరుశనపప్పు చట్నీ లేదా కొబ్బరి–పచ్చిశనగపప్పు చట్నీతో తింటే చాలా రుచిగా ఉంటాయి. ఇవి బరువు తగ్గాలనుకునే వారికి, డయాబెటిస్ పేషెంట్‌లకు మంచి ఆహారం. ❑

# మెటబాలిజం రేటు పెంచేద్దామిలా..

ఈ మధ్య ఆరోగ్య ప్రస్తావన వచ్చినప్పుడల్లా.. ఎక్కువగా చర్చకొచ్చే అంశం మెటబాలిజం. తీసుకునే ఆహారంలోని పోషకాలని శరీరం సమర్థంగా ఉపయోగించుకుని వాటితో మనక్కావాల్సిన శక్తిని అందించడమే మెటబాలిజం మారిన జీవనశైలితో చాలామందిలో ఇది మందగిస్తోంది. దాని ఫలితమే ఊబకాయంతో పాటు అనేక అనారోగ్య సమస్యలు. ఇది వేగమందుకోవాలంటే..



**తిండి మానొద్దు..** జీవక్రియ రేటు మందగించడానికి ఆహార వేళలు పాటించకపోవడం, పోషకాహారం తీసుకోకపోవడం వంటివీ కారణలే. ముఖ్యంగా ఉదయం అల్పాహారాన్ని దాటేయడం, డైటింగ్ పేరుతో పొట్ట మాడ్చుకోవడం వల్ల కావాల్సిన పోషకాలు అందవు. దాంతో శరీరం తన అవసరాల కోసం కండర కణజాలంలో ఉండే శక్తిని వాడుకుంటుంది. దీనివల్ల మరింత బలహీనమవుతారు. ఈ పరిస్థితి దాటి జీవక్రియా రేటు బాగుండాలంటే.. ఆకుకూరలూ, కాయగూరలూ, పండ్లూ, గుడ్లు, చేపలూ, నట్స్, చిరు, తృణ ధాన్యాలు.. ఉండే సమతులాహారాన్ని ఎంచుకోవాలి.

**నీళ్లూ తాగాలి..** శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి జీవక్రియని వేగవంతం చేయడంలో నీటిది కీలకపాత్ర రోజూ కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్ల తాగగలిగితే అవయవాలన్నీ వాటి విధుల్ని అవి సక్రమంగా నిర్వర్తిస్తాయి. నిద్రా ముఖ్యమే.. రోజుకి ఎన్ని గంటలు నిద్రపోతున్నారు. ఎంత గాఢంగా కునుకు తీస్తున్నారు వంటివీ మెటబాలిజం రేటు హెచ్చు తగ్గులపై ప్రభావం చూపేవే. అందుకే నిద్రవేళల్ని పాటించాలి. షిఫ్టుల్లో పనిచేస్తుంటే కనీసం ఎనిమిదిగంటల తప్పనిసరి నిద్ర అవసరమనే విషయం మరిచిపోవద్దు. ఫలితంగా ఒత్తిడి దరిచేరదు. శరీర వ్యవస్థా సరిగా పని చేస్తుంది.

**శ్రమ ఉంటేనే..** అవయవాలన్నీ సరిగా పనిచేయాలంటే వ్యాయామం తప్పనిసరి కానీ, మారిన జీవనశైలితో ఎక్కువ సేపు కూర్చుకోవడం చాలామందికి అలవాటుగా మారింది. దీంతో మన శరీరంలో కొవ్వు కరిగించే ఏంజైమ్‌లు తగ్గిపోతాయి. జీవక్రియల రేటు తగ్గిపోతుంది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే రోజూ కనీసం నలభై ఐదు నిమిషాలు వ్యాయామానికి కేటాయించాలి. అప్పుడు ఆహారం సరిగా జీర్ణమవడమే కాదు అదనంగా కొవ్వూ చేరదు. ❑

# యోగముద్రలో అమ్మవారు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కంచి ఒకటి. కాంచీపురం, కాంజీవరం పేర్లతోనూ పిలుచుకుంటాం.



మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయం, తిరుచిరాపల్లి సమీపంలోని తిరువనైకవిల్ అఖిలాండేశ్వరి అమ్మవారి ఆలయం. కంచి కామాక్షమ్మ దేవాలయం తమిళనాట పేరు పొందిన అమ్మవారి ఆలయాలు. అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచిలో అమ్మవారు పద్మాసనంలో యోగముద్రలో ఉండటం ప్రత్యేకత. ఈ ఆలయం ఐదెకరాల స్థలంలో ఉంది. ఆవరణలో పెద్ద తటాకం కూడా ఉంది. ఈ ఆలయ సమీపంలో వరాహ దేవాలయం (తిరు కల్వనూర్ దివ్యదేశ) ఉండేది. గుడి శిథిలమవటంతో మూల విగ్రహాన్ని అమ్మవారి ఆలయంలో పునఃప్రతిష్ఠించారు. గర్భగుడి ఎదుట గాయత్రీ మండపం, అరూపలక్ష్మి, స్వరూపలక్ష్మి విగ్రహాలున్నాయి. అమ్మవారి ఉగ్రరూపాన్ని శాంతపరచటానికి, ఆదిశంకరాచార్యులు స్థాపించిన శ్రీచక్ర యంత్రం ఉంది. కామాక్షి అమ్మవారిని పరబ్రహ్మ స్వరూపిణిగా పూజిస్తారు. చేతుల్లో చెరకుగడ, చిలుక, పాశ, అంకుశాలను ధరించి దర్శనమిస్తుంది. అమ్మవారు ఇసుకతో చేసిన శివలింగంతో మామిడిచెట్టు కింద తపస్సు చేయగా శివుడు ప్రత్యక్షమై కామాక్షి దేవతను వివాహం చేసుకున్నాడు. కంచిలో ఏటా రథోత్సవం, తెప్పోత్సవం, శంకర జయంతి, వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ❑

ఆధ్యాత్మికం

## వద్దంటున్నా నాన్న సిలిండర్లు మోస్తూనే ఉన్నారు!

### పేదరికం నుంచి వచ్చిన క్రికెట్‌స్టార్ రింకూసింగ్




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్రపంచక్లాస్ క్రికెటర్‌గా ఎదిగిన టీమిండియా యువప్లేయర్ రింకూసింగ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసేందుకు సిద్ధం అవుతున్నాడు. ఐర్లాండ్ పర్యటనలో భారత్‌జట్టులో చోటు సాధించిన రింకూ సింగ్ ఈసిరీస్‌లో టీమిండియా క్యాప్ అందుకుంటున్నాడు. పేదరికంలో పుట్టిన రింకూసింగ్ తనకు ఇష్టమైన ఆటకోసం ఎన్నో కష్టాలుపడ్డాడు. ఒకప్పుడు గ్యాస్ డెలివరీ బాయ్‌గా స్వీపర్‌గా కాలం వెళ్లదీసిన ఆతడు ఇపుడు ఐపిఎల్ స్టార్‌గాకోట్లు ఆర్జిస్తున్నాడు. కోట్ల ఆదాయం వస్తున్నా తనతండ్రి ఇంకా గ్యాస్ సిలిండర్లు డెలివరీచేస్తున్నట్లు రింకూసింగ్ ఆవేదన చెందాడు. నాన్నను విశ్రాంతి తీసుకోమని చెప్పాను. కానీ ఆయన ఇప్పటికీ ఇంటింటికీ గ్యాస్ సిలిండర్లువేసే పనులు మానుకోలేదు. ఆయనకు ఆపనిచేయడం ఇష్టం. ఇంట్లోనే కూర్చుంటే బోర్‌కొడుతున్నదని చెపుతున్నాడని చెప్పాడు. చిన్నవయసులనుంచే కష్టం అలవాటైన వ్యక్తి కావడంతో ఖాళీగా ఉండలేదని రింకూ సింగ్‌చెప్పాడు. కెకెఆర్ ఆకాడమీతో రాటుదేలిన రింకూసింగ్ ఆరంభ సీజన్లలో గాయాలతో ఇబ్బందిపడినా ఐపిఎల్ 2023సీజన్‌లో చెలరేగిపోయాడు. ఒంటిచేత్తో విక్టరీ సాధించాడు. గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో చివరి ఐదు బంతులకు ఐదు సిక్స్‌లు బాది అందరి దృష్టిలోపడ్డాడు. మొత్తం 14 ఇన్నింగ్స్‌లో 149.56 స్ట్రైకరేట్‌తో 474 పరుగులుచేసాడు.

## డబ్ల్యుటిసి పాయింట్లలో భారీ కోత

### మ్యాచ్‌ఫీజులోను తగ్గింపే.. యాష్‌సిరీస్‌లో ఇరుజట్లపైనా ఐసిసి గుస్సా




**లండన్:** ఇంగ్లండ్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన యాషెస్ 2023 క్రికెట్ అభిమానులకు మంచి మజా అందించింది. హోరాహోరీ సాగిన సిరీస్ సమం అయింది. తొలిరెండు టెస్టుల్లో ఆసీస్ విజయం సాధించింది. బలం పుంజుకున్న ఇంగ్లండ్ మూడు, ఐదు టెస్టుల్లో గెలిచింది. వర్షం అంతరాయం కలిగించడంతో నాలుగోటెస్టు డ్రాగాముగిసింది. ఇక ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ భారత్ ఆస్ట్రేలియాజట్లమధ్య జరిగింది. ఆమ్యాచ్‌లో గెలిచి ఆసీస్ టెస్టుఛాంపియన్‌గా నిలిచింది. అయితే యాషెస్ సిరీస్‌నుంచి వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ 20న23-25 ప్రారంభం అయింది.
ఈ సైకిల్‌లో టాప్2లో నిలిచిన జట్లమధ్య ఫైనల్ మ్యాచ్ జరగనున్నది. అయితే యాషెస్ సిరీస్‌లో స్లో ఓవర్‌రేట్ కారణంగా ఆటగాళ్లకు మ్యాచ్‌ఫీజులో జరిమానా విధించడంతోపాటు రెండు జట్లకు డబ్ల్యుటిసి పాయింట్లలోను భారీ కోత విధించింది. ఓల్డ్‌ట్రఫార్డ్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో స్లోఓవర్ రేట్‌నమోదుచేసింది. టెస్టుల్లో ఒకరోజుకు ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లువేయాలి. కానీ నిర్ణీత సమయంలో పది ఓవర్లు తక్కువ వేసింది. ఓవర్‌కు ఐదుశాతం చొప్పున జరిమానాతోపాటు డబ్ల్యుటిసి పాయింట్ కోత విధిస్తారు. ఈ లెక్కన ఆసీస్ పది ఓవర్లు చొప్పున పది పాయింట్లను నష్టపోయింది. ఇక ఇంగ్లండ్‌పరంగా అయితూఏ భారీ కోట పడింది. తొలిటెస్టులో రెండు ఓవర్లు,
రెండో టెస్టులో తొమ్మిది ఓవర్లు, నాలుగో టెస్టులో మూడు ఓవర్లు చివరి టెస్టులోఐదు ఓవర్లు మొత్తంగా 19 ఓవర్లు తక్కువేసింది. ఫలితంగా ఓవర్‌కు ఒక పాయింట్‌చొప్పున 19 ఓవర్లకు 19 డబ్ల్యుటిసి పాయింట్లుకోతపడ్డాయి. ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులోనూ జరిమానా పడింది. ఇంగ్లండ్‌సాధించిన మొత్తం 28 పాయింట్లలో 19 పాయింట్లు నష్టపోయి ప్రస్తుతం తొమ్మిది పాయింట్లతో పట్టికలో ఐదోస్థానంలో నిలిచింది.ఆసీస్ పది పాయింట్లు నష్టపోయి 18 పాయింట్లతో మూడోస్థానంలోనిలిచింది. పాయింట్లలోకోతపడటం ఇంగ్లండ్, ఆసీస్‌లకు భారీ దెబ్బ. 2023-25 సైకిల్‌లోఫైనల్‌చేరేందుకు ఇవే కీలకం అవుతాయి. ఐసిసి తీసుకున్న నిర్ణయంపై ఆసీస్ ప్లేయర్ ఖవాజా సహా పలువురు మాజీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

## శిక్షణ నుంచి ముందే వచ్చేసిన రెజ్లర్స్

**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్ పతక విజేతలు భజరంగ్‌పునియా వినేష్ ఫొగాట్‌లు ఆసియాగేమ్స్‌కోసంకిర్గిస్థాన్‌లో శిక్షణ పూర్తిచేసుకుని భారత్‌కు తిరిగి వచ్చారు. అయితే బజరంగ్ తనకు నిర్ణయించిన తేదీలకంటేముందుగానే తిరిగి రావడం గమనార్హం. ఈనెల 12వ తేదీ రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరగనున్నాయి.



హార్యానాకు చెందిన రెజ్లర్ అనిత షియోరాన్ అధ్యక్షపదవికోసం పోటీలో నిలిచారు. అనిత 2010 కామన్వెల్త్‌గేమ్స్‌లో బంగారుపతకం సాధించారు. అధ్యక్షపదవికోసం నలుగురు పోటీపడుతున్నారు. మొత్తం 15 పోస్టులకు 30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అధ్యక్ష పదవికి నలుగురు సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌పదవి కోసం ముగ్గురు. ఉపాధ్యక్షపదవికి ఆరుగురు, ప్రధానకార్యదర్శి పదవికోసం ముగ్గురు అభ్యర్థులు బరిలోనిలిచారు. అయితే వినేష్‌ఫొగట్, భజరంగ్‌పూనియాలు ముందే భారత్ రావడం అంటే కేవలం ఎన్నికల కోసమేనని స్పష్టం అవుతోంది. రెండురోజుల ముందే భారత్‌కు చేరుకున్న వీరిరువురూ రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికల్లో కీలక పాత్రపోషిస్తారని సమాచారం.



## ఫామ్‌లోకి వచ్చిన సింధు

### ఆస్ట్రేలియా టోర్నీలో క్వార్టర్స్‌కు చేరిక

**సిడ్నీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల జోరు కొనసాగిస్తున్నారు. మహిళల సింగిల్స్‌లో పివిసింధు, పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్, హెచ్ఎస్ ప్రణయ్‌లు క్వార్టర్స్‌లో ఆడుగుపెట్టారు. మహిళల సింగిల్స్‌లో భాగంగా గురువారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో పివిసింధు మన దేశానికే చెందిన ఆకర్షి కశ్యప్‌ను 21-14, 21-10 తేడాతో ఓడించింది. కేవలం 28 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించిన సింధు క్వార్టర్స్‌లోప్రవేశించింది. సింధు ఆడిన గత మూడు టోర్నీల్లో తొలిరౌండ్‌లోనే వెనక్కివచ్చింది. తాజాగా క్వార్టర్స్‌కు చేరుకోవడంతో ఫామ్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది ఇక క్వార్టర్స్‌లో సింధు అమెరికాకు చెందిన నాలుగోసీడ్ బీవెన్‌జాంగ్‌తో తలపడుతుంది. ఇక పురుషుల సింగిల్స్ విభాగంలో కిడాంబి శ్రీకాంత్ ఆస్ట్రేలియన్‌ఓపెన్‌లో క్వార్టర్స్‌లోకివచ్చాడు. వరుసగా మూడోసారి క్వార్టర్స్‌లోకి వచ్చాడు. రెండోరౌండ్‌లో శ్రీకాంత్ చైనీస్ తైపీకి చెందిన సూలీ యాంగ్‌ను 21-10, 21-17 తేడాతో ఓడించి క్వార్టర్స్ చేరాడు. మరోగేమ్‌లో హెచ్ఎస్‌ప్రణయ్ చైనీస్ తైపీకి చెందిన వైచీని 21-19, 19-21, 21-13 తేడాతో ఓడించి క్వార్టర్‌ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు. ఇక మరో షట్లర్ ప్రియాన్షు రజావత్ రెండో రౌండ్‌లోచైనీస్ తైపీకి చెందిన వాంగ్ జూ వెయ్‌పై 21-13, 13-21, 21-19తో కష్టపడి గెలిచి క్వార్టర్‌ఫైనల్‌కు చేరాడు. ఇక ప్రియాన్షు రజావత్ క్వార్టర్స్‌లో కిడాంబి శ్రీకాంత్‌తోపోటీపడుతున్నాడు.

## మరోసారి తెరపైకి సానియా, షోయబ్ డైవోర్స్ టాపిక్!

**ముంబయి:** టెన్నిస్‌స్టార్ సానియా మీర్జా పాకిస్థాన్‌క్రికెటర్‌షోయబ్ మాలిక్‌లు విడాకుల వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఇద్దరు విడిపోతున్నారంటూ గత ఏడాదిగాప్రచారంజరుగుతోంది. ఈ వార్తలను సానియా, షోయబ్‌లు కూడా ఖండించలేదు. పట్టించుకోలేదు. ఇద్దరూ విడాకులకు దరఖాస్తుచేసుకకున్నారని వ్యాపార ఒప్పందాల్లో భాగంగా ఈ అంశం బహిర్గతం చేయడంలేదని పాకిస్థాన్ మీడియా వెల్లడించింది. ఇన్‌స్టా వేదికగా షోబయ్‌మాలిక్ తన బయోను మార్చడంతోమరోసారి ఈ వ్యవహారం చర్చకు వచ్చింది. షోయబ్ తన బయోలో అథ్లెట్, సూపర్‌వుమన్ సానియా మీర్జాకు భర్త, ప్రేమకు ప్రతిరూపమైన ఒకరికి తండిని అని ఉండేది. అయితే ఇపుడు దాన్ని మాలిక్ మార్చేసాడు.



సూపర్‌వుమన్‌సానియా మీర్జాకు భర్తను అన్న పదాన్ని తొలగించి ఓ బిడ్డకు తండ్రి అన్న పదం మాత్రమే ఉంచాడు. దీనితో వీరు విడాకులు తీసుకున్నారన్న పుకార్లువచ్చాయి. పాక్ క్రికెటర్‌మాలిక్‌ను సానియా మీర్జా ప్రేమించి పెళ్లిచేసుకుంది. 2010లో హైదరాబాద్ వేదికగా వీరి పెళ్లిజరిగింది. 2018లో వీరికి ఒక కుమారుడున్నాడు. వీరి వైవాహిక బంధం షోయబ్ అఫైర్ దెబ్బతీసిందన్న ప్రచారం ఉంది. పాకిస్థాన్ మోడల్ ఆయేషాతో మాలిక్ రహస్య బంధం కలిగి ఉన్నాడని, సానియా కు తెలిసి ఆతనికి చెప్పకుండా భారత్‌కు వచ్చేసిందని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. ఓ యాడ్‌షూటింగ్‌లోభాగంగానే మాలిక్ ఆయేషాతో బోల్డ్‌ఫోటోలు దిగాడని అప్పట్లో సర్దుబాటుజరిగింది. అప్పటినుంచి ఇద్దరూ వేరుగా ఉంటున్నట్లు తేలింది. హైదరాబాద్‌లోజరిగిన సానియా వీడ్కోలు మ్యాచ్‌కు మాలిక్ హాజరుకాలేదని ఈ అంశాలే వీరినిడైవోర్స్‌వరకూ తీసుకెళ్లినట్లు పాకిస్తాన్ మీడియా కోడైకూసింది. వీటిలో వాస్తవం ఎంత ఉందనేది ఈ స్టార్‌కపుల్ మాత్రమే స్పష్టంచేయాల్సి న అవసరం ఎంతో ఉంది.



## బాలీవుడ్ సింగర్‌తో స్మృతి ప్రేమాయణం!

**ముంబయి:** మహిళాక్రికెట్‌జట్టులో స్మృతి మంధాన ప్రత్యేక పరిచయం అవసరం లేదు. భారత మహిళా టీమ్ వైస్‌కెప్టెన్ ఆటకంటే అందానికే ఫ్యాన్స్ ఎక్కువ. యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. స్మృతి మంధాన ఇపుడు ఓ సింగర్ తమ్ముడితో డేటింగ్‌చేస్తున్నదన్న వార్తలు కుర్రాళ్లకు షాక్ ఇచ్చింది. బాలివుడ్ ఫేమస్ సింగర్ పలక్ ముచ్చల్ తమ్ముడు పలాష్ ముచ్చల్‌తో స్మృతిప్రేమాయణం నడుపుతోందని బాలివుడ్ కోడైకూస్తోంది. దీనికి తగ్గట్టు ఇద్దరూ బాహాటంగానే చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారు. ఇద్దరూ ఇప్పటికీ స్పష్టంచేయకపోయినావీరిపై లవ్‌ప్రచారం మాత్రం భారీగా ఉంది. ముచ్చల్ ఒక మ్యూజిక్ కంపోజర్, మహారాష్ట్రవాసి అయిన ఆతనికి సోషల్‌మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. బాలివుడ్ హీరోను తలపించే ఆతనిఆహార్యానికి మంచి ఫ్యాన్స్‌ఉంది. పలాష్ ముచ్చల్‌చేతిపై ఎస్ఎంఅనే టాబూ ఉంది.

## లాప్‌టాప్‌లు, ట్యాబ్‌ల దిగుమతులపై ఆంక్షలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** విదేశాల నుంచి ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, పర్సనల్ కంప్యూటర్ల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. తక్షణమే ఇవి అమల్లోకి వస్తాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం ఓ ప్రకటన విడుదలచేసింది. అయితే 8742 కింద దిగుమతి చేసుకునే ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, వ్యక్తిగత కంప్యూటర్లు, అల్ట్రా స్మాల్ ఫామ్ ఫ్యాక్టర్ కంప్యూటర్లు, సర్వర్లపై ఆంక్షలు విధిస్తున్నాం' అని వాణిజ్య, పరిశ్రమల శాఖ వెల్లడించింది. అయితే, బ్యాగేజీ రూల్స్ కింద చేసుకునే దిగుమతులకు ఈ ఆంక్షలు వర్తించబోవని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. బ్యాగేజీ రూల్స్ అంటే దేశంలోకి ప్రవేశించే ప్రతి ప్రయాణికుడి లగేజీని కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేస్తారు.



దీని ప్రకారం విదేశాల్లో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు కొనుగోలు చేసి కస్టమ్స్ వద్ద సరైన ధ్రువపత్రాలు చూపిస్తే వాటిని అనుమతిస్తారు. ఇక ఇ-కామర్స్ పోర్టల్స్‌లో కొనుగోలు చేసి పోస్ట్ లేదా కొరియన్ ద్వారా దిగుమతి చేసుకునే ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, కంప్యూటర్లకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు కల్పించినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, బెంచ్‌మార్కింగ్, దీనికి కొన్ని మినహాయింపులు కూడా ఇచ్చింది. సరైన అనుమతులు ఉంటే, వాటిని దిగుమతి చేసుకునేందుకు వీలు కల్పించనున్నట్లు తెలిపింది. మరమ్మత్తులు, రీ-ఎక్స్‌పోర్ట్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ కోసం దిగుమతి చేసుకునే వాటికి కూడా ఈ ఆంక్షలు వర్తించబోవని పేర్కొంది. అయితే ఇలా దిగుమతి చేసుకునే వాటిని ఎట్టి పరిస్థితుల్లో విక్రయించకూడదని స్పష్టం చేసింది.

'హెచ్ఎస్ఎన్

## 'ఓవర్‌వెయిట్'లో భారత్ మోర్గాన్ స్టాన్లీ రేటింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఆసియా దేశాల ఆర్థిక వ్యవస్థల రేటింగ్‌లలో ప్రముఖ బ్రోకరేజీ సంస్థ 'మోర్గాన్ స్టాన్లీ' కీలక మార్పులు చేసింది. భారత్ రేటింగ్‌ను మరింత మెరుగుపర్చి 'ఓవర్‌వెయిట్'గా పేర్కొంది. దేశ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల అజెండా మూలధన వ్యయాలు, లాభాల విషయంలో సానుకూల దృక్పథంలో పయనిస్తుందని మోర్గాన్ స్టాన్లీ ఈ సందర్భంగా భారత్‌




పై విశ్వాసం వ్యక్తం చేసింది. ఇక ఇదే సమయంలో చైనా రేటింగ్‌ను 'ఈక్వల్ వెయిట్'కు కుదించింది. 'సంస్కరణలు, స్థూల ఆర్థిక స్థిరత్వానికి భారత్ కట్టుబడి ఉంది. దీంతో భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, పోర్ట్‌ఫోలియోలు పెరిగేందుకు అనుకూల పరిస్థితులు, యువ జనాభా మరింత ఉపయోగపడుతున్నాయి. దీర్ఘకాల అభివృద్ధి దిశగా భారత్ అడుగులు వేయడం ప్రారంభించింది' అని మోర్గాన్ స్టాన్లీ తన నివేదికలో వెల్లడించింది. భారతస్థూల ఆర్థిక వ్యవస్థ సూచీలు స్థిరంగా ఉన్నాయని, ఆర్థిక వ్యవస్థ 6.2 శాతం వృద్ధి అంచనాలను అందుకునే దిశగా పయనిస్తోందని పేర్కొంది. కొద్ది నెలల క్రితమే మోర్గాన్ స్టాన్లీ భారత్ రేటింగ్‌ను 'అండర్‌వెయిట్' నుంచి 'ఈక్వల్ వెయిట్'కు పెంచగా, తాజాగా దన్ని మరింతి పెంచి 'ఓవర్‌వెయిట్' కేటగిరిలోకి చేర్చింది. చైనాలో ఆర్థిక వ్యవస్థ మందగిస్తుండడం, అమెరికా రుణ రేటింగ్‌ను ఫిట్చ్ తగ్గించిన సమయంలో మోర్గాన్ స్టాన్లీ భారత్ రేటింగ్ పెంచడం ప్రాధా న్యం సంతరించుకుంది. 'ఓవర్‌వెయిట్' రేటింగ్ అంటే భవిష్యత్తులో భారత్ ఆర్థిక వ్యవస్థ మెరుగైన పరితీరు కనబర్చేందుకు సిద్ధంగా ఉందని, అంచనా వేస్తూ మోర్గాన్ స్టాన్లీ ఈ రేటింగ్ ఇస్తుంది.


## క్షీణించిన స్టాక్ సూచీలు

**ముంబై, ఆగస్టు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఫిట్చ్ రూపంలో మార్కెట్లకు తగిలిన షాక్ కొనసాగుతోంది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్లూ భారీగా నష్టపోయాయి. దీనికి తోడు అమెరికా బాండ్ రాబడులు పెరగడం, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి పరిణామాలు నెగిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ప్రముఖ బ్రోకరేజీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత్ మార్కెట్ల రేటింగ్‌ను ఓవర్ వెయిట్‌గా మార్చి, చైనా రేటింగ్‌ను ఈక్వల్‌వెయిట్‌కు కుదించింది. అయినా ఇవేవీ ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపలేకపోయాయి. వరుసగా రెండ్రోజుల్లో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర క్షీణించింది. దీంతో ఇన్వెస్టర్ల సంపద రూ.5లక్షల కోట్లు ఆవిరైంది. చివరికిసెన్సెక్స్ 542.10 పాయింట్లు క్షీణించి 64,963.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 144.90 పాయింట్లు నష్టపోయి 19,381.65 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72గా ఉంది. ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు స్వల్ప లాభాల్లో ముగిసాయి. టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## 'సివిఎస్ హెల్త్'లో లేఆఫ్స్

**వాషింగ్టన్, ఆగస్టు 3:** అమెరికాకు చెందిన ప్రముఖ రిటైల్ ఫార్మా, హెల్త్ కేర్ సొల్యూషన్స్ కంపెనీ 'సివిఎస్ హెల్త్ కార్పొరేషన్' తన ఉద్యోగులకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. మొత్తం వర్క్ ఫోర్స్‌లో 5వేల మందికి ఉద్వాసన పలకనున్నట్లు వెల్లడించింది. తద్వారా ఖర్చులు తగ్గించుకుంటూ, ఆరోగ్య సంరక్షణ సేవలపై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని అయితే స్టోర్స్, ఫార్మసీలు, క్లినిక్స్ లేదా కస్టమర్ సర్వీస్ సెంటర్‌లలో కస్టమర్-ఫేసింగ్ పొజిషన్ లను ఈ లేఆఫ్స్ వల్ల ప్రభావితం కావని కంపెనీ ప్రతినిధి తెలిపారు. చూస్తోంది. హోమ్ కేర్ ప్రొవైడర్ సిగ్నిపై హెల్త్, ప్రైమరీ-కేర్ కంపెనీ ఓక్ స్ట్రీట్ హెల్త్‌ను సివిఎస్ ఇటీవల అక్వైర్ చేసింది. తద్వారా తన రిటైల్ బిజినెస్ నుంచి హెల్త్ కేర్ దిశగా మరింత విస్తరించడంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఇప్పుడు ఉద్యోగాల కోత విధించింది. తమ క్లినికల్ ట్రయల్స్ యూనిట్‌ను కూడా వచ్చే యేడాది చివరి నాటికి పూర్తిగా మూసివేయనున్నట్లు మేలోనే ప్రకటించింది.




ప్రత్యర్థి సంస్థ వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ ఇంక్ కూడా ఇటీవల రిటైల్ ఫార్మసీ కార్యకలాపాల నుంచి వైదొలిగే సమయంలో ఇదేవిధంగా ఉద్యోగాల కోత విధించింది. దాని కార్పొరేట్ వర్క్ ఫోర్స్‌లో 504 మందిని తొలగించగా, ఇప్పుడు సివిఎస్ కూడా అదే బాటలో నడుస్తోంది.

## సెక్షన్ 80సి లిమిట్ పెంపుపై క్లారిటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** వేతన జీవులు సంపాదిస్తున్న ఆదాయానికి అనుగుణంగా యేటా టాక్స్ కట్టాల్సి ఉంటుంది. అయితే ఈ పన్ను పోటు నుంచి సెక్షన్ 80సి ద్వారా కొంత మేర లబ్ధి పొందేందుకు కేంద్రం వెసులుబాటు కల్పించింది. అయితే పెరుగుతున్న ఖర్చులు, మెరుగవుతున్న జీవన విధానం వల్ల ఈ మొత్తం ఏ మాత్రం సరిపోదని, ఈ లిమిట్ పెంచాలనే డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది. సెక్షన్80సి పరిమితిని పెంచాలని ట్యాక్స్ పేయర్స్, టాక్స్ నిపుణులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. ఐసిఎఐ కూడా తన ప్రీ బడ్జెట్ 2023 సిఫార్సుల్లో సెక్షన్ 80సి కింద పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్)కు సంబంధించిన మినహాయింపును 1.5 నుంచి 3 లక్షలకు పెంచాలని ప్రభుత్వానికి సూచించింది.




అయితే కేంద్రం మాత్రం అందుకు బదులుగా తక్కువ పన్నురేట్లతో న్యూటాక్స్ రెజీమ్‌ను ప్రవేశపెట్టింది. అయితే సెక్షన్ 80సి లిమిట్ పెంపుపై తాజాగా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. దీనిపై లోక్‌సభపై లేవనెత్తిన ఓ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మినహాయింపులు, ప్రోత్సాహకాలను తొలగించి, పన్ను రేట్లను తగ్గించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అందువల్ల 80సి పరిమితి పెంచే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని చెప్పారు.

## కాగ్నిజెంట్ లాభాల్లో 20% క్షీణత

**చెన్నై, ఆగస్టు 3:** చెన్నైలో ప్రారంభమై అమెరికా కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఐటి సేవల సంస్థ కాగ్నిజెంట్ తాజాగా జూన్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీలో మొత్తం గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 463 మిలియన్ డాలర్లుగా నిలిచింది. గత యేడాది ఇదే కాలంతో నికర లాభం 577 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఈ సారి 20 శాతం మేర క్షీణించింది. ఇదే సమయంలో యేడాది ప్రాతిపదికన ఆదాయం 0.4శాతం మేర క్షీణించి 4.9 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గడచిన త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక సేవలు, కమ్యూనికేషన్స్, మీడియా అండ్ టెక్నాలజీ రంగాల నుంచి రాబడుల్లో క్షీణతను చూసింది. అయితే హెల్త్ కేర్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల నుంచి ఆదాయం మాత్రం వృద్ధిని నమోదు చేసింది. జూన్ త్రైమాసికం ముగిసే నాటికి మొత్తం కంపెనీ ఉద్యోగుల సంఖ్య 3,45,600గా ఉంది. ఇది అంతకుముందు త్రైమాసికం కంటే 5,900 తక్కువ. ఇదే సమయంలో అట్రిషన్ రేటు 19.9 శాతానికి తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ కంపెనీ మెరుగైన పనితీరును కనబరిచిందని సిఇఒ రవికుమార్ వెల్లడించారు. 2022 చివరిలో ఇన్ఫోసిస్ నుంచి కాగ్నిజెంట్‌కు మారిన రవికుమార్ కొద్ది రోజుల్లోనే సిఇఒగా బాధ్యతలు చేపట్టారు.




## వాణిజ్యం

## యుపిఐ రికార్డు బ్రేక్

**ముంబై, ఆగస్టు 3:** యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) దేశం బ్యాంకింగ్ రంగ రూపురేఖలను మార్చేసింది. జులైలో 9.96 బిలియన్ల లావాదేవీలు యూపిఐ ద్వారా జరిగాయి. జూన్‌లో ఇది 9.43 బిలియన్లుగా ఉండగా, ఏకంగా ఏడు శాతం అధిక లావాదేవీలు నమోదయ్యాయి. జులైలో ఈ లావాదేవీలన్నీ కలిపి మొత్తం రూ.15.34 లక్షల కోట్లుగా నమోదైంది. ఇదే జూన్ నెలలో అయితే రూ.14.75 లక్షల కోట్లుగా నమోదు కాగా, ఇప్పుడు 4 శాతం అధికంగా లావాదేవీలు సాగాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) షేర్ చేసిన డేటా ప్రకారం, గత యేడాది ఇదే నెలతో పోలిస్తే లావాదేవీ పరిమాణం 58 శాతం, విలువ 44 శాతం పెరిగింది. జులై 2022లో రూ.10.63 లక్షల కోట్ల విలువతో 6.3 బిలియన్ లావాదేవీలు యుపిఐ ద్వారా జరిగాయి. మే 2023లో దాదాపు 9.41 బిలియన్ల విలువతో రూ.14.31 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి.




అలాగే జులై 2023లో ఇమ్మీడియెట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపిఎస్) లావాదేవీలు వాల్యూమ్‌లో 468.1 మిలియన్ల నుంచి 5 శాతం పెరిగి 490 మిలియన్లకు చేరుకున్నాయి. విలువపరంగా ఇది జూన్‌లో రూ.5 లక్షల కోట్ల నుంచి 2.4 శాతం పెరిగి జులైలో రూ.5.12 లక్షల కోట్లకు చేరుకుంది. జులై 2022తో పోలిస్తే, ఇది వాల్యూమ్‌లో 7శాతం, విలువలో 15 శాతం పెరిగింది. మేలో ఇది విలువపరంగా రూ.5.26 లక్షల కోట్లు, పరిమాణంలో 500 మిలియన్లు. ఏప్రిల్ 2023లో ఇది వరుసగా రూ.5.21 లక్షల కోట్లు, 496 మిలియన్లు. ఫాస్టాగ్ లావాదేవీల విషయానికి వస్తే, జూన్‌లో 316మిలియన్లుగా ఉన్న వాల్యూమ్ పరంగా ఈ నెల 7శాతం క్షీణతతో జులైలో295 మిలియన్లకు చేరుకుంది. జూన్‌లో రూ.5,196 కోట్ల నుంచి జులైలో రూ.4,981 కోట్లకు 4శాతం తగ్గింది. జులై 2022తో పోలిస్తే ఈ విభాగంలో 11 శాతం వాల్యూమ్ వృద్ధి, 20శాతం విలువ పెరుగుదల కనిపించింది. ఆసక్తికరంగా మేలో పోలిస్తే జులై గణాంకాలు వాల్యూమ్‌లో 12శాతం, విలువలో 8శాతం తగ్గాయి. మేలో రూ.5,437 కోట్లతో 335 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ జూన్‌లో 96మిలియన్ల నుంచి 109 మిలియన్లకు 14శాతం పెరిగింది. విలువపరంగా ఇది 11 శాతం పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.